'ప్రజావాణి' దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

- కలెక్టర్ వెంకట్రామారెడ్డి

4



ప్రజావాణిలో ప్రజల నుంచి విజ్ఞప్తులు స్వీకరిస్తున్న కలెక్టర్ వెంకట్రామారెడ్డి

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



సిద్దిపేట

20

మంగళవారం 29 ఆగస్టు 2017




రోప్‌వే

- మారనున్న సిద్దిపేట కోమటిచెరువు స్వరూపం
- దసరాకు అడ్వెంచర్ స్పోర్ట్స్ పార్క్ సిద్ధం
- ఓపెన్ ఎయిర్ థియేటర్, రాక్‌గార్డెన్ల ఏర్పాటు
- 4 శాఖల సమన్వయంతో పనులు ప్రారంభం
- పర్యాటక ధామంగా నిలిచేలా మాస్టర్ ప్లాన్
- శిల్పారామం మాదిరే ప్రత్యేకతలు
- ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్న మంత్రి హరీశ్

అందాల విందు

5



స్పోర్ట్స్‌పార్క్‌లో చిన్నారుల కోసం క్రీడావసతుల నమూనా



కోమటి చెరువు అందాలు

పాఠశాల ప్రయోగశాల

- ప్రభుత్వ బడులలో ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం సన్నాహాలు
- రూ.10 లక్షలతో 'అటల్ టింకరింగ్' ల్యాబ్ పథకం మంజూరు
- దరఖాస్తుకు ఆగస్టు 31 చివరి తేదీ

2



(ఫైల్ ఫొటో)

సీపీఎస్‌తో భవిష్యత్తు ప్రశ్నార్థకం

- పాత పెన్షన్ విధానమే కొనసాగించాలి
- ఉపాధ్యాయులపై రాష్ట్ర ప్రభుత్వానిది పినతల్లి చూపు
- జాక్టో స్టేట్ స్టీరింగ్ కమిటీ సభ్యుడు రాంచంద్రం
- సీపీఎస్ రద్దుకు కదం తొక్కిన ఉపాధ్యాయ సంఘాలు

4



కలెక్టరేట్ ఎదుట నిరసన తెలుపుతున్న రాంచంద్రం, జాక్టో ప్రతినిధులు

మాతాశిశు కేంద్రంలో నవజాత శిశువు మృతి?

వైద్యుల నిర్లక్ష్యమని బాధితుల ఆరోపణ

మూడో కాన్పుతో ప్రమాదం అంటున్న వైద్యులు

3



ఆస్పత్రిలో ఆందోళన చేస్తున్న బంధువులు



మృతి చెందిన నవజాత శిశువు

మల్లన్న ఆలయంలో హుండీలెక్కింపు

- రూ.24,12,472 నగదు
- 33 విదేశీ కరెన్సీ నోట్లు
- 90.900గ్రాముల బంగారం, 4.850 కిలోల వెండి మిశ్రమం



లభ్యమైన విదేశీ కరెన్సీ నోట్లు

2

ఇంటర్వ్యూ



ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తే కఠిన చర్యలు

• సంగారెడ్డి తహసీల్దార్ విజయ్‌కుమార్

సంగారెడ్డి రూరల్ : ప్రభుత్వ స్థలాలను ఎవరైనా ఆక్రమించాలని ప్రయత్నిస్తే వారెంతటి వారైనా ఉపేక్షించేది లేదని వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని సంగారెడ్డి తహసీల్దార్ విజయ్‌కుమార్ 'ఆంధ్రజ్యోతి' ఇంటర్వ్యూలో హెచ్చరించారు.

మండలంలోని ప్రభుత్వ భూముల్లో అక్రమంగా మట్టి తరలిస్తున్నారు. వారిపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు ?

మండలంలో ఏ గ్రామంలో కూడా ప్రభుత్వ భూముల్లోని మట్టిని తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. నిబంధనల ప్రకారం రెండు పర్యాయాలు పట్టుబడితే జరిమానా విధిస్తాం. వరుసగా మూడు సార్లు పట్టుబడితే కేసు నమోదు చేసి చట్టపరంగా చర్యలు తీసుకుంటాం.

ఇసుక ఫిల్లర్లు పూర్తిగా నిషేధించినా కొన్ని ప్రాంతాల్లో నడుస్తున్నాయి. మండలంలో ఇసుక ఫిల్టర్లు ఏవైనా నిర్వహిస్తున్నారా ?

ఇసుక ఫిల్టర్ల వ్యాపారం పూర్తిగా నిషేధించాం. సంగారెడ్డి మండలంలో ఎక్కడా నిర్వహించడం లేదు. ఒకవేళ నిర్వహిస్తున్నట్టు మా దృష్టికి తీసుకువస్తే వారిపై చర్యలు తీసుకుంటాం.

కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకంలో ఇప్పటి వరకు ఎంత మంది లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు ?

నేను వచ్చిన తరువాత కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకంలో ఇప్పటివరకు 200 మందికి చెక్కులు అందజేశాం. మరికొందరు లబ్ధిదారులకు చెక్కులు సిద్ధం చేశాం. వాటిని త్వరలో అందజేస్తాం.

మండలానికి డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఎన్ని మంజూరయ్యాయి. నిర్మాణం ఎప్పుడు ప్రారంభిస్తారు ?

మండలంలో ఫసల్‌వాది, కులబ్‌గూర్, ఇస్మాయిల్‌ఖాన్‌పేట, సంగారెడ్డి పట్టణంలో కలిపి మొత్తం 450 ఇళ్లు మంజూరయ్యాయి. మొదటి విడతలో ఇస్మాయిల్‌ఖాన్‌పేట గ్రామంలో 30 ఇళ్ల నిర్మాణం ప్రారంభించాం. మిగతా వాటిని రెండో విడతలో త్వరలో ప్రారంభిస్తాం.



పాఠశాలకు ప్రయోగశాల

- ప్రభుత్వ బడులలో ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం సన్నాహాలు
- రూ.10 లక్షలతో అటల్ టింకరింగ్ ల్యాబ్ పథకం మంజూరు
- దరఖాస్తుకు ఆగస్టు 31 చివరి తేదీ

కోహెడ: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అటల్ టింకరింగ్ ల్యాబ్ పథకం ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు వరం కానుంది. ప్రభుత్వం కోరినట్లు పాఠశాలలో సౌకర్యాలు ఉంటే రూ.10 లక్షల విలువైన ల్యాబ్ మంజూరు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని ఉన్నత పాఠశాలలు ఈ నెల 31వ తేదీలోగా దరఖాస్తులు చేసుకోవాలి. దరఖాస్తు చేసుకున్న పాఠశాలలను సంబంధిత శాఖ అధికారులు మూడు దశల్లో ఎంపికకు పరిశీలిస్తారు. సైన్సుపై మక్కువ, చదువుపై శ్రద్ధ, క్రమం తప్పకుండా పాఠశాలకు రావాలని తపన ఏర్పడేలా విద్యార్థులను తీర్చిదిద్దడానికి ఈ ప్రయోగశాల ఉపయోగపడనుంది.

దరఖాస్తు విధానం

డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.ఎన్ఐటీఐ.జీవోవీ.ఇన్. అనే వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. పథకం వివరాలను పూర్తిగా తెలిపేలా పేజీలో ఉంటుంది. కింది బాగంలో ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ ఎరుపు రంగు అక్షరాలు ఉంటాయి. దాని మీద క్లిక్ చేస్తే దరఖాస్తు ఫారం కనిపిస్తుంది. ఇందులో అడిగిన వివరాలను నమోదు చేయాలి. ఈనెల 31వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉంది.

ఎంపిక విధానం

ఆన్‌లైన్ ద్వారా అందిన దరఖాస్తులను ప్రభుత్వం మొదటి దశలో పరిశీలిస్తుంది. ప్రభుత్వం కోరినట్లు వివరాలు, పాఠశాల సౌకర్యాలు సంతృప్తిగా ఉన్నాయో లేదో ప్రాథమికంగా పరిశీలిస్తారు. దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లో కేంద్రం నియమించిన ఒక పరిశీలన బృందం ప్రత్యేకంగా పాఠశాలను సందర్శిస్తుంది. అనంతరం 20 రోజుల తరువాత కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసిన నీటి ఆయోగ్ అధికారులు మరోసారి పాఠశాలను పరిశీలిస్తారు. అనంతరం మరో 20 రోజుల తరువాత పాఠశాల పథకానికి ఎంపికైన విషయాన్ని సమాచారం అందిస్తారు.

ఎంపికైతే రూ.10లక్షల విలువైన ల్యాబ్

కేంద్ర ప్రభుత్వం కోరిన నిబంధనలు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉన్నట్లయితే రూ.10 లక్షల విలువైన ల్యాబ్ మంజూరు అవుతుంది. 6-10వ తరగతి వరకు సైన్స్ అధ్యాయనానికి అవసరమైన ప్రయోగశాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది. విద్యార్థులు సొంతంగా ప్రయోగాలు చేయడానికి అవసరమైన పరికరాలు అందచేస్తుంది. సువిశాలమైన ప్రయోగశాల, పరికరాలు, రసాయనాలు, ముడిసరుకులు అందుబాటులో ఉంటాయి. దీంతో విద్యార్థుల ఉపాధ్యాయుల పర్యవేక్షణలో స్వతంత్రంగా ప్రయోగాలు చేసి ఎదుగుతారు.

పథకంపై అవగాహన కల్పించ లేదు



కేంద్ర ప్రభుత్వం ఇలాంటి ప్రయోగశాలను ఏర్పాటు చేస్తే ప్రభుత్వ పాఠశాలలు మంరింత బలోపేతం అవుతాయి. అయితే పథకంపై జిల్లా, మండల విద్యా శాఖ అధికారులు సైన్సు ఉపాధ్యాయులకు అవగాహన కల్పించలేదు. ఈ పథకం ఉన్నట్లు కూడా కొన్ని పాఠశాలలకు తెలియదు. నెల క్రితం ఓ కర పత్రం పంపించారు తప్ప ఇంత మంచి పథకం అని విద్యాశాఖ అధికారులు మాకు వివరించేలేదు.

- ఈ.భాస్కర్‌రెడ్డి,
జీవశాస్త్రం ఉపాధ్యాయుడు,
జడ్పీహెచ్‌ఎస్ తంగళ్లపల్లి




దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలి

ఉద్యోగపర్వం

• ఎన్పీఆర్డీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.అడివయ్య



సంగారెడ్డి రూరల్ : దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను ఏ ప్రభుత్వాలు వచ్చినా పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నాయి. వందశాతం అర్హత ఉన్న వారికి సైతం పింఛన్లు అందించడంలో అధికారులు వివక్ష చూపుతున్నారు. సదరన్ క్యాంపులో దివ్యాంగులకు సరైన సౌకర్యాలు ఏర్పాటు చేయకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణానికి బస్‌పాస్‌లు మంజూరు చేయాలని ఎన్నిసార్లు కోరిన సకాలంలో అందించడం లేదు. బ్యాక్‌లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి. అర్హత కలిగిన విద్యావంతులకు అకౌంటెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్ ఉద్యోగాల్లో నియమించాలి. చదువు తక్కువగా ఉన్నవారికి ఉపాధి కల్పించేందుకు ఎలాంటి ష్యూరిటీలు లేకుండా బ్యాంకుల ద్వారా రుణాలను అందించి ఆదుకోవాలి. జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని ప్రభుత్వాలు నామమాత్రంగా నిర్వహించి చేతులు దులుపుకుంటున్నాయి. దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వాలు చిత్తశుద్ధితో కృషి చేయాలి.



విఘ్నాలు తొలగించే విఘ్నేశ్వరుడు

భక్తి

• సిద్ధాంతి మహేశ్వర శర్మ

సంగారెడ్డి రూరల్ : విఘ్నేశ్వరుడిని భక్తి శ్రద్ధలతో కొలిస్తే విఘ్నాలను తొలగిస్తాడు. వినాయకుడి పూజలో ఉపయోగించే పత్రాలు ఆరోగ్యాన్ని కాపాడతాయి. ఈ 21 రకాల ఆకులు ఔషధగుణాలను కలిగి ఉన్నాయి. వీటిలో మాచీ పత్రి, గరిక, ఉత్తరేణి, గన్నేరు, దేవదారు, జాజి ఆకు, రావి, వాకుడాకు, మామిడి, జమ్మి, ఉమ్మెత్త, తులసి, విష్ణుకాంత, మరువం, దేవ కాంచనం, తెల్లమద్ది, మాలేదు, రేగు, దానిమ్మ, వావిలి ఆకులు ఔషధగుణాలను కలిగి ఆరోగ్యంగా ఉంచుతాయి. గణనాథుడిని ప్రతిష్ఠించిన భక్తులు మండపాల వద్ద భజనలు, భక్తిగీతాలతో ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందించాలి. ఇతరుల మనోభావాలను కించపరిచేలా ఉంచకుండా పలు జాగ్రత్తలను పాటించి అందరితో ప్రేమానురాగాలను కలిగి ఉండాలి. వినాయక నవరాత్రోత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించి మన సంస్కృతి సంప్రదాయాలను గౌరవించి అందరికి ఆదర్శంగా నిలవాలి. దేశంలో ఏ ఆలయాల్లో అయినా సరే శుభకార్యాల్లో ముందుగా ఏకదంతుడికే తొలి పూజలను నిర్వహిస్తారు. ఏ ముఖ్య కార్యం తలపెట్టినా మొదటగా విఘ్నేశ్వరుడిని పూజిస్తే విజయం సిద్ధిస్తుంది.



వైద్యుల నిర్లక్ష్యంతో నవజాత శిశువు మృతి?

• మాతా శిశు ఆస్పత్రిలో ఘటన • వైద్యులను శిక్షించాలని బాధితుల డిమాండ్ • మూడో కాన్పుతో ప్రమాదమంటున్న వైద్యులు

సిద్దిపేట క్రైం: సిద్దిపేట మాత శిశు ఆసుపత్రిలో నవజాత శిశువు మృతి చెందిన సంఘటన సోమవారం సాయంత్రం జరిగింది. సిద్దిపేట మండలం ఎల్లుపల్లి గ్రామానికి చెందిన నీల సరిత గర్భిణి కావడంతో నెలసరి వైద్యం కోసం స్థానిక ఎంసీహెచ్‌కు సోమవారం వచ్చింది. పరీక్షించిన వైద్యులు ప్రసవానికి ఇంకా సమయం ఉందని తెలిపారు. కాగా, అదే ఆస్పత్రిలోని వారి బంధువులతో సరిత మాట్లాడుతూ అక్కడే ఉండిపోయింది. మధ్యాహ్నం ఒంటి గంటకు సరితకు పురిటి నొప్పులు రావడంతో అమె వెంటనే వైద్యులను సంప్రదించింది. సరితకు సుఖ ప్రసవం కోసం వైద్యులు వేచి చూశార. ఫలితం లేదని భావించిన వారు 3గంటలకు ఆపరేషన్ చేయగా సరిత మగబిడ్డకు జన్మనిచ్చింది. అప్పటికే శిశువు ఊపిరి బిగపట్టి ఉందని పిల్లల వార్డుకు



వైద్యులతో వాగ్వాదానికి దిగిన బంధువులు

పంపించారు. ఇంతలో ఏం జరిగిందో కానీ, సాయంత్రం శిశువు మరణించినట్లు వైద్యులు వెల్లడించారు. మృతిచెందిన శిశువును బంధువులకు అప్పగించారు. కాగా, శిశువు రెండు కాళ్లపై గాయాలు కనిపించడంతో వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే శిశువు మృతి చెందిందని బంధువులు ఆరోపిస్తూ, వైద్యులతో వాగ్వాదానికి దిగారు. శిశువు మృతికి కారకులైన వైద్యులను కఠినంగా శిక్షించాలని డిమాండ్‌చేశారు. సంఘటన స్థలానికి చేరుకున్న సిద్దిపేట వన్ టౌన్ పోలీసులు విచారణ జరిపి చర్యలుతీసుకుంటామని హామీ ఇవ్వడంతో విషయం సద్దుమనిగింది.

మా శక్తి మేర ప్రయత్నించాం

ఈ విషయంపై వైద్యులను వివరణ కోరగా సరితకు సరితకు మూడో కాన్పు కావడంతో ప్రమాదానికి దారి తీసిందన్నారు. ఇది వరకు వేసిన కుట్లు పలుచబడి శిశువుకు ఊపిరి పట్టేందుకు కారణమైందన్నారు. శక్తి మేర యత్నించినా ఫలితం లేదని వివరించారు.

నేడే జాతీయ క్రీడా దినోత్సవం

• సౌకర్యాలు కల్పించాలంటున్న క్రీడాకారులు

హుస్నాబాద్: హాకీ క్రీడకు మారుపేరుగా మారిన క్రీడాకారుడు మేజర్ ధ్యాన్‌చంద్ జన్మదినాన్ని జాతీయ క్రీడా దినంగా మనం నిర్వహిస్తాం. మేజర్ ధ్యాన్‌చంద్ 1905 ఆగస్టు 29న జన్మించారు. మన జాతీయ క్రీడా హాకీని ఆయన తన క్రీడా ప్రతిభతో ప్రపంచ నలుమూలల చాటాడు.

క్రీడా సౌకర్యాలు కరువు

ఒకప్పుడు హుస్నాబాద్ క్రీడాకారులకు పుట్టినిల్లు. ఎంతో మంది క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో ఈ ప్రాంతానికి గుర్తింపు తెచ్చారు. ప్రస్తుతం నియోజకవర్గ కేంద్రమైన హుస్నాబాద్‌లో సౌకర్యాలు లేక క్రీడాకారులు ఆటలకు దూరమవుతున్నారు. దాదాపు ఆరు సంవత్సరాల క్రితం చేపట్టిన పట్టణంలోని ఇండోర్ స్టేడియం అసంపూర్తిగా మిగిలింది. మినీ స్టేడియానికి గతంలో కోటి రూపాయలు మంజూరైనా పలు కారణాలతో పనులు జరుగలేదు. ప్రస్తుతం మంత్రి హరీశ్‌రావు చొరవతో మళ్లీ నిధులు మంజూరయ్యాయి. స్టేడియం నిర్మాణానికి మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్ ఇటీవలే శంకుస్థాపన చేశారు. మినీ స్టేడియం నిర్మాణం పూర్తయితే ఈ ప్రాంత క్రీడాకారులు ఆటల్లో మరింతగా రాణించే అవకాశాలున్నాయి. ప్రధానంగా ఇండోర్ స్టేడియాన్ని నిర్మించాలని క్రీడాకారులు కోరుతున్నారు.





హుస్నాబాద్‌లో అసంపూర్తిగా ఉన్న ఇండోర్ స్టేడియం, ప్రస్తుతం నిధులు మంజూరైన మినీ స్టేడియం

కేజీబీవీ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

• ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు చంద్రారెడ్డి

సిద్దిపేట టౌన్: కేజీబీవీ ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు చంద్రారెడ్డి డిమాండ్‌చేశారు. సోమవారం కలెక్టరేట్ ఎదుట కేజీబీవీ ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పాఠశాలల్లో పనిచేస్తున్న స్పెషల్ ఆఫీసర్లు, కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్లకు రెగ్యూలర్ ఉపాధ్యాయ ఉద్యోగులతో సమానంగా వేతనాలివ్వాలని కోరారు. స్పెషల్ ఆఫీసర్లకు రూ. 37,000 సీఆర్‌టీలకు 28,000, పీఈటీలకు 22,000, ఏఎన్‌ఎంలకు 18,000, నాల్గో తరగతి ఉద్యోగులకు 13,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టీఎస్‌టీయూఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి, బాల్‌రెడ్డి, నిర్మల, కృష్ణ, సుధాకర్, శ్రీకాంత్, వెంకటరమణ, ప్రభావతి, సంగీత, ఉమ, రాంచంద్రం, వలీ తదితరులు పాల్గొన్నారు.



ధర్నాలో మాట్లాడుతున్న చంద్రారెడ్డి

రూ.57వేల గుట్కా ప్యాకెట్ల పట్టివేత

బెజ్జంకి: మండల కేంద్రంలోని ఓ ఇంటి సమీపంలోని గడ్డివాములో అక్రమంగా నిల్వ చేసిన రూ. 57వేల విలుగల గుట్కా ప్యాకెట్లను బెజ్జంకి ఎస్ఐ అభిలాష్ తన సిబ్బందితో ఆదివారం రాత్రి స్వాధీనం చేసుకున్నారు. సోమవారం పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్ అభిలాష్ వివరాలు వెల్లడించారు. మండల కేంద్రానికి చెందిన కత్తి రమేష్ నిషేధిత గుట్కా వ్యాపారం చేస్తున్నాడన్న సమాచారంతో అతని కదలికలపై కొన్ని రోజులుగా నిఘా పెట్టామని తెలిపారు. ఆదివారం రాత్రి తన ఇంటి సమీపంలోని గడ్డివాములో గుట్కా ప్యాకెట్లను నిల్వ చేసినట్లు పక్కా సమాచారంతో తనిఖీ చేయగా 1200 మాదవి, 2210 సాగర్, 1200 ట్రిబులెక్స్ గుట్కాలు, 2425 అంబర్ ప్యాకెట్లను గుర్తించి స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితుడు రమేష్‌ను రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.





నిందితుడిని చూపుతున్న పోలీసులు, స్వాధీనం చేసుకున్న గుట్కా ప్యాకెట్లు

'విద్యుత్ చౌర్యం'పై కేసు నమోదు

సిద్దిపేట క్రైం: విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్న వ్యక్తిపై విద్యుత్ విజిలెన్స్ అధికారులు కేసు నమోదు చేశారు. సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం అంగడికిష్టాపూర్‌కు చెందిన బిల్ల శ్యాంసుందర్(47), తన వాటర్‌ప్లాంట్‌కు అక్రమంగా విద్యుత్ వినియోగిస్తూ విజిలెన్స్ అధికారుల తనిఖీల్లో దొరికాడు. అతనిపై కేసు నమోదు చేసి, సోమవారం సంగారెడ్డి అదనపు ఫస్ట్‌క్లాస్ న్యాయమూర్తి ఎదుట హాజరు పరిచినట్లు సిద్దిపేట సర్కిల్ విద్యుత్ విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్ శ్యాంప్రసాద్‌రావు తెలిపారు.

సాంబయ్య కుటుంబాన్ని ఆదుకుంటాం

• రాష్ట్ర హౌసింగ్ బోర్డు కార్పొరేషన్ చైర్మన్ భూంరెడ్డి

జగదేవ్‌పూర్: సాంబయ్య కుటుంబాన్ని ఆదుకుంటామని రాష్ట్ర హౌసింగ్ బోర్డు కార్పొరేషన్ చైర్మన్ భూంరెడ్డి అన్నారు. సోమవారం జగదేవ్‌పూర్ మండలం ఒట్టిపల్లి గ్రామానికి చెందిన టీఆర్ఎస్ నేత సాంబయ్య అనారోగ్యంతో మృతి చెందగా ఆయన కుటుంబాన్ని భూంరెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సాంబయ్య కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామన్నారు. ఆయన వెంట టీఆర్ఎస్ నాయకులు జంబుల శ్రీనివాస్‌రెడ్డి, ఉపెందర్‌రెడ్డి, అమరెందర్‌రెడ్డి, రవిగౌడ్, నరేశ్‌తో పాటు తదితరులున్నారు.

వన్ టౌన్ సీఐగా నందిశ్వర్‌కే పోస్టింగ్



నందీశ్వర్

సిద్దిపేట క్రైం: జిల్లా కేంద్రంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా నందీశ్వర్‌కు పోస్టింగ్ ఇస్తూ పోలీసు శాఖ నుంచి ఉత్తర్వులు విడుదలయ్యాయి. గతంలో రామాయంపేట పోలీసు స్టేషన్ నుంచి సిద్దిపేట వన్ టౌన్‌కు ఆయన బదిలీ అయ్యారు. సిద్దిపేట వన్ టౌన్‌లో ఐదు నెలలు విధులు నిర్వహించిన అనంతరం జూలైలో హైదరాబాద్ ఇంటెలిజెన్స్ విభాగానికి బదిలీ అయ్యారు. అప్పటి నుంచి నెల రోజులు సిద్దిపేట వన్ టౌన్ సీఐ పోస్టు ఖాళీగా ఉంది. పోలీసు ఉన్నంతాధికారులు వన్ టౌన్ సీఐగా తిరిగి నందీశ్వర్‌కే పోస్టింగ్ ఇస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. సోమవారం ఆయన సిద్దిపేట వన్ టౌన్ పోలీసు స్టేషన్‌లో సీఐగా బాధ్యతలు చేపట్టారు.

అథ్లెటిక్స్ అసోసియేషన్ అడ్‌హక్ కమిటీ



పరమేశ్వర్, వెంకటస్వామిగౌడ్

సిద్దిపేట టౌన్: సిద్దిపేట జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అడ్‌హక్ నూతన కమిటీ ఎన్నిక సోమవారం జరిగింది. అధ్యక్షుడిగా గ్యాదరి పరమేశ్వర్, ఉపాధ్యక్షుడిగా బయ్యారం కనకరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కర్రోల్ల వెంకటస్వామిగౌడ్, ట్రెజరర్‌గా విద్యాసాగర్, జాయింట్ సెక్రటరీగా రేణికుంట హారిక, సభ్యులుగా ఏర్వ అశోక్, నీరటి నరేశ్ ఎన్నికయ్యారు.

సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలి

• వాసవీ క్లబ్ డిప్యూటీ గవర్నర్ రాజేందర్



విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేస్తున్న రాజేందర్

నంగునూరు: సేవా దృక్పథాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని వాసవి క్లబ్ డిప్యూటీ గవర్నర్ కొర్తివాడ రాజేందర్ కోరారు. సోమవారం నంగునూరు మండలం తిమ్మాయిపల్లి పాఠశాలలో క్రియేటీవ్ టీచర్స్ అసోసియేషన్, వాసవీ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో క్యాస బాలయ్య ఆర్థిక సాయంతో విద్యార్థులకు నోట్ బుక్స్, పలకలు పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో క్రియేటివ్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు లింగ శ్రీనివాస్, ముక్క రమేశ్, ఉపాధ్యాయులు విజయ్‌కుమార్, వెంకటేశం, నరేష్, మంజుల, రజని తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప పడిపూజ

సిద్దిపేట మునిసిపాలిటీ: సిద్దిపేట పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు లక్కరసు ప్రభాకర్‌వర్మ నివాసంలో సోమవారం అయ్యప్ప పడిపూజ ఘనంగా నిర్వహించారు. దాదాపు వంద మంది స్వాములు పూజలో పాల్గొన్నారు. ముఖ్యంగా మెట్ల పూజ నిర్వహించడం విశేషం. అయ్యప్ప స్వామి విగ్రహాన్ని అలంకరించి, అభిషేకాలు జరిపారు.

పాఠకులకు సూచన:

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లెయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు. **బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు.** పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

\- మేనేజర్

మాతా శిశుకేంద్రంలో నవజాత శిశువు మృతి

• వైద్యుల నిర్లక్ష్యమే కారణం? • కారకులను శిక్షించాలని బాధితుల డిమాండ్ • మూడో కాన్పుతో ప్రమాదమంటున్న వైద్యులు

సిద్దిపేట క్రైం: సిద్దిపేట మాత శిశు ఆసుపత్రిలో నవజాత శిశువు మృతి చెందిన సంఘటన సోమవారం సాయంత్రం జరిగింది. సిద్దిపేట మండలం ఎల్లుపల్లి గ్రామానికి చెందిన నీల సరిత గర్భిణి కావడంతో నెలసరి వైద్యం కోసం స్థానిక ఎంసీహెచ్‌కు సోమవారం వచ్చింది. పరీక్షించిన వైద్యులు ప్రసవానికి ఇంకా సమయం ఉందని తెలిపారు. కాగా, అదే ఆస్పత్రిలోని వారి బంధువులతో సరిత మాట్లాడుతూ అక్కడే ఉండిపోయింది. మధ్యాహ్నం ఒంటి గంటకు సరితకు పురిటి నొప్పులు రావడంతో అమె వెంటనే వైద్యులను సంప్రదించింది. సరితకు సుఖ ప్రసవం కోసం వైద్యులు వేచి చూశార. ఫలితం లేదని భావించిన వారు 3గంటలకు ఆపరేషన్ చేయగా సరిత మగబిడ్డకు జన్మనిచ్చింది. అప్పటికే శిశువు ఊపిరి బిగపట్టి ఉందని పిల్లల వార్డుకు



వైద్యులతో వాగ్వాదానికి దిగిన బంధువులు

పంపించారు. ఇంతలో ఏం జరిగిందో కానీ, సాయంత్రం శిశువు మరణించినట్లు వైద్యులు వెల్లడించారు. మృతిచెందిన శిశువును బంధువులకు అప్పగించారు. కాగా, శిశువు రెండు కాళ్లపై గాయాలు కనిపించడంతో వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే శిశువు మృతి చెందిందని బంధువులు ఆరోపిస్తూ, వైద్యులతో వాగ్వాదానికి దిగారు. శిశువు మృతికి కారకులైన వైద్యులను కఠినంగా శిక్షించాలని డిమాండ్‌చేశారు. సంఘటన స్థలానికి చేరుకున్న సిద్దిపేట వన్ టౌన్ పోలీసులు విచారణ జరిపి చర్యలుతీసుకుంటామని హామీ ఇవ్వడంతో విషయం సద్దుమనిగింది.

మా శక్తి మేర ప్రయత్నించాం

ఈ విషయంపై వైద్యులను వివరణ కోరగా సరితకు సరితకు మూడో కాన్పు కావడంతో ప్రమాదానికి దారి తీసిందన్నారు. ఇది వరకు వేసిన కుట్లు పలుచబడి శిశువుకు ఊపిరి పట్టేందుకు కారణమైందన్నారు. శక్తి మేర యత్నించినా ఫలితం లేదని వివరించారు.

నేడే జాతీయ క్రీడా దినోత్సవం

• సౌకర్యాలు కల్పించాలంటున్న క్రీడాకారులు

హుస్నాబాద్: హాకీ క్రీడకు మారుపేరుగా మారిన క్రీడాకారుడు మేజర్ ధ్యాన్‌చంద్ జన్మదినాన్ని జాతీయ క్రీడా దినంగా మనం నిర్వహిస్తాం. మేజర్ ధ్యాన్‌చంద్ 1905 ఆగస్టు 29న జన్మించారు. మన జాతీయ క్రీడా హాకీని ఆయన తన క్రీడా ప్రతిభతో ప్రపంచ నలుమూలల చాటాడు.

క్రీడా సౌకర్యాలు కరువు

ఒకప్పుడు హుస్నాబాద్ క్రీడాకారులకు పుట్టినిల్లు. ఎంతో మంది క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో ఈ ప్రాంతానికి గుర్తింపు తెచ్చారు. ప్రస్తుతం నియోజకవర్గ కేంద్రమైన హుస్నాబాద్‌లో సౌకర్యాలు లేక క్రీడాకారులు ఆటలకు దూరమవుతున్నారు. దాదాపు ఆరు సంవత్సరాల క్రితం చేపట్టిన పట్టణంలోని ఇండోర్ స్టేడియం అసంపూర్తిగా మిగిలింది. మినీ స్టేడియానికి గతంలో కోటి రూపాయలు మంజూరైనా పలు కారణాలతో పనులు జరుగలేదు. ప్రస్తుతం మంత్రి హరీశ్‌రావు చొరవతో మళ్లీ నిధులు మంజూరయ్యాయి. స్టేడియం నిర్మాణానికి మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్ ఇటీవలే శంకుస్థాపన చేశారు. మినీ స్టేడియం నిర్మాణం పూర్తయితే ఈ ప్రాంత క్రీడాకారులు ఆటల్లో మరింతగా రాణించే అవకాశాలున్నాయి. ప్రధానంగా ఇండోర్ స్టేడియాన్ని నిర్మించాలని క్రీడాకారులు కోరుతున్నారు.





హుస్నాబాద్‌లో అసంపూర్తిగా ఉన్న ఇండోర్ స్టేడియం, ప్రస్తుతం నిధులు మంజూరైన మినీ స్టేడియం

కేజీబీవీ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

• ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు చంద్రారెడ్డి

సిద్దిపేట టౌన్: కేజీబీవీ ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు చంద్రారెడ్డి డిమాండ్‌చేశారు. సోమవారం కలెక్టరేట్ ఎదుట కేజీబీవీ ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పాఠశాలల్లో పనిచేస్తున్న స్పెషల్ ఆఫీసర్లు, కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్లకు రెగ్యూలర్ ఉపాధ్యాయ ఉద్యోగులతో సమానంగా వేతనాలివ్వాలని కోరారు. స్పెషల్ ఆఫీసర్లకు రూ. 37,000 సీఆర్‌టీలకు 28,000, పీఈటీలకు 22,000, ఏఎన్‌ఎంలకు 18,000, నాల్గో తరగతి ఉద్యోగులకు 13,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టీఎస్‌టీయూఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి, బాల్‌రెడ్డి, నిర్మల, కృష్ణ, సుధాకర్, శ్రీకాంత్, వెంకటరమణ, ప్రభావతి, సంగీత, ఉమ, రాంచంద్రం, వలీ తదితరులు పాల్గొన్నారు.



ధర్నాలో మాట్లాడుతున్న చంద్రారెడ్డి

రూ.57వేల గుట్కా ప్యాకెట్ల పట్టివేత

బెజ్జంకి: మండల కేంద్రంలోని ఓ ఇంటి సమీపంలోని గడ్డివాములో అక్రమంగా నిల్వ చేసిన రూ. 57వేల విలుగల గుట్కా ప్యాకెట్లను బెజ్జంకి ఎస్ఐ అభిలాష్ తన సిబ్బందితో ఆదివారం రాత్రి స్వాధీనం చేసుకున్నారు. సోమవారం పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్ అభిలాష్ వివరాలు వెల్లడించారు. మండల కేంద్రానికి చెందిన కత్తి రమేష్ నిషేధిత గుట్కా వ్యాపారం చేస్తున్నాడన్న సమాచారంతో అతని కదలికలపై కొన్ని రోజులుగా నిఘా పెట్టామని తెలిపారు. ఆదివారం రాత్రి తన ఇంటి సమీపంలోని గడ్డివాములో గుట్కా ప్యాకెట్లను నిల్వ చేసినట్లు పక్కా సమాచారంతో తనిఖీ చేయగా 1200 మాదవి, 2210 సాగర్, 1200 ట్రిబులెక్స్ గుట్కాలు, 2425 అంబర్ ప్యాకెట్లను గుర్తించి స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితుడు రమేష్‌ను రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.





నిందితుడిని చూపుతున్న పోలీసులు, స్వాధీనం చేసుకున్న గుట్కా ప్యాకెట్లు

'విద్యుత్ చౌర్యం'పై కేసు నమోదు

సిద్దిపేట క్రైం: విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్న వ్యక్తిపై విద్యుత్ విజిలెన్స్ అధికారులు కేసు నమోదు చేశారు. సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం అంగడికిష్టాపూర్‌కు చెందిన బిల్ల శ్యాంసుందర్(47), తన వాటర్‌ప్లాంట్‌కు అక్రమంగా విద్యుత్ వినియోగిస్తూ విజిలెన్స్ అధికారుల తనిఖీల్లో దొరికాడు. అతనిపై కేసు నమోదు చేసి, సోమవారం సంగారెడ్డి అదనపు ఫస్ట్‌క్లాస్ న్యాయమూర్తి ఎదుట హాజరు పరిచినట్లు సిద్దిపేట సర్కిల్ విద్యుత్ విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్ శ్యాంప్రసాద్‌రావు తెలిపారు.

సాంబయ్య కుటుంబాన్ని ఆదుకుంటాం

• రాష్ట్ర హౌసింగ్ బోర్డు కార్పొరేషన్ చైర్మన్ భూంరెడ్డి

జగదేవ్‌పూర్: సాంబయ్య కుటుంబాన్ని ఆదుకుంటామని రాష్ట్ర హౌసింగ్ బోర్డు కార్పొరేషన్ చైర్మన్ భూంరెడ్డి అన్నారు. సోమవారం జగదేవ్‌పూర్ మండలం ఒట్టిపల్లి గ్రామానికి చెందిన టీఆర్ఎస్ నేత సాంబయ్య అనారోగ్యంతో మృతి చెందగా ఆయన కుటుంబాన్ని భూంరెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సాంబయ్య కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామన్నారు. ఆయన వెంట టీఆర్ఎస్ నాయకులు జంబుల శ్రీనివాస్‌రెడ్డి, ఉపేందర్‌రెడ్డి, అమరెందర్‌రెడ్డి, రవిగౌడ్, నరేశ్‌తో పాటు తదితరులున్నారు.

వన్ టౌన్ సీఐగా నందిశ్వర్‌కే పోస్టింగ్



నందీశ్వర్

సిద్దిపేట క్రైం: జిల్లా కేంద్రంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా నందీశ్వర్‌కు పోస్టింగ్ ఇస్తూ పోలీసు శాఖ నుంచి ఉత్తర్వులు విడుదలయ్యాయి. గతంలో రామాయంపేట పోలీసు స్టేషన్ నుంచి సిద్దిపేట వన్ టౌన్‌కు ఆయన బదిలీ అయ్యారు. సిద్దిపేట వన్ టౌన్‌లో ఐదు నెలలు విధులు నిర్వహించిన అనంతరం జూలైలో హైదరాబాద్ ఇంటెలిజెన్స్ విభాగానికి బదిలీ అయ్యారు. అప్పటి నుంచి నెల రోజులు సిద్దిపేట వన్ టౌన్ సీఐ పోస్టు ఖాళీగా ఉంది. పోలీసు ఉన్నంతాధికారులు వన్ టౌన్ సీఐగా తిరిగి నందీశ్వర్‌కే పోస్టింగ్ ఇస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. సోమవారం ఆయన సిద్దిపేట వన్ టౌన్ పోలీసు స్టేషన్‌లో సీఐగా బాధ్యతలు చేపట్టారు.

అథ్లెటిక్స్ అసోసియేషన్ అడ్‌హక్ కమిటీ





పరమేశ్వర్, వెంకటస్వామిగౌడ్

సిద్దిపేట టౌన్: సిద్దిపేట జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అడ్‌హక్ నూతన కమిటీ ఎన్నిక సోమవారం జరిగింది. అధ్యక్షుడిగా గ్యాదరి పరమేశ్వర్, ఉపాధ్యక్షుడిగా బయ్యారం కనకరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కర్రోల్ల వెంకటస్వామిగౌడ్, ట్రెజరర్‌గా విద్యాసాగర్, జాయింట్ సెక్రటరీగా రేణికుంట హారిక, సభ్యులుగా ఏర్వ అశోక్, నీరటి నరేశ్ ఎన్నికయ్యారు.

సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలి

• వాసవీ క్లబ్ డిప్యూటీ గవర్నర్ రాజేందర్



విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేస్తున్న రాజేందర్

నంగునూరు: సేవా దృక్పథాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని వాసవి క్లబ్ డిప్యూటీ గవర్నర్ కొర్తివాడ రాజేందర్ కోరారు. సోమవారం నంగునూరు మండలం తిమ్మాయిపల్లి పాఠశాలలో క్రియేటీవ్ టీచర్స్ అసోసియేషన్, వాసవీ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో క్యాస బాలయ్య ఆర్థిక సాయంతో విద్యార్థులకు నోట్ బుక్స్, పలకలు పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో క్రియేటివ్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు లింగ శ్రీనివాస్, ముక్క రమేశ్, ఉపాధ్యాయులు విజయ్‌కుమార్, వెంకటేశం, నరేష్, మంజుల, రజని తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప పడిపూజ

సిద్దిపేట మునిసిపాలిటీ: సిద్దిపేట పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు లక్కరసు ప్రభాకర్‌వర్మ నివాసంలో సోమవారం అయ్యప్ప పడిపూజ ఘనంగా నిర్వహించారు. దాదాపు వంద మంది స్వాములు పూజలో పాల్గొన్నారు. ముఖ్యంగా మెట్ల పూజ నిర్వహించడం విశేషం. అయ్యప్ప స్వామి విగ్రహాన్ని అలంకరించి, అభిషేకాలు జరిపారు.

ప్రజావాణి అర్జీలను

త్వరగా పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ వెంకట్రామారెడ్డి

సిద్ధిపేట మునిసిపాలిటీ : ప్రజావాణిలో వచ్చిన అర్జీలను త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వెంకట్రామారెడ్డి అన్నారు. సోమవారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి ఆయన అర్జీలు స్వీకరించారు. దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించేందుకు వేగంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు. జేసీ పద్మాకర్, డీఆర్వో చంద్రశేఖర్ తదితరులు ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. పింఛన్లు, డబుల్ బెడ్ రూంలు, భూములకు సంబంధించిన సమసమస్యలపై ప్రజలు విన్నవించుకున్నారు. వివిధ సమస్యలపై 56 అర్జీలు వచ్చాయి. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మరో బీసీ హాస్టల్‌ను మంజూరు చేయాలి

సిద్ధిపేటలోని బీసీ హాస్టల్ ప్రస్తుత విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా సరిపోవడం లేదని, మరో బీసీ హాస్టల్‌ను మంజూరు చేయాలని కోరుతూ పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ప్రజావాణిలో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులు హాస్టల్ వసతి లేకపోవడం వల్ల బయట రూంలు తీసుకొని ఇబ్బందులు పడుతున్నారని పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షుడు కోటని తిరుపతి అన్నారు.

సెప్టెంబర్ 15లోగా మరుగుదొడ్ల

నిర్మాణాలు పూర్తి కావాలి

- జిల్లా పంచాయతీ అధికారి సురేశ్ బాబు

హుస్నాబాద్‌రూరల్: సెప్టెంబర్ 15 నాటికి అన్ని గ్రామాల్లో వంద శాతం మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి చేసి జిల్లాలో ఆదర్శంగా నిలవాలని జిల్లా పంచాయతీ అధికారి సురేశ్‌బాబు పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం మరుగుదొడ్ల నిర్మాణాలపై పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఐకేపీ మహిళలలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామాల వారీగా మరుగుదొడ్ల నిర్మాణాలపై రివ్యూ నిర్వహించారు. మరుగుదొడ్ల నిర్మాణాల్లో హుస్నాబాద్ జిల్లాలో వెనుకబడి ఉందని సెప్టెంబర్ 15 నాటికి అన్నిగ్రామాల్లో నిర్మాణాలు పూర్తి చేసి ఆదర్శంగా నిలవాలన్నారు. మరుగుదొడ్ల నిర్మాణాలపై నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. జియో ట్యాగ్ ద్వారా నిర్మాణాల పరిస్థితిని సత్వరం పూర్తి చేయించాలన్నారు. నిర్మాణాలు పూర్తి చేసుకున్న వారికి బిల్లులు చెల్లింపుల్లో జాప్యం లేకుండా వెంటవెంటనే చెల్లింపు జరిగేలా చూడాలన్నారు. ఎంపీడీవో కొత్త అశోక్‌రెడ్డి, ఐకేపీ ఏరియా కో ఆర్డినేటర్, ఉపాధి పథకం ఏపీఎం వేణుమాధవ్, ఏపీఎం రాజు పాల్గొన్నారు.

2019లో టీడీపీదే అధికారం

- తెలుగురైతు రాష్ట్ర అధ్యక్షుడు వంటేరు ప్రతాప్‌రెడ్డి



స్వీట్లు తినిపించుకుంటున్న టీడీపీ శ్రేణులు

గజ్వేల్: 2019లో తెలంగాణలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని తెలుగురైతు రాష్ట్ర అధ్యక్షుడు వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. గజ్వేల్ పట్టణంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి అహర్నిశలు కృషిచేస్తున్న ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు కష్టాన్ని గుర్తించిన నంద్యాల ప్రజలు ఆయనకు అండగా నిలిచారన్నారు. ప్రతిపక్ష నాయకులు ఎన్ని కుయుక్తులు పన్నినా నంద్యాల ప్రజలు మాత్రం విజ్ఞతకు, శ్రమకు పట్టం కట్టారన్నారు. నంద్యాలలో పార్టీ గెలుపునకు కృషి చేసిన మంత్రులు, ఎమ్మెల్యేలు, నంద్యాల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. గతంలో తెలంగాణలో అభివృద్ధి టీడీపీతోనే సాధ్యమైందన్నార. బడుగులకు అధికారం దక్కిందన్నారు. సామాజిక తెలంగాణ కోసం, బడుగులకు రాజ్యాధికారం, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడం కోసం తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాల్సిన ఆవశ్యకత ఉందన్నారు.

సీపీఎస్‌తో భవిష్యత్తు ప్రశ్నార్థకం

- పాత పెన్షన్ విధానమే కొనసాగించాలి
- ఉపాధ్యాయులపై రాష్ట్ర ప్రభుత్వం పినతల్లి చూపు
- జాక్టో స్టేట్ స్టీరింగ్ కమిటీ సభ్యుడు రాంచంద్రం, నాయకులు



సిద్దిపేటలో ర్యాలీని నిర్వహిస్తున్న జాక్టో ప్రతినిధులు

సిద్ధిపేట రూరల్ : సీపీఎస్ విధానం కొనసాగితే ఉద్యోగుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందని జాక్టో రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యుడు రాంచంద్రం అన్నారు. (సీపీఎస్) కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీంను రద్దు చేయాలని కోరుతూ సోమవారం జాక్టో ఆధ్వర్యంలో సిద్ధిపేట ఎన్‌జీఓస్ భవనం నుంచి స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి, నిరసన తెలిపారు. రాంచంద్రం మాట్లాడుతూ 30 సంవత్సరాలు ఉద్యోగం చేసి ప్రజలకు సేవలందిస్తే పెన్షన్ వస్తుందో రాదో తెలియని దుస్థితి నెలకొన్నదన్నారు. ఒకసారి ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీగా ఎన్నికైతే వారికి జీవితాంతం పెన్షన్, రాజభోగాలు అందిస్తున్న ప్రభుత్వం ఉపాధ్యాయ, ఉద్యోగుల మీద ఎందుకు కఠినంగా వ్యవహరిస్తుందని ప్రశ్నించారు. సీపీఎస్ రద్దు చేయకపోతే కేంద్ర, రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీలు పతనమవడం ఖాయమన్నారు. నాయకుడు జైన సత్యం మాట్లాడుతూ పాత పెన్షన్ విధానమే కొనసాగించాలన్నారు. సీపీఎస్‌ను రద్దు చేసేంత వరకు ఉద్యమిస్తామన్నారు. తర్వాత నాయకుడు రామస్వామి మాట్లాడుతూ బహుళజాతి సంస్థలు ప్రభుత్వానికి అప్పులు ఎగనామం పెడితే పట్టించుకోకుండా ఉద్యోగులకు పెన్షన్ రద్దు చేయడం దారుణమన్నారు. అనంతరం నాయకుడు నర్సింగరావు మాట్లాడుతూ సెప్టెంబర్ 1న చేపట్టే నిరసనను ఉపాధాయులు, ఉద్యోగులు విజయవంతం చేయాలన్నారు. సీపీఎస్ ప్రభావం సమాజంపై చూపుతుందని చెప్పారు. తర్వాత నాయకుడు చంద్రభాను మాట్లాడుతూ ఉద్యమాలతోనే ఉద్యోగులు హక్కులను సాధించుకోవొచ్చన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి సీపీఎస్‌ను రద్దు చేసే అవకాశం ఉన్నప్పటికీ ఉపాధ్యాయులపై పినతల్లి ప్రేమ చూపిస్తుందన్నారు. తెలంగాణ ధనిక రాష్ట్రమని ప్రకటించిన ప్రభుత్వం ఉద్యోగులను ఎందుకు ఇబ్బందులకు గురి చేస్తుందని ప్రశ్నించారు. సీపీఎస్ రద్దు చేసేంత వరకు ఉపాధ్యాయులు నిరంతరం ఉద్యమిస్తారని చెప్పారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జాక్టో ప్రతినిధులు రంగరావు, గౌరారెడ్డి, సందులపురం కనకయ్య, మనీశ్‌కుమార్, ప్రవీన్‌రెడ్డి, వెంకటేశం, పద్మారెడ్డి, లింగ శ్రీనివాస్, అజిజ్, రాజులు, మామూద్, వేణు, మహేందర్, మనోహర్, భూపాల్, ఉపెందర్, తిరుపతి, రవీందర్, శ్రీనివాస్, శ్రీరాం తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయానికి 12 గంటల విద్యుత్ చాలు

- 24 గంటల కరెంటు వద్దు
- నంగునూరు మండల సమావేశంలో సభ్యుల ఏకగ్రీవ తీర్మానం



నంగునూరు మండల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ జాప శ్రీకాంత్‌రెడ్డి

నంగునూరు : వ్యవసాయానికి 12 గంటల విద్యుత్ మాత్రమే సరఫరా చేయాలని కోరుతూ మండల సమావేశంలో సభ్యులు ఏకగ్రీవ తీర్మానం చేశారు. 24 గంటల విద్యుత్ సరఫరాల వల్ల భూగర్భ జలాలు అడుగంటి విద్యుత్ మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్‌లు కాలిపోతున్నందున వారు ఈ తీర్మానం చేశారు. ఎంపీపీ జాప శ్రీకాంత్‌రెడ్డి అధ్యక్షతన సోమవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం రైతులు ప్రయోజనల కోసం ఇస్తున్న 24 గంటల కరెంటు మూలంగా గ్రేడ్ వాటర్ లేకపోవడం వల్ల తరచూ మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతున్నాయని, సభ్యుల విజ్ఞప్తి మేరకు సభలో 12 గంటల విద్యుత్‌పై తీర్మానం చేశారు. పాత బకాయిల పేరిట గ్రామ పంచాయతీ నుంచి విచ్చలవిడిగా కరెంట్ బిల్లులు వసూలు చేస్తున్నారని నంగునూరు సర్పంచ్ దేవులపల్లి యాదగిరి, పాలమాకులు సర్పంచ్ ఎల్లంకి రవీందర్‌రెడ్డి ఆరోపించారు. గ్రామ పంచాయతీ అవసరాల నిమిత్తం బోరు మోటార్లు వీధి దీపాల చార్జీల కింద సర్పంచ్‌ల ప్రమేయం లేకుండానే తీసుకుంటున్నారన్నారు. కనీసం గ్రామ పంచాయతీ నుంచి ఎంత బిల్లు తీసుకున్నరన్నా సమాచారంగానీ, చెల్లించిన బిల్లుల రశీదులుగానీ తమకు చూపించడం లేదన్నారు. గ్రామ అవసరాల కోసం కేటాయించిన నిధుల నుంచి కరెంట్ బిల్లుల కింద డబ్బులు కట్ చేయడం సరైన విధానం కాదన్నారు. ఎంపీపీ జాప శ్రీకాంత్ శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ మిషన్ భగీరథ పనులు పూర్తయితే నేరుగా తాగు నీరు అందుతుందన్నారు. అప్పుడు విద్యుత్ బిల్లుల సమస్య ఉండదన్నారు. మంచి నీటి సరఫరా కోసం గ్రామాల్లో కొనసాగుతున్న మెగా వాటర్ షెడ్ పనులు దున్నపోతు మీద వాన పడ్డ చందగా మారిందని కొండంరాజుపల్లి సర్పంచ్ తుంగ కనకయ్య అన్నారు. జిల్లా కలెక్టర్ మండలంలోని గ్రామాల్లోని సమస్యలను స్వయంగా తెలుసుకొని అధికారులను ఆదేశించిన స్పందన లేకుండా పోయిందని నంగునూరు సర్పంచ్ యాదగిరి ఆరోపించారు. మండల సభలో ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను అడగడం దండగగా మారిందన్నారు. ప్రభుత్వం మాటనే మెగా వాటర్ షెడ్ కాంట్రాక్టర్ వినడం లేదన్నారు. ఏడాది క్రితం చేసిన పనులకే బిల్లులు చెల్లించడం లేదన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నరేష్ మాట్లాడుతూ నెలకారు కల్లా మిషన్ భగీరథ పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. నాలుగు గ్రామాలు మినహాయించి అన్ని గ్రామాల్లో పనులు పూర్తి దశలో ఉన్నాయన్నారు. పాత వాటర్ ట్యాంకులకు కూడా మిషన్ భగీరథ కలర్‌లు వేయాలని ఎంపీపీ శ్రీకాంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

వచ్చే నెల నుంచి సంచార పశువైద్య సేవలు

గొల్లకుర్మ అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా గొర్రెల యూనిట్ పథకాలను మంజూరి చేసిందన్నారు. వారి సంక్షేమం కోసం వచ్చే నెల నుంచి సంచార పశువైద్య సేవాలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు చెపట్టిందని ఎంపీపీ శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. మండలంలో 2098 మంది గొర్రెల కాపారులు ఉండగా 1049 మందికి గొర్రెల యూనిట్స్‌ను మంజూరు చేయడం లేదన్నారు. ప్రభుత్వం ఇచ్చే గొర్రెల్లో మూడు వేల గొర్రెలకు ఐదు వేల ధర పలుకుతుందని ఓబులాపూర్ సర్పంచ్ వెంకటేశం అవేదన వ్యక్తం చేశారు. ఈ-పాస్ విధానంపై సర్పంచ్‌లకు తెలుపకుండానే రెవెన్యూ, పౌరసరఫరా అధికారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారన్నారు. గ్రామంలో అర్హులైన వారి రేషన్ కార్డు తొలగిస్తే రెవెన్యూ అధికారులే బాధ్యత వహించాలని పాలమాకుల, నంగనూరు సర్పంచ్‌లు రవీందర్‌రెడ్డి, యాదగిరి అన్నారు. మండలంలో రైతు సమగ్ర సర్వే పూర్తయిందని 19 రెవెన్యూ గ్రామ పంచాయతీల్లో 12015 మంది రైతులకు గాను 31035 ఎకరాలు సాగులో ఉన్నట్టు గుర్తించామని వ్యవసాయ అధికారి మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పీ. వైస్ చైర్మన్ సారయ్య, ఎఎమ్‌సీ చైర్మన్ పురెందర్, పీఎసీఎస్ చైర్మన్లు ఎడ్ల సోమిరెడ్డి, కొల రమేశ్‌గౌడ్, ఎంపీడీ ఉపాధ్యక్షులు నర్సింలు, తహసీల్దార్ విజయ భాస్కర్‌జీ, ఎంపీడీవో నాగేశ్వర రావు, వివిధ శాఖల అధికారులు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు , ఎంపీటీసీలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో ముత్యంరెడ్డి

నిమజ్జనానికి అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి

• ఆర్డీవో ముత్యంరెడ్డి

సిద్దిపేట మునిసిపాలిటీ : వినాయక నిమజ్జనం సందర్భంగా కోమటి చెరువు, ఎర్రచెరువు, తదితర ప్రాంతాల్లో సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో జాగ్రత్తలు తీసుకుంటూ ఏర్పాట్లు చేయాలని సిద్దిపేట రెవెన్యూ డివిజన్ అధికారి ముత్యంరెడ్డి అన్నారు. నిమజ్జన ఏర్పాట్లపై సోమవారం ఆర్డీవో ముత్యంరెడ్డి వివిధ శాఖల అధికారులు, మండపాల నిర్వాహకులతో కోమటిచెరువు మెగాహాల్‌లో నిర్వహించిన రివ్యూ సమావేశంలో మాట్లాడారు. నిర్వాహకులకు పలు జాగ్రత్తలు సూచించారు. చెరువుల వద్ద ఏర్పాటు చేసే క్రేన్ల ద్వారానే నిమజ్జనం చేయాలని, వీలైనంత త్వరగా నిమజ్జనం పూర్తయ్యేలా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. పోలీసుశాఖ తగు బందోబస్తు నిర్వహించాలని, పురపాలక సంఘం నుంచి కావాల్సిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో మునిసిపల్ కమిషనర్ రమణాచారి, తహసీల్దార్ పరమేశం, టూ టౌన్ సీఐ ఆంజనేయులు, ఇరిగేషన్ ఈఈ రవీందర్, ఎలక్ట్రిసిటీ ఈఈలు, గణపతి మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

ప్రజలను కంటిపాపలా కాపాడుకుంటున్న సర్కారు

• ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

బెజ్జంకి: ప్రజలు గొప్పగా బతకాలనే సంకల్పంతో టీఆర్ఎస్ ప్రభుత్వం వారి అభివృద్ధే ధ్యేయంగా అనేక సంక్షేమపథకాలను అమలు చేస్తూ ప్రతిక్షణం కంటిపాపలా కాపాడుకుంటుందని రాష్ట్ర సాంస్కృతిక చైర్మన్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. మండలంలోని గాగిల్లాపూర్ గ్రామంలో సోమవారం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రసమయి బాలకిషన్, తన్నీరు శరత్‌రావుకు మహిళలు తిలకందిద్ది మంగళహారతులతో ఘనస్వాగతం పలికారు. గ్రామంలో రూ.12 లక్షలతో మహిళా సంఘ భవనం, రూ.13 లక్షలతో గ్రామపంచాయతీ భవనానికి శంకుస్థాపన చేశారు. రూ.23 లక్షలతో గ్రామంలో వేసిన సీసీ రోడ్లను, గ్రామస్తుల సహకారంతో పోలీసుశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను జడ్పీటీసీ శరత్‌రావు, సర్పంచ్ మాశం శ్రీనివాస్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న తెలంగాణలో సబ్బండ వర్గం అన్ని కుల సంఘాలు గొప్పగా బతకాలనే ఉద్దేశంతో వేల కోట్ల రూపాయలతో అనేక సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ప్రతి ఇంటికీ మిషన్ భగీరథ ద్వారా మంచినీరు అందించేందుకు గ్రామంలో రూ.15 లక్షలతో మంచినీటి ట్యాంకును నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. మహిళా సంఘ భవనాన్ని రెండు ఫ్లోర్లతో నిర్మించి మూడు నెలల్లో పనులు పూర్తి చేస్తామని తెలిపారు. మహిళా సంఘం భవనానికి రెండు గుంటల భూమిని విరాళంగా ఇచ్చిన గ్రామానికి చెందిన అన్నాడి సత్యనారాయణరెడ్డిని అభినందించారు. అర్హులైన వారికి 25 డబుల్ బెడ్‌రూం ఇళ్లను నిర్మిస్తామని తెలిపారు. శాంతి భద్రత పరిరక్షణ కోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేసిన ఎస్సై అభిలాష్‌ను అభినందించారు. అనంతరం హరితహారంలో మొక్కలు నాటారు. మోయతుమ్మెద వాగులో చెక్‌డ్యాంను నిర్మిస్తే తాగు, సాగు నీటికి ఇబ్బంది ఉండదని సర్పంచ్ శ్రీనివాస్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దేవ శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్‌రావు, ఎంపీడీఓ శ్రీనివాస్, సిద్దిపేటరూరల్ సీఐ సైదులు, ఎంపీటీసీ సీత భూమయ్య, టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, కోఆప్షన్ మెంబర్ బాబుమియా, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మల్లేశం, ఉప సర్పంచ్ భాస్కర్‌రెడ్డి, మహిళా సంఘం అధ్యక్షులు పద్మ, సారవ్వ, వీవోఏలు మంజుల, జ్యోతి, వార్డు సభ్యులు, నాయకులు శ్రీనివాస్‌గుప్త, లక్ష్మారెడ్డి, మల్లారెడ్డి, లక్ష్మణ్ గ్రామస్తులున్నారు.



మహిళా సంఘ భవనానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే 'రసమయి'

అందాల విందు

• మారనున్న సిద్దిపేట కోమటిచెరువు స్వరూపం
• దసరాకు అడ్వెంచర్ స్పోర్ట్స్ పార్క్ సిద్ధం
• ఓపెన్ ఎయిర్ థియేటర్, రాక్‌గార్డెన్ల ఏర్పాటు
• 4 శాఖల సమన్వయంతో పనులు ప్రారంభం
• పర్యాటకధామంగా నిలిచేలా మాస్టర్ ప్లాన్
• శిల్పారామం స్థాయిలో ప్రత్యేకతలు
• ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్న మంత్రి హరీశ్



అడ్వెంచరల్ స్పోర్ట్స్ పార్క్ స్వరూపం నమూనా

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, సిద్దిపేట: మినీట్యాంక్ బండ్‌గా పర్యాటకశోభను సంతరించుకున్న సిద్దిపేట కోమటిచెరువు స్వరూపం పూర్తిగా మారనుంది. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోని పలు స్పోర్ట్స్‌పార్క్‌ల తరహాలో అడ్వెంచరల్ పార్క్ ఆవిర్భవించనుంది. దసరా వరకు సిద్ధం చేయాలని ఇప్పటికే మంత్రి హరీశ్‌రావు సూచించారు. నాలుగు శాఖల అధికారులు సమన్వయంతో పనులు ప్రారంభించారు.

ఉల్లాసమే లక్ష్యంగా

మారిన యాంత్రిక జీవనంలో ప్రజలంతా వినోదానికి, ఉల్లాసానికి, ముఖ్యంగా ఆహ్లాదకర వాతావరణానికి దూరమవుతున్నారు. ఎప్పుడైనా సెలవులు రాగానే హైదరాబాద్ బాటపడుతున్నారు. ధనిక, మధ్యతరగతి వర్గాలకు మాత్రమే ఇది సాధ్యమవుతున్నది. అయితే అందరికీ ఉల్లాసవంతమైన వాతావరణాన్ని కల్పించడం కోసం మంత్రి హరీశ్‌రావు సిద్దిపేటపై ప్రత్యేక దృష్టి పెట్టారు. పిచ్చిమొక్కలు, చెత్తాచెదారంతో వెలేసినట్లుగా ఉన్న కోమటిచెరువును వెలుగులోకి తెచ్చి మినీ ట్యాంక్‌బండ్‌గా మార్చారు. తొలుత చెరువును పరిశుభ్రంగా చేయించి, భారీకట్టను నిర్మించి కొత్త అందాలు అద్దారు. ఆ తర్వాత పర్యాటకశాఖ సహాయంతో బోటింగ్, ఆట వసతులు కల్పించారు. సిద్దిపేట ప్రజలకు ఎనలేని ఉపశమనం కలిగించేలా ఏర్పాట్లను ఆవిష్కరించారు. తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా బతుకమ్మ, జమ్మిచెట్టు, పాలపిట్ట విగ్రహాలను ఏర్పాటు చేశారు. ఇటీవలే 'లవ్ సిద్దిపేట' అనే సింబల్‌ను నిర్మించారు. నెలలో కనీసం నాలుగైదు సార్లు మంత్రి హరీశ్‌రావు కోమటిచెరువును సందర్శించడమే కాకుండా వివిధ శాఖల సమీక్షలను ఇక్కడే నిర్వహిస్తున్నారు. పట్టణంలో వ్యాయామాలు, వాకింగ్ చేసేవారిలో మెజార్టీ శాతం ఇదే మినీట్యాంక్ బండ్‌ను వేదికగా ఎంచుకుంటున్నారు.



రోప్‌వే

దసరాకు సిద్ధమవుతున్న స్పోర్ట్స్ పార్క్

16 రకాల క్రీడా వసతులతో రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా కోమటిచెరువు వద్ద అడ్వెంచరల్ స్పోర్ట్స్ పార్క్‌ను నిర్మించేందుకు మాస్టర్ ప్లాన్ సిద్ధం చేశారు. వీటి ఏర్పాటు బాధ్యతను పంచాయతీరాజ్ శాఖ అధికారులు పర్యవేక్షిస్తున్నారు. ఇప్పటికే హైదరాబాద్‌తోపాటు ఇతర ప్రాంతాల్లో ఉన్న స్పోర్ట్స్ పార్క్‌లను సందర్శించి తుదిరూపానికి వచ్చారు. సిద్దిపేటలో ఏర్పాటు చేసే కొన్ని నమూనా ఫోటోలను విడుదల చేశారు. రాక్ గార్డెన్‌ను కూడా ఏర్పాటు చేస్తున్నారు. చిన్నారుల కోసం ఇప్పటికే కోమటిచెరువుపై కొన్ని క్రీడావసతులు ఉన్నప్పటికీ ఎనిమిదేళ్ల వయసు వారికే ఇవి సరితూగుతున్నాయి. ఎనిమిదేళ్ల నుంచి 15ఏళ్ల వరకు ఉన్న చిన్నారుల కోసం సాహసకృత్యాలతో ఉన్న అడ్వెంచరల్ స్పోర్ట్స్ పార్క్‌ను, రోప్‌వేను ఏర్పాటు చేయాలని తలంచి ఆ దిశగా అడుగులు వేస్తున్నారు. వచ్చే దసరాలోపు దీనిని పూర్తి చేయాలని మంత్రి సూచించడంతో శరవేగంగా పనులు ప్రారంభించారు.

శిల్పారామాన్ని స్ఫురించేలా

హైదరాబాద్‌లోని శిల్పారామాన్ని గుర్తుకుతెచ్చేలా కోమటిచెరువు పరిసర ప్రాంతాన్ని తీర్చిదిద్దేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇప్పటికే నీటిపారుదలశాఖ ఆధ్వర్యంలో కోమటిచెరువు కట్టను సుందరీకరించారు. పర్యాటక శాఖ నేతృత్వంలో మరిన్ని హంగులను అద్దుతున్నారు. వీటన్నింటినీ సమన్వయం చేస్తూ మున్సిపాలిటీ అధికారులు ఏర్పాట్లు మొదలుపెట్టారు. ఇప్పటికే సీసీ రహదారిని నిర్మించి జెట్ ఫౌంటేయిన్లకు శ్రీకారం చుట్టారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఓపెన్ ఎయిర్ థియేటర్‌ను కూడా కోమటిచెరువు ఆవరణలో నిర్మించేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు. బతుకమ్మ ఘాట్, నిమజ్జనాల ప్లాట్‌ఫాంలకూ రూపకల్పన చేస్తున్నారు. ఒక రోజంతా కోమటిచెరవు పరిసరాల్లోనే ఉల్లాసంగా గడిపేలా ఏర్పాట్లకు శ్రీకారం చుట్టారు. రెండు నెలల్లో ఇవన్నీ పూర్తికావాలని మంత్రి హరీశ్‌రావు ఆదేశించారు. ఇటీవల అమృత్ పథకం ద్వారా రూ. కోటి 62 లక్షల నిధులు కూడా మంజూరయ్యాయి. ఇతర శాఖల నుంచి కూడా నిధులు సమకూర్చుతున్నారు.



కోమటిచెరువు అందాలను వీక్షిస్తున్న ప్రజలు

పండుగ దరిచేరని ఇఫ్తార్ నిధులు?

మద్దూరు: పవిత్ర రంజాన్‌మాసంలో తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న 'ఇఫ్తార్ విందు' నిధులు రెవెన్యూ అధికారుల అలసత్వం, కాలయాపన మూలంగా మద్దూరు మండల ముస్లింలకు రంజాన్ పండుగకు నిధులు దరిచేరలేదు. ఫలితంగా రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందు లేకుండాపోయింది. కేవలం ప్రభుత్వం అందించిన దుస్తులతో సరిపుచ్చుకున్నారు. ఇఫ్తార్ వింధు నిధులను రెవెన్యూ అధికారులు మాయం చేశా రా? లేక ఖాతాలోనే ఉన్నాయా? అనే సందేహాలను మండల ప్రజలు వ్యక్తం చేస్తున్నారు.

ఈ విషయమై మద్దూరు మండల మజీద్ కమిటీ అధ్యక్షుడు తాజ్‌అహ్మద్ సోమవారం 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడారు. "రంజాన్‌మాసంలో ప్రభుత్వం మండలంలోని 9 గ్రామాల్లోని 200 మంది పేద ముస్లింలకు దుస్తులతో పాటు ఇఫ్తార్ విందుకు రూ. 70వేలు విడుదల చేసింది. రంజాన్‌మాసానికి ముందే మద్దూరులో తహసీల్దార్‌గా విధులు నిర్వహించిన అయిలయ్య ఉద్యోగ విరమణ పొందడంతో చేర్యాల తహసీల్దార్ విజయ్‌సాగర్‌కు ఇన్‌చార్జి బాధ్యతలు ఇచ్చారు. అయితే పండుగ సమయంలో ప్రభుత్వం తరపున వచ్చిన దుస్తులు మాత్రమే ముస్లింలకు అందించారు. ఇఫ్తార్‌విందును మాత్రం సొంత ఖర్చులతో ఏర్పాటు చేసుకోవాలని, ప్రభుత్వం నుంచి నిధులు విడుదలైన తర్వాత ఇస్తామనడంతో అనుమానాలు వ్యక్తమయ్యాయి. సొంత ఖర్చులతో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేస్తే డబ్బులు రాకపోతే ఎవరు భరిస్తారనే భయంతో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయలేదు. రంజాన్ పర్వదినం మరుసటి రోజు వచ్చే ఈద్‌మిలాప్‌న ఇఫ్తార్ ఏర్పాటు చేసుకుంటామని తెలిపినా అధికారులు స్పందించకపోవడంతో విందును విరమించుకున్నాం" అని తాజ్‌అహ్మద్ తెలిపారు. మండలంలోకొందరు ముస్లింలు ప్రభుత్వం అందించిన నిధులు కాజేశారని ఆరోపణలు చేయడంతో తీవ్ర మనస్తాపానికి గురైనట్లు పేర్కొన్నారు.



ఫైల్ ఫోటో

ఈ విషయమై 'ఆంధ్రజ్యోతి' చేర్యాల తహసీల్దార్ విజయ్‌సాగర్‌ను వివరణ కోరగా... "రంజాన్‌మాసంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయలేదు. మరుసటి రోజు వచ్చే పండగకు ఏర్పాటు చేస్తామనడంతో నిరాకరించడం జరిగింది. ఇఫ్తార్ విందుకు వచ్చిన డబ్బులు మా ఖాతాలోనే ఉన్నాయి. ఆ నిధులను జిల్లా కలెక్టర్‌కు తిరిగి పంపించనున్నాం.

సినిమాలు

సిద్దిపేట

బాలాజీ	అర్జున్‌రెడ్డి
సీతారామాంజనేయ	ఫిదా
శ్రీనివాస	జయ జానకి నాయక
వెంకటేశ్వర	నేనే రాజు నేనే మంత్రి

దుబ్బాక

శ్రీనివాస	జయ జానకి నాయక

చేర్యాల

బాలాజీ	లై



విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి: బీజేపీ

చేర్యాల: సెప్టెంబర్17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అంకుగారి శశిధర్‌రెడ్డి డిమాండ్‌చేశారు. సోమవారం కొమురవెల్లి మండలం గౌరాయపల్లిలో కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. విమోచన దినోత్సవ నిర్వహణ విషయంలో ఇచ్చిన మాటను సీఎం కేసీఆర్ మర్చిపోయారన్నారు. సాయుధ పోరాటాన్ని పాఠ్య పుస్తకాల్లో చేర్చాలని, అమర వీరుల కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. కాగా, విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు చేపట్టిన బస్సు యాత్ర సెప్టెంబర్ 4న మద్దూరు మండలం భైరాన్‌పల్లికి చేరుకుంటుందన్నారు. అక్కడ నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో పార్టీ మండలాధ్యక్షుడు దండ్యాల లక్ష్మారెడ్డి, జిల్లా ప్రచారక్ కిరణ్‌కుమార్, నాయకులు పుట్ట స్వామి, గన్నెబోయిన నర్సింహులు, కుడికుడి మల్లేశం, దండ్యాల వెంకట్‌రెడ్డి, పచ్చిమడ్ల స్వామి, నరెడ్ల శ్రీనివాస్‌రెడ్డి, ముకుందరెడ్డి, స్వాము లపల్లి భిక్షపతి, బచ్చల నర్సింహులు, బచ్చల చంద్రం తదితరులు పాల్గొన్నారు.

'ఆరోగ్య ఉప కేంద్రాన్ని ప్రారంభించాలి'

చేర్యాల: చేర్యాల మండలం నాగపురిలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాన్ని వెంటనే ప్రారంభించి ప్రజలకు వైద్య సేవలందించాలని కోరుతూ వార్డు గ్రామస్థులు నాగపురి సత్యనారాయణ, ఉల్లంపల్లి స్వామి, ప్రజ్ఞపురం సిద్దులు తదితరులు వార్డు సభ్యుడు బండమీది కరుణాకర్ ఆధ్వర్యంలో డీఎంఅండ్‌హెచ్‌వో ప్రవీణ్ చందర్‌కు సోమవారం వినతి పత్రం అందించారు. భవన నిర్మాణం పూర్తై మూడేళ్లు కావస్తున్నా ప్రారంభానికి నోచుకోకపోవడంతో భవనం ఆవరణలో పిచ్చి మొక్కలు పెరుగుతున్నాయన్నారు.

'కార్మికుల సభను జయప్రదం చేయండి'

తొగుట: తమ డిమాండ్ల సాధనలో భాగంగా సెప్టెంబర్ 4న సిద్దిపేటలోని వీఏఆర్ గార్డెన్‌లో భవన నిర్మాణ రంగాల కార్మిక మహా సభ నిర్వహిస్తున్నట్లు టీఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అల్వాల కృష్ణగౌడ్ సోమవారం తెలిపారు. ఈ సభకు జిల్లాలోని కార్మికులందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఆయనవెంట నాయకులు బాలరాజ్, శ్రీకాంత్, స్వామి, యాదగిరి, రాములు తదితరులు పాల్గొన్నారు.

'ఎమ్మెల్యే సహకారంతోనే దుబ్బాక అభివృద్ధి'

మిరుదొడ్డి: రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకే ప్రతిపక్ష నాయకులు విమర్శలు చేస్తున్నారని ఏఎంసీ వైస్ చైర్మన్ శ్రీనివాస్ మండిపడ్డారు. సోమవారం మిరుదొడ్డిలో ఆయన మాట్లాడారు. దుబ్బాక ఎమెల్యే సోలిపేట రామలింగారెడ్డి సహకారంతోనే దుబ్బాక నియోజకవర్గంలో ఎప్పుడూ లేనివిధంగా అభివృద్ధి జరుగుతోందన్నారు. ఆయనవెంట ఎంపీటీసీ స్వామి, కోఆప్షన్ మెంబర్ హుస్సేన్, నాయకులు వెంకటయ్య, జ్ఞానేశ్వర్ తదితరులున్నారు.

గ్రామాల్లో రుబెల్లా టీకాల కార్యక్రమం

తొగుట: సర్పంచుల ఫోరం మండల గౌరవాధ్యక్షురాలు జీడిపల్లి అంజమ్మ ఆధ్వర్యంలో సోమవారం వెంకట్రావ్‌పేట అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారులకు వైద్యులు రుబెల్లా టీకాలు వేశారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎం స్వరూప, అంగన్‌వాడీలు జ్యోతి, వీణ, ఆశావర్కర్లు వినోద, భాగ్యలక్ష్మి, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

చేర్యాలలో

చేర్యాల: మండల కేంద్రంలోని ప్రజెంటేషన్ హైస్కూల్ విద్యార్థులకు ప్రభుత్వ ఆస్పత్రి వైద్య సిబ్బంది మిజిల్స్‌రుబెల్లా టీకాలు వేశారు.

'1న సామూహిక సెలవుకు అనుమతినివ్వాలి'

మిరుదొడ్డి: కొత్త పింఛన్ విధానాన్ని రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్‌చేస్తూ జిల్లా కలెక్టరేట్ ఎదుట సెప్టెంబర్ 1న ధర్నా నిర్వహిస్తామని, ఆరోజున సామూహిక సెలవుకు అనుమతివ్వాలని టీపీటీఎఫ్ మిరుదొడ్డి మండల అధ్యక్షుడు రామచంద్రం కోరారు. ఈ విషయమై సోమవారం ఎంఈవో ప్రభుదాస్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఆయనవెంట టీపీటీఎఫ్ నాయకులు యాదగిరి, మల్లేశం, అమరేందర్‌రెడ్డి, శ్రీనివాస్, శివాజీ తదితరులున్నారు.


ఎంఈవోకు వినతిపత్రాన్నిస్తున్న ఉపాధ్యాయులు

'డబుల్' ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలి

- రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, దుబ్బాక ఎమ్మెల్యే రామలింగారెడ్డి

దుబ్బాక: ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం పూర్తిచేయాలని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, స్థానిక ఎమెల్యే సోలిపేట రామలింగారెడ్డి కాంట్రాక్టర్లను ఆదేశించారు. దుబ్బాకలో చేపట్టిన ఇళ్ల నిర్మాణ పనులను ఆయన సోమవారం పరిశీలించి మాట్లాడారు. ఆయనవెంట ఏఎంసీ చైర్మన్ ఎల్లారెడ్డి, నాయకులు తౌడ శ్రీనివాస్, రొట్టె రమేష్, భూంరెడ్డి, మధు, రాజిరెడ్డి, సత్యానందం, రాజు తదితరులున్నారు.


నిధుల మంజూరు పత్రాన్నందిస్తున్న ఎమ్మెల్యే

శివాలయం ప్రహరీకి 'ఎమ్మెల్యే' నిధులు

మిరుదొడ్డి: మిరుదొడ్డి మండలం భూంపల్లి గ్రామంలోని శివాలయ ప్రహరీ నిర్మాణానికి ఎమెల్యే తన సొంత నిధుల నుంచి ఐదు లక్షల రూపాయాలను మంజూరు చేసి, నిధుల మంజూరు పత్రాన్ని గ్రామస్థులకు అందించారు. ఆయనవెంట టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు లింగంగౌడ్, పంజాల శ్రీనివాస్‌గౌడ్, బాలకిషన్, ఎంపీటీసీ సోమేశ్వర్‌రెడ్డి, దుబ్బరాజం, లక్ష్మీనారాయణ, మల్లేశం, రాములు, నర్సింహ్మారెడ్డి, లింగం, శ్రీనివాస్, శ్రీధర్ ఉన్నారు.

అభివృద్ధిపై ప్రశ్నిస్తే నేతల బెదిరింపులు: బీజేపీ

మిరుదొడ్డి: దుబ్బాక నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిపై ప్రశ్నిస్తే అధికార పార్టీకి చెందిన స్థానిక నాయకులు బెదిరింపులకు పాల్పడుతున్నారని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, దుబ్బాక ఇన్‌చార్జి మాదవనేని రఘునందన్‌రావు ఆరోపించారు. సోమవారం మిరుదొడ్డిలోని రామాలయం ఫంక్షన్‌హాల్‌లో మండల కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. బెదిరింపులకు పాల్పడడమే కాకుండా పోలీసులచేత తప్పుడు కేసులను పెట్టిస్తున్నారన్నారు. తాను కంపెనీల్లో వసూళ్లకు పాల్పడుతున్నానని అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు. తాను వసూళ్లకు పాల్పడినట్లు నిర్ధారించి తనపై కేసు పెట్టాలని విరుచుకుపడ్డారు. వచ్చే ఎన్నికల్లో టీఆర్‌ఎస్‌కు గుణపాఠంగా దుబ్బాకలో ప్రజలు బీజేపీని గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తంచేశారు. స్వచ్ఛభారత్‌ను దుబ్బాకలోని లచ్చపేట రోడ్డులో నిర్వహించాలన్నారు. సమావేశంలో కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు తోట కమలాకర్‌రెడ్డి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బాలేష్‌గౌడ్, నాయకులు మద్దెల రోశయ్య, నర్సింహారెడ్డి, శ్రీనివాస్, ఎస్‌ఎన్ చారి, లింగం, సత్యలక్ష్మి, దేవరాజు, నర్సింలు, కొండల్‌రెడ్డి, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.


రిజర్వాయర్ నీటి పంపింగ్‌ను పరిశీలిస్తున్న బీజేపీ నాయకులు, మిరుదొడ్డిలో మాట్లాడుతున్న రఘునందన్‌రావు

తపాస్‌పల్లి రిజర్వాయర్ వద్ద నిరసన

చేర్యాల: గోదావరి జలాల పంపింగ్‌ను నిలిపివేసి, స్థానిక మండలాలకు కాకుండా పొరుగు మండలాలకు నీటిని మళ్లిస్తుండటం పట్ల సోమవారం కొమురవెల్లి మండలం ఐనాపూర్ గ్రామంలోని తపాస్‌పల్లి రిజర్వాయర్ వద్ద బీజేపీ నాయకులు నిరసన వ్యక్తంచేశారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అంకుగారి శశిధర్‌రెడ్డి మాట్లాడుతూ, వర్షా భావ పరిస్థితుల కారణంగా చేర్యాల, కొమురవెల్లి మండలాల్లోని చెరువుల్లో నీటిమట్టం పడిపోవడంతో రైతులు ఇబ్బందులుపడుతున్నారన్నారు. ప్రాధాన్యతగా రెండు మండలాల్లోని చెరువులకు గోదావరి జలాలు అందించాల్సి ఉన్నా అర్ధాంతరంగా పంపింగ్ నిలిపివేసి, పొరుగు మండలానికి మళ్లించడం సబబుకాదన్నారు. వెంటనే రెండు మండలాల్లోని చెరువులు నింపాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు లక్ష్మారెడ్డి, కిరణ్‌కుమార్, పుట్ట స్వామి, గన్నెబోయిన నర్సింహులు, కుడికుడి మల్లేశం, దండ్యాల వెంకట్‌రెడ్డి, పచ్చిమడ్ల స్వామి, నరెడ్ల శ్రీనివాస్‌రెడ్డి, ముకుందరెడ్డి, స్వాములపల్లి భిక్షపతి, బచ్చల నర్సింహులు, బచ్చల చంద్రం, కొయ్యడ నవీన్ తదిత రులు పాల్గొన్నారు.

మండలాల్లో విద్యుత్ అమరుల వర్ధంతి

దుబ్బాక: దుబ్బాకలోని సీఐటీయూ కార్యాలయంలో సోమవారం సీపీఎం ఆధ్వర్యంలో విద్యుత్ అమరుల వర్ధంతి సందర్భంగా సంస్మరణ సభను నిర్వహించారు. అమరుల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విద్యుత్ బిల్లుల పెంపుకు వ్యతి రేకంగా చేసిన పోరాటంలో అమరులయ్యారని నాయ కులు గుర్తుచేసుకున్నారు. కారక్రమంలో సీపీఎం నాయకులు సాధిక్, ప్రశాంత్, రాజు, శ్రీకాంత్, వెంకటేష్, రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మిరుదొడ్డిలో

మిరుదొడ్డి: మిరుదొడ్డి మండలం భూంపల్లిలో విద్యుత్ అమరుల వర్ధంతి సభను సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు చంద్రారెడ్డి, నాగేందర్, రాజు, గణేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



దుబ్బాకలో నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

గుడికందులలో జగ్జీవన్‌రాం విగ్రహ ఏర్పాటు


సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్

తొగుట: తొగుట మండలం గుడికందులలో దళిత సంఘాల ఆధ్వర్యంలో చేపట్టనున్న జగ్జీవన్‌రాం విగ్రహ ఏర్పాటుకు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి గుర్రాల శ్రీనివాస్ సోమవారం భూమి పూజ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ మరుపల్లి రమేశ్‌గౌడ్, ఎంపీటీసీ దావలగల్ల శ్యామల, టీఆర్‌ఎస్ నాయకులు హరికృష్ణారెడ్డి, కిష్టారెడ్డి, ఎల్లం, విభీషణ్‌రెడ్డి, భైరాగౌడ్, రాజు, యాదగిరి, బాల్‌రాజ్ పాల్గొన్నారు.

ఎస్సీ కార్పొరేషన్ రుణాల దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు

దుబ్బాక: ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తులను చేసుకున్న అభ్యర్థులకు సోమవారం దుబ్బాక నగరపంచాయతీ కార్యాలయంలో ఆయా బ్యాంకుల అధికారులు, కమిషనర్ బోగేశ్వర్, మెప్మా కోఆర్డినేటర్ రాజు ఇంటర్వ్యూ నిర్వహించారు.

విశ్వ బ్రాహ్మణ సంఘం ఎన్నిక

కొమురవెల్లి రూరల్: విశ్వ బ్రాహ్మణ సంఘం కొమురవెల్లి మండలాధ్యక్షుడిగా స్వాములపల్లి కనకాచారి ఎన్నికయ్యారు.

స్కూల్ బస్ డ్రైవర్స్ అసోసియేషన్

- అధ్యక్షుడిగా కాటం అంజయ్య

చేర్యాల: చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు మండలాల శ్రీమాత స్కూల్ బస్ డ్రైవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన గౌరవాధ్యక్షుడిగా శివగారి అంజయ్య, అధ్యక్షుడిగా కాటం అంజయ్య, ప్రధాన కార్యదర్శిగా కొన్యాల మహిపాల్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా పొన్నం మధు, సహాయ కార్యదర్శిగా పట్టూరి హరిశంకర్, కోశాధికారిగా మాగం బుచ్చిమల్లారెడ్డి, సభ్యులుగా బూర్గు గణేశ్, ఆకుల దేవరాజు, బట్టు గోపాల్‌రెడ్డి, ఊట్ల సురేందర్‌రెడ్డి, తుపాకుల రాజు, గదరాజు సుదర్శనం ఎన్నికయ్యారు.

విద్యార్థులకు విరాళంగా టై, బెల్టులు

చేర్యాల టౌన్: చేర్యాల గ్రామ పంచాయతీ వార్డు సభ్యుడు అల్లం శ్రీనివాస్ తన తనయుడు ప్రశాంత్ స్మారకార్థం సోమవారం బాలికల జడ్పీఎస్ఎస్ విద్యార్థులకు టై, బెల్టులను విరాళంగా అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్రీధర్, సర్పంచ్ ముస్త్యాల అరుణ, ఎంఈవో జి.రాములు, ఎంపీటీసీలు కొమ్ము నర్సింగరావు, బందెల మహిపాల్‌రెడ్డి, ఉప సర్పంచ్ మంచాల కొండయ్య, హెచ్‌ఎం మంజుభార్గవి పాల్గొన్నారు.

గర్భిణులకు నాణ్యమైన పౌష్టికాహారమందించాలి

● అంగన్‌వాడీ సెక్టార్ సమావేశంలో ఐసీడీఎస్ రీజినల్ కోఆర్డినేటర్ విజయ

సిద్దిపేట రూరల్: గర్భిణులకు, బాలింతలు, ఆరు సంవత్సరాలలోపు పిల్లలకు పౌష్టికాహారాన్నందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఆరోగ్యలక్ష్మి పథకం ప్రవేశపెట్టిందని మహిళా శిశు సంక్షేమ శాఖ రీజినల్ కో-ఆర్డినేటర్ బూర విజయ అన్నారు. సోమవారం సిద్దిపేట మండలం ఇబ్రహీంపూర్‌లో ఏర్పాటుచేసిన అంగన్‌వాడీ టీచర్ల సెక్టార్ సమావేశంలో ఆమె మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రాల్లోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సీడీపీవో స్వప్న, సూపర్‌వైజర్ రమ, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.



ఇబ్రహీంపూర్‌లో సమావేశంలో మాట్లాడుతున్న, చిన్నకోడూరులో మొక్కను నాటుతున్న బూర విజయ

చిన్నకోడూరులో

చిన్నకోడూరు: అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం అందించాలని బూర విజయ సూచించారు. సోమవారం చిన్నకోడూరు ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన అంగన్‌వాడీ టీచర్ల సెక్టార్ సమావేశంలో ఆమె మాట్లాడారు. మంత్రి హరీశ్‌రావు అంగన్‌వాడీ భవనాల నిర్మాణాలకు లక్షలాది రూపాయల నిధులు మంజూరు చేశారన్నారు. కేంద్రాల్లో ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని, మంత్రి సహకారంతో వాటిని పరిష్కరిస్తారని ఆమె అన్నారు. అనంతరం అంగన్‌వాడీ టీచర్లతో కలిపి ఆమె మొక్కలను నాటారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ శారద, ఎంపీడీవో జాఫర్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

హరితహారంలో మొక్కలను నాటిన ఓఎస్డీ

చిన్నకోడూరు: హరితహారంలో భాగంగా మండలంలోని పెద్దకోడూరు గ్రామంలో సోమవారం మంత్రి హరీశ్‌రావు ఓఎస్డీ బాల్‌రాజ్, జడ్పీటీసీ కమల మొక్కలను నాటి మాట్లాడారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కుంట వెంకటరెడ్డి, సర్పంచ్ సామల సునిత, ఎస్‌ఐ అశోక్, ఎంపీటీసీ భాగ్యలక్ష్మి, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.


మొక్కలను నాటుతున్న నేతలు

సోలార్ టవర్లతో రైతులకు నష్టం

● బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాయిని నరోత్తంరెడ్డి

సిద్దిపేట రూరల్: సోలార్ టవర్ల నిర్మాణంతో రైతులు భూములు కోల్పోతున్నారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాయిని నరోత్తంరెడ్డి అన్నారు. వారికి నష్ట పరిహారమివ్వాలని డిమాండ్‌చేశారు. సోమవారం సిద్దిపేట మండలం చిన్నగుండవెల్లి గ్రామంలో సోలార్ టవర్లు నిర్మిస్తున్న స్థలాలను ఆయన పరిశీలించారు. రైతులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. టవర్లు నిర్మించేందుకు ఆ భూమి రైతులకు కనీస సమాచారం ఇవ్వక పోవడం దారుణమన్నారు. ఆయనవెంట బీజేపీ మండలాధ్యక్షుడు రఘోత్తంరెడ్డి, రైతులు తదితరులున్నారు.

‘సంప్రదాయాలను పాటించాలి’

సిద్దిపేట రూరల్: సంస్కృతి, సంప్రదాయ పద్ధతిలోనే వినాయక నవరాత్రి ఉత్సవాలు నిర్వహించాలని వీహెచ్‌పీ జిల్లా కార్యదర్శి అల్లం దుర్గప్రసాద్ సూచించారు. సోమవారం సిద్దిపేట మండలం నారాయణరావుపేటలో వీహెచ్‌పీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహమండపం వద్ద ఆయన ప్రత్యేక పూజలు చేసి మాట్లాడారు. ఆయనవెంట వీహెచ్‌పీ గ్రామాధ్యక్షుడు పిట్ల సుధాకర్, సతీష్‌గౌడ్, ప్రసాద్, శ్రీకాంత్, రమేశ్, సందీప్, రాములు, సాగర్ తదితరులున్నారు.

నంద్యాల విజయంపై టీడీపీ సంబురాలు

సిద్దిపేట అర్బన్: నంద్యాల ఉప ఎన్నికల్లో వైసీపీపై టీడీపీ ఘన విజయం సాధించడంతో టీడీపీ సిద్దిపేట పట్టణ కమిటీ సంతోషం వ్యక్తం చేసింది. సోమవారం ఫలితాలు వెలువడిన అనంతరం టీడీపీ పట్టణాధ్యక్షుడు దరిపల్లి శ్రీను ఆధ్వర్యంలో టీడీపీ జిల్లా కార్యాలయం ఎదుట టపాసులు కాల్చి సంబురాలు నిర్వహించుకున్నారు. టీడీపీ విజయం కార్యకర్తల్లో నూతనోత్సాహాన్నిచ్చిందని, రానున్న ఎన్నికల్లో తెలంగాణలో టీడీపీ జెండా ఎగురవేస్తామని శ్రీను అన్నారు. కార్యక్రమంలో నాయకులు గట్టు శ్రీను, గోరె మియా, అనిల్, నవీన్, కార్తీక్, బాబు, నాగరాజు, వెంకటేశ్, దేవరాజులు పాల్గొన్నారు.


బాణాసంచా పేలుస్తున్న టీడీపీ నాయకులు

రైతు కమిటీల ఏర్పాటు సంతోషకరం

● రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు మారెడ్డి రాంలింగారెడ్డి

సిద్దిపేట రూరల్: రైతులకు మూడో విడత ఇన్‌పుట్ సబ్సిడీ విడుదల చేయాలని తెలంగాణ రైతు రక్షణ సమితి సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు మారెడ్డి రాంలింగారెడ్డి డిమాండ్‌చేశారు. సోమవారం మార్కెట్ కమిటీ హాలులో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో రైతు కమిటీలు ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేయాలని కోరారు. సమావేశంలో సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు సామల రాజేశం తదితరులు పాల్గొన్నారు.

‘సమస్యలను పరిష్కరించండి’

సిద్దిపేట రూరల్: సిద్దిపేట అర్బన్, రూరల్ మండలాల్లోని ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిద్దిపేట ఎంఈవో ప్రసునాదేవికి పీఆర్టీయూ నాయకులు సోమవారం వినతి పత్రం అందజేశారు. ప్రతినిధులు పి.మల్లికార్జున్ రెడ్డి, కిషన్‌రెడ్డి, పి.రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సందాని, నర్సింహారెడ్డి, నిమ్మ శ్రీనివాస్‌రెడ్డి, నారాయణరెడ్డి వినతిపత్రం సమర్పించిన వారిలో ఉన్నారు.

కొనసాగుతున్న రుబెల్లా టీకాల కార్యక్రమం

సిద్దిపేట టౌన్: నేతాజీ హైస్కూల్‌లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం రుబెల్లా, తట్టు నివారణ టీకాలు వేశారు. కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు దొంతుల రాంచంద్రం, సుభాష్, ఈశ్వరయ్య, శేఖర్, రమేశ్, భగవాన్‌దాస్, జేజే.నాథ్, క్లబ్ గవర్నర్ మామిడాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పాలమాకులలో

నంగునూరు: మిజిల్స్ రుబెల్లా వ్యాక్సిన్‌ను నంగునూరు మండలం పాలమాకుల హైస్కూల్ విద్యార్థులకు వైద్యులు వేశారు. కార్యక్రమంలో జడ్పీవైస్ చైర్మన్ రాగుల సారయ్య, ఇన్‌చార్జి హెచ్ఎం శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ ఎల్లంకి రవీందర్‌రెడ్డి, జిల్లా ప్రణాళిక సంఘం సభ్యుడు దువ్వల మల్లయ్య, పీఏసీఎస్ చైర్మన్ ఎద్ద సోంరెడ్డి, ఎంపీటీసీ శివశంకర్, ఎస్ఎంసీ చైర్మన్ శ్రీనివాస్, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం పాకాల రాజయ్య, నూనె భూపతి, వైద్య సిబ్బంది హెచ్ఈవో శ్రీనివాస్‌రెడ్డి, ఏఎన్ఎం రేణుక, ఉపాధ్యాయులు, ఆశావర్కర్లు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.



సిద్దిపేటలో, పాలమాకులలో పిల్లలకు టీకాలు వేస్తున్న వైద్య సిబ్బంది

‘ప్రైవేట్’ బస్సుల్లో విద్యార్థులకు ఇబ్బందులు

● ఏఐఎస్ఎఫ్ నాయకులు

సిద్దిపేట రూరల్: సిద్దిపేట జిల్లాలోని ప్రైవేటు స్కూల్ బస్సుల్లో ప్రయాణం చేసే పిల్లలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని ఏఐఎస్ఎఫ్ డివిజన్ కన్వీనర్ బోనాల వర్మ, రాజు, నవీన్, శ్రీకాంత్, రాకేశ్ ఒక సంయుక్త ప్రకటనలో ఆరోపించారు. బస్సు సామర్థ్యానికి మించి విద్యార్థులను ఎక్కిస్తున్నారన్నారు. విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్న ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఎస్ఎఫ్ఐ సభ్యత్వ నమోదు

సిద్దిపేట రూరల్: సాయి చైతన్య, గీతాంజలి జూనియర్ కళాశాలల్లో సోమవారం ఎస్ఎఫ్ఐ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు దాసరి ప్రశాంత్, చంద్లాపురం మధు, భరత్, ఆకాశ్ తదితరులు పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ సభ్యత్వ నమోదు

చేర్యాల: విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఏఐఎస్ఎఫ్ రాజీలేని పోరాటం కొనసాగిస్తున్నదని యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి రామగళ్ల నరేశ్ అన్నారు. సోమవారం చేర్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏఐఎస్ఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు దొమ్మాట రాజశేఖర్, గుడ్ల కిరణ్‌కుమార్, రాకేశ్, నవీన్, బస్వగల్ల కృష్ణవంశీ, భాను, అరుణ్, దివ్య, రమ్య, అనూష పాల్గొన్నారు.

‘ఉపాధినిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం’

చేర్యాల: చేతి, కుల వృత్తులను కాపాడుతూ ఉపాధి కల్పిస్తున్న మనత టీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని పార్టీ యూత్ విభాగం మండలాధ్యక్షుడు శివగారి అంజయ్య అన్నారు. సోమవారం చేర్యాలలో ఆయన మాట్లాడారు. సమావేశంలో బొంగు సురేందర్‌రెడ్డి, బీసీసెల్ మండలాధ్యక్షుడు వర్దరాములు, వార్డు సభ్యుడు సిద్దిరాములు, టీఆర్ ఎస్వీ మండల కన్వీనర్ చంటి, శ్రీనివాస్, సతీశ్, దేవర రాంచంద్రారెడ్డి పాల్గొన్నారు.

బీఎంఎస్ కార్యవర్గ సమావేశం

సిద్దిపేట మునిసిపాలిటీ: సిద్దిపేటలోని సరస్వతీ శిశుమందిర్‌లో సోమవారం భారతీయ మజ్దూర్ సంఘ్ జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. సమావేశంలో బీఎంఎస్ రాష్ట్ర సంఘటన కార్యదర్శి రాధాకృష్ణ మాట్లాడారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటాలు జరపాలని సూచించారు. ఫిబ్రవరిలో నిర్వహించే రాష్ట్ర మహాసభలకు కార్యాచరణ రూపొందించాలన్నారు. సమావేశంలో బీఎంఎస్ జిల్లా అధ్యక్షుడు తిరుపతిగౌడ్, ఉపాధ్యక్షుడు ముద్దం రాజిరెడ్డి, ప్రధానకార్యదర్శి చిలివేరి కిష్టయ్య, ఉమేశ్ గౌడ్, కందికొండల్‌రెడ్డి, ముబీన్, రాజు, దత్తుకిరణ్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

● పీఆర్టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు

తొగుట: ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని పీఆర్టీయూ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.జైపాల్‌రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం తొగుట మండలం గుడికందుల ప్రాథమిక పాఠశాలలో ఆయన మాట్లాడారు. తనపై నమ్మకంతో పదవినప్పగించిన జిల్లా నేతలు ఇంద్రసేనారెడ్డి, నరేందర్‌రెడ్డిలకు, సహకరించిన మండల నాయకులు వంగ వెంకటరాంరెడ్డి, పుల్లగూర్ల రాంచెంద్రారెడ్డిలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరించాలి

● సంఘం జిల్లా అధ్యక్షుడు మంద లక్ష్మారెడ్డి

సిద్దిపేట మునిసిపాలిటీ: జిల్లా వ్యాప్తంగా ఉన్న రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరించాలని రేషన్‌డీలర్‌ల సంఘం జిల్లా అధ్యక్షుడు మంద లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం సంఘం ఆధ్వర్యంలో జిల్లా సంయుక్త పాలనాధికారికి వినతిపత్రాన్ని సమర్పించారు. గోదాముల నుంచి సరుకుల తూకం సరిగా ఇచ్చేలా చూడాలని, ఖాళీ సంచి బరువు 630 గ్రా

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో డయాబెటీస్ పరీక్షలు

సిద్దిపేట టౌన్: లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక కోటి లింగేశ్వరాలయంలో సోమవారం 150 మందికి ఉచితంగా డయాబెటీస్ పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో అన్నదానం చేశారు. కార్యక్రమంలో క్లబ్ నాయకుడు దొంతుల రాంచంద్ర, క్లబ్ ప్రతినిధులు ఈశ్వరయ్య, శేఖర్, రమేశ్, భగవాన్‌దాస్, జోజి, జేజే నాథ్ పాల్గొన్నారు.



అన్నదానం చేస్తున్న క్లబ్ సభ్యులు



'హరితహారం'లో ప్రభుత్వ లక్ష్యాన్ని పూర్తిచేయాలి

- మొక్కలను నాటడంలో వేగాన్ని పెంచుతాం
- ఎంపీడీవో శ్రీనివాస్ సూచన
- తంగళ్లపల్లిలో 6 వేల మొక్కల పెంపకం
- పరిశీలించిన ఎంపీడీవో, ఏపీవో, ఎంఈవో



తంగళ్లపల్లిలో నాటుతున్న నీలగిరి మొక్కలను పరిశీలిస్తున్న ఎంపీడీవో శ్రీనివాస్, ఎంఈవో సత్యనారాయణరెడ్డి

కోహెడ: హరితహారం కార్యక్రమంలో ప్రభుత్వ లక్ష్యాన్ని పూర్తి చేయాలని ఎంపీడీవో శ్రీనివాస్ అన్నారు. మండలంలోని తంగళ్లపల్లి గ్రామంలో ఈజీఎస్ ఆధ్వర్యంలో ఆరు వేల నీలగిరి మొక్కలను నాటే కార్యక్రమాన్ని ఎంపీడీవో శ్రీనివాస్, ఏపీవో శిరీష, ఎంఈవో సత్యనారాయణరెడ్డిలు సోమవారం పరిశీలించారు. గ్రామానికి చెందిన వెల్ది కనకయ్య, రవీందర్, శ్రీనివాస్ అనే రైతులకు చెందిన 6 ఎకరాల వ్యవసాయ భూమిలో ఎకరానికి వెయ్యి మొక్కల చొప్పున 6 వేల మొక్కలను ఉపాధి కూలీలచే నాటించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా మొక్కలు నాటే కార్యక్రమం కోహెడ మండలంలో కొనసాగుతుందన్నారు. హరితహారంలో భాగంగా మొక్కలను నాటే కార్యక్రమాన్ని వేగవంతం చేస్తామని, నాటిన మొక్కలను సంరక్షించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఎంపీడీవో వెంట ఫీల్డ్ అసిస్టెంట్ యాటెల్లి సంతోష్ తదితరులున్నారు.

కాచాపూర్‌లో

మండలంలోని కాచాపూర్‌లో విశ్వంభర ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఆ సంస్థ అధ్యక్షుడు లింగంపల్లి మధు, జగ్గారావు, రమ, కోటేశ్వరాచారి, గూళ్ల రమేష్, సత్యనారాయణ, సవిత, ఐశ్వర్య, విజయ తదితరులున్నారు.

ఇన్‌చార్జి తహసీల్దార్‌గా డీటీకి బాధ్యతలు



శైలజ

మద్దూరు: మండల తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న శైలజ ఇన్‌చార్జి తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ వెంకట్రామారెడ్డి ఆమెకు ఇన్‌చార్జి బాధ్యతలను అప్పగిస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. శైలజ మాట్లాడుతూ మండల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అనంతరం సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించేలా చూస్తామన్నారు.

జాతీయ స్థాయి కరాటే విజేతలకు నగర పంచాయతీ చైర్మన్ అభినందనలు



విద్యార్థిని అభినందిస్తున్న చంద్రయ్య

హుస్నాబాద్ టౌన్: హైదరాబాద్‌లోని ఇండోర్ స్టేడియమ్‌లో జరిగిన జాతీయ స్థాయి కరాటే టోర్నమెంట్‌లో పతకాలను సాధించిన హుస్నాబాద్‌లోని సీవీ రామన్ ఇంగ్లిష్ మీడియం స్కూల్ విద్యార్థులను సోమవారం హుస్నాబాద్ నగర పంచాయతీ చైర్మన్ సుద్దాల చంద్రయ్య, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వంగ వెంకట్రాంరెడ్డి అభినందించారు. జపాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా తెలంగాణ షోటోకాన్ కరాటే 33వ నేషనల్ కరాటే ఛాంపియన్‌షిప్ 2017 నిర్వహించిన ఈ పోటీల్లో విద్యార్థులు ఎస్. అశ్వత్‌తేజ, సీహెచ్ యశ్వంత్‌లు వెండి పతకాలను సాధించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కాయిత నారాయణరెడ్డి, కరాటే మాస్టర్ బొల్లి అయిలయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బంగారు పతకాన్ని సాధించిన విద్యార్థికి..

హుస్నాబాద్‌లోని మోడల్ స్కూల్‌కు చెందిన విద్యార్థి పీ.వివేకానంద్ జాతీయ స్థాయి కరాటే పోటీల్లో అత్యంత ప్రతిభ చూపి, బంగారు పతకాన్ని సాధించాడు. ఈ విద్యార్థిని పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి, కరాటే మాస్టర్ బొల్లి అయిలయ్య అభినందించారు.

మహిళా వైద్యాధికారి డిప్యూటేషన్‌ను రద్దుచేయాలి

- సర్పంచ్ పుట్ట రజిత డిమాండ్

మద్దూరు: మండలంలోని లద్నూరు పీహెచ్‌సీలో పనిచేస్తున్న మహిళా వైద్యాధికారిని డిప్యూటేషన్‌పై కొమురవెల్లి పీహెచ్‌సీకి పంపడాన్ని రద్దు చేయాలని లద్నూరు సర్పంచ్ పుట్ట రజితవెంకట్‌రమణారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం పీహెచ్‌సీని సందర్శించిన ఆమె అక్కడ మహిళల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం పీహెచ్‌సీలను కార్పొరేట్ స్థాయిలో పునరుద్ధరించిన నేపథ్యంలో ఈ పీహెచ్‌సీ పరిధిలోని 10 గ్రామాల ప్రజలు వైద్యంకోసం వస్తున్నారన్నారు. అయితే.. ఇక్కడున్న మహిళా వైద్యాధికారిని కొమురల్లికి డిప్యూటేషన్‌పై పంపించారన్నారు. గతంలో డీఎం అండ్ హెచ్‌వో పీహెచ్‌సీని సందర్శించినపుడు, పలుమార్లు నిర్వహించిన సమావేశాల్లో మహిళా వైద్యాధికారి డిప్యూటేషన్ రద్దు చేయాలని కోరామని, ఇటీవల జిల్లా కలెక్టర్ దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు రజిత పేర్కొన్నారు. మహిళా వైద్యాధికారి డిప్యూటేషన్ రద్దుచేసి ఈ ప్రాంత ప్రజలకు వైద్యసేవలు అందేలా చూడాలని ప్రభుత్వాన్ని ఆమె కోరారు.

పెన్షన్ భిక్ష కాదు.. ఉద్యోగి హక్కు

కోహెడ: సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని, పెన్షన్ భిక్ష కాదు.. ఉద్యోగి హక్కు అంటూ డీటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో కోహెడ హైస్కూల్లో వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. సెప్టెంబరు 1వ తేదీన ఉపాధ్యాయులందరు సామూహిక సెలవు పెట్టి ధర్నా, ర్యాలీ తదితర నిరసన కార్యక్రమాల్లో పాల్గొనాలని సంఘం నాయకులు కోరారు. వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించిన వారిలో సత్యనారాయణ, మార్క శ్రీనివాస్, ఇంద్రసేనారెడ్డి, ప్రసాద్, రాధ, సునీత, స్వప్న, అరుణ, రమ, లక్ష్మీనారాయణ తదితరులున్నారు.



కోహెడలో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న డీటీఎఫ్ ఉపాధ్యాయులు

'ప్రభుత్వ మెడికల్ కళాశాల ఏర్పాటుపై తీర్మానం చేయాలి'



ఎంపీపీ భూక్య మంగకు వినతిపత్రాన్నిస్తున్న యువజన కాంగ్రెస్ నాయకులు

హుస్నాబాద్: కరీంనగర్‌లో ప్రభుత్వ వైద్య కళాశాలను ఏర్పాటు చేసేందుకు మంగళవారం జరిగే కరీంనగర్ జిల్లా పరిషత్ సమావేశంలో తీర్మానం చేయాలని కోరుతూ సోమవారం హుస్నాబాద్ ఎంపీపీ భూక్య మంగకు యువజన కాంగ్రెస్ నాయకులు వినతిపత్రం సమర్పించారు. కరీంనగర్ జిల్లాలోని అన్ని మండలాల జడ్పీటీసీలు, ఎంపీపీలకు యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఈ వినతి పత్రాలు సమర్పిస్తున్నట్లు వారు తెలిపారు. సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు కరీంనగర్‌లో మెడికల్ కళాశాల ఏర్పాటు చేయాలని జడ్పీ సమావేశంలో తీర్మానించేలా ఒత్తిడి తేవాలని కోరినట్లు యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధానకార్యదర్శి అక్కు శ్రీనివాస్, వంగర మల్లేశం, వాల నవీన్‌రావు తెలిపారు.

మహా ధర్నాను విజయవంతం చేయాలి : డీటీఎఫ్

బెజ్జంకి: కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని నిరసిస్తూ సెప్టెంబరు 1న వీఎస్‌పీసీ ఆధ్వర్యంలో అన్ని జిల్లాల కలెక్టరేట్ల వద్ద నిర్వహించనున్న మహా ధర్నాను విజయవంతం చేయాలని డీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రఘుశంకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయ ఆవరణలో సోమవారం ఉపాధ్యాయులు పెన్షన్ విద్రోహ దినం వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. సెప్టెంబరు 1న సీపీఎస్ ఉద్యోగులతో పాటు ఓపీఎస్ ఉద్యోగులు కూడా సెలవు పెట్టి జిల్లా కలెక్టరేట్‌కు తరలిరావాలని కోరారు. ఫ్రెండ్లీ గవర్నమెంట్ అని చెప్పుకుంటున్న ప్రభుత్వం ఇప్పటికీ డీసీఆర్‌జీని ప్రకటించకపోవడం శోచనీయమన్నారు. వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించినవారిలో ఎంఈవో పావని, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హన్మండ్ల భాస్కర్, డీటీఎఫ్ మండల అధ్యక్షుడు బోనాల రాజేందర్, ప్రధాన కార్యదర్శి రఘు నందనచారి, నర్సయ్య, ఓదయ్య, యాదరవి, అయిలయ్య, వనిత, రేవతి, కరుణశ్రీ, శైలజ, రవీందర్‌రెడ్డి, ఎస్సీ, ఎస్టీ మండల అధ్యక్షులు చంద్రశేఖర్, శ్రీనివాస్ ఉన్నారు.



బెజ్జంకిలో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సీపీఎస్ ఉద్యోగులు

'ఎన్నికల హామీలను నెరవేర్చాలి'

హుస్నాబాద్: విపక్షాలపై గోబెల్స్ ప్రచారాన్ని కట్టిపెట్టి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీపీఎం జిల్లా నాయకుడు కె.కొంరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆయన హుస్నాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్మించే ప్రాజెక్టులను ఏ పార్టీ కూడా వ్యతిరేకించడం లేదని, భూ నిర్వాసితులకు తగిన పరిహారం ఇవ్వాలని ప్రతిపక్షాలు కోరుతున్నాయని ఆయన పేర్కొన్నారు.

'వ్యాధులు రాకుండా ప్రజలు జాగ్రత్తపడాలి'

ములుగు: గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో దిలిప్‌కుమార్ అన్నారు. మండలంలోని గ్రామాల్లో సోమవారం ఆయన పర్యటిస్తూ వర్షాలు కురుస్తున్నందున ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇళ్ల ముందు గంతల్లో వర్షపు నీరు నిల్వకుండా తగిన చర్యలు తీసుకున్నట్లయితే వ్యాధులను నిర్మూలించవచ్చన్నారు. ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో పర్యటించి నీళ్లు నిలిచిన చోట, మురుగు కాలువల వద్ద బ్లీచింగ్ పౌడర్‌ను చల్లించాలన్నారు. దీనిపై గ్రామాల్లో ఉన్న ప్రజలంతా అప్రమత్తంగా ఉండి వ్యాధులు రాకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో సురేందర్, రాజు తదితరులు ఉన్నారు.

పీఆర్టీయూ జిల్లా ఉపాధ్యక్షుడిగా సర్దార్

హుస్నాబాద్: పీఆర్టీయూ జిల్లా ఉపాధ్యక్షుడిగా హుస్నాబాద్ పట్టణానికి చెందిన ఎండీ సర్దార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పీఆర్టీయూ నాయకులు తెలిపారు. జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఎ.బాలకిషన్, పి.రాజమల్లు, కె.వెంకటేశ్వర్లు, పి.వంశీధర్‌లను ఎన్నుకున్నట్లు తెలిపారు.

ఎస్సీ కార్పొరేషన్ రుణం కోసం 31న ఇంటర్వ్యూలు

అక్కన్నపేట: హుస్నాబాద్, అక్కన్నపేట మండలాల్లో ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు సంబంధించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారికి ఈ నెల 31న ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో కొత్త అశోక్‌రెడ్డి తెలిపారు. దరఖాస్తుదారులు కులం, ఆదాయం, నివాసం ఒరిజినల్ సర్టిఫికెట్లు, ఆధారుకార్డుతో ఉదయం 10.30 గంటలకు హాజరుకావాలన్నారు.

'వంద శాతం మరుగుదొడ్లే లక్ష్యం'

అక్కన్నపేట: మండలంలోని జనగామ, అక్కన్నపేట గ్రామాల్లో వంద శాతం మరుగుదొడ్లను పూర్తి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు సర్పంచులు బొడ్డు ఈశ్వర్, జాగిరి వసంత అన్నారు. సోమవారం మండలంలోని జనగామ, అక్కన్నపేట గ్రామాల్లో వందశాతం మరుగుదొడ్లపై ఫీల్డ్ అసిస్టెంట్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశావర్కర్లు, మహిళా సంఘాలతో నిర్వహించిన అవగాహన సదస్సులో వారు మాట్లాడారు. నిర్మాణంలో ఉన్న మరుగుదొడ్లను పూర్తిచేయించాలని, నిర్మించుకోని వారికి అవగాహన కల్పించి నిర్మించుకునేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో కార్యదర్శి సరస్వతి తదితరులున్నారు.

ఎంఈవోకు సామూహిక సెలవు పత్రాల అందజేత

కోహెడ: సామాజిక భద్రతలేని సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోహెడ మండల ఉపాధ్యాయులు కోరారు. సోమవారం ఎస్టీయూ అధ్యక్షుడు గండా రాము ఆధ్వర్యంలో వారు సాముహిక సెలవు పెట్టి ఆ పత్రాలను ఎంఈవో సత్యనారాయణరెడ్డికి అందజేశారు. సెప్టెంబరు 1న సాముహిక సెలవు పెడుతున్నట్లు 40 మంది ఉపాధ్యాయులు సంతకాలతో కూడిన పత్రాన్ని ఆయనకు అందజేశారని రాము తెలిపారు. సాముహిక సెలవు పెడుతున్నట్లు ఎంఈవోకు సమాచార ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎస్ ఉద్యోగులు జైపాల్‌రెడ్డి, కిష్టారెడ్డి, రాజు, ఓదయ్య, సురేందర్, బాలు, మణెమ్మ తదితరులున్నారు.

ఆంధ్రజ్యోతి
9
గజ్వేల్
సిద్దిపేట ● మంగళవారం 29 ఆగస్టు 2017
గజ్వేల్ । జగదేవ్‌పూర్ । ములుగు । వర్గల్ । కొండపాక । మర్కుక్ । రాయపోల్

గజ్వేల్‌లో సినిమాలు

సంతోష్	పిడా
యాదగిరి	నేనే రాజు నేనే మంత్రి
తూప్రాన్	
వెంకటేశ్వర	జయ జానకి నాయక

బకాయి బిల్లులు చెల్లించండి

- సర్పంచులను నిలదీస్తున్న వాటర్ ట్యాంకర్ల యజమానులు
- గతేడాది వేసవిలో గ్రామాల్లో ట్యాంకర్లతో నీటి సరఫరా
- రూ.75లక్షల బకాయిలు చెల్లించని ప్రభుత్వం

ములుగు: గ్రామాల్లో వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు ప్రకటించిన ప్రభుత్వం కొంతమంది రైతుల బోరుబావులను తీసుకుని ఆయా గ్రామాల ప్రజలకు నీటిని సరఫరా చేశారు. అయితే.. రాను రాను భూగర్భజలాలు అడగంటిపోవడంతో నీటిని కొనుగోలు చేసే పరిస్థితులు ఉత్పన్నమవడంతో ములుగు మండలం పరిధిలోని 25 గ్రామ పంచాయతీలు, మధిర గ్రామాల్లో తాగునీటిని ట్యాంకర్ల ద్వారా ప్రజలకు సరఫరా చేసేందుకు సన్నాహాలు చేశారు. అందులో భాగంగా గ్రామ జనాభా ప్రాతిపదికన ఒకటి, రెండు ట్యాంకర్లను ఏర్పాటు చేయడానికి సర్పంచులకు బాధ్యతలు అప్పగించారు. దీంతో గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా నీటితో సహా ట్యాంకర్లను అద్దె ప్రాతిపదికన ఏర్పాటు చేశారు. దీంతో వేసవిలో నీటి సరఫరాకు మండల పరిధిలోని గ్రామాలకు కోటి 15లక్షల వ్యయమైంది. అందులో రూ.39లక్షల బిల్లులు మాత్రమే అధికారులు చెల్లించారు. మిగిలిన రూ.76 లక్షల బిల్లుల బకాయి విషయంలో ట్యాంకర్ల యజమానులకు, సర్పంచులకు మధ్య గొడవలు జరుగుతున్నాయి. బిల్లులు వచ్చిన వెంటనే చెల్లిస్తామని సర్పంచులు మొరపెట్టుకుంటున్నా ఏడాది నుంచి బిల్లులు రాకపోవడం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. అధికారులు చెప్పినమాట ప్రకారం సర్పంచులు నీటిని కొనుగోలు చేసి గ్రామాల్లో సరఫరా చేశారు. కానీ, బిల్లులు చెల్లించడంలో జాప్యం కారణంగా ట్యాంకర్ల యజమానులు తమను నిలదీస్తున్నారని పలువురు సర్పంచులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితులను 'గడ' అధికారి దృష్టికి తీసుకెళ్లినట్లు వారు తెలిపారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ చొరవ తీసుకుని గత సంవత్సరం నుంచి బకాయి ఉన్న నీటి ట్యాంకర్ల బిల్లులను చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని సర్పంచులు కోరుతున్నారు.


ట్యాంకర్‌తో ప్రజలకు తాగునీటి సరఫరా(ఫైల్)

బిల్లులు రాగానే చెల్లిస్తాం
- ఎంపీడీవో దిలీప్‌కుమార్



గత వేసవిలో ట్యాంకర్లతో తాగునీటిని సరఫరా చేసిన విషయం వాస్తవమే. రూ.75లక్షల బకాయిలు చెల్లించాల్సి ఉన్నది. నీటి ట్యాంకర్ల యజమానులు కార్యాలయానికి వచ్చి నిత్యం అడుగుతూనే ఉన్నారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. బిల్లులు రాగానే బకాయిలు చెల్లిస్తాం.

గణేశుడికి జీపీఎస్సీ చైర్మన్ ప్రత్యేక పూజలు


గడ్డితో గణేషుడిని తయారు చేసిన కిషన్‌ను సన్మానిస్తున్న భాస్కర్

గజ్వేల్: గజ్వేల్-ప్రజ్ఞాపూర్ నగర పంచాయతీ పరిధి 15వ వార్డులోని సంగుపల్లిలో ఏర్పాటు చేసిన గణేశుడి ప్రతిమ వద్ద జీపీఎస్సీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. గడ్డితో 22 అడుగుల విగ్రహాన్ని తయారుచేసిన గ్రామానికి చెందిన మహంకాళి కిషన్‌ను ఆయన సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారైన విగ్రహాన్ని కాకుండా గడ్డితో వినాయక విగ్రహాన్ని తయారు చేస్తూ మూడేళ్లుగా కిషన్ అందరినీ ఆకర్షిస్తున్నారన్నారు. భాస్కర్ వెంట నాయకులు బాల్‌చంద్రం, రామస్వామి, రేగొండ, రాములు, కనకయ్య, వెంకటేశ్ తదితరులున్నారు.

నాటిన మొక్కలను సంరక్షించాలి : ఎంపీపీ పద్మ


మహిళలకు మొక్కను అందజేస్తున్న ఎంపీపీ పద్మ

కొండపాక: నాటిన మొక్కలను సంరక్షించే బాధ్యత అందరూ తీసుకోవాలని ఎంపీపీ అనంతుల పద్మ తెలిపారు. కొండపాక మండలం దుద్దెడలో ఐకేపీ మహిళలకు మొక్కల పంపిణీ కార్యక్రమం సర్పంచ్ పెద్దకుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రతి ఇంటి వద్ద మొక్కలు నాటి, వాటిని పరిరక్షించాలని సూచించారు. మొక్కల పెంపకాన్ని ప్రతిఒక్కరూ నిత్య జీవితంలో బాధ్యతగా తీసుకోవాలన్నారు. 108 గ్రూపు మహిళలకు ఇంటికి నాలుగు మొక్కల చొప్పున పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు బాకీ భూమవ్వ, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

గజ్వేల్‌లో టీడీపీ సంబరాలు


బాణాసంచా కాల్చి, మిఠాయి తినిపించుకుంటున్న టీడీపీ నాయకులు

గజ్వేల్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కర్నూలు జిల్లా నంద్యాలలో జరిగిన ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధించడంతో గజ్వేల్‌లో ఆ పార్టీ నాయకులు సంబరాలు చేసుకున్నారు. గజ్వేల్‌లోని ఇందిరాపార్కు చౌరస్తాలో సోమవారం వారు బాణాసంచా కాల్చి, ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా టీడీపీ పట్టణాధ్యక్షుడు సయ్యద్ మథీన్, కౌన్సిలర్ ఆర్కే శ్రీనివాస్ మాట్లాడుతూ ఆంధ్రాలో తెలుగుదేశం పార్టీపై, సీఎం చంద్రబాబుపై ప్రతిపక్ష నాయకుడు జగన్ ఎన్ని ఆరోపణలు చేసినా ప్రజలు మాత్రం అభివృద్ధికే పట్టం కట్టారన్నారు. 2019 ఎన్నికల్లో రెండు తెలుగు రాష్ట్రాల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. మథీన్ వెంట టీఎన్ఎస్ఎఫ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు భూమయ్య, టీడీపీ నాయకులు సూరం నాగులు, పరచూరి రాజు, షరీపుద్దీన్, పేపర్ శ్రీనివాస్, స్వామి, తుమ్మ శ్రీనివాస్, వెంకటేశ్‌యాదవ్, భానుప్రసాద్, అక్బర్ తదితరులున్నారు.

వేద పాఠశాలలో నేడు 'స్పోర్ట్స్ డే'

కొండపాక: మండల కేంద్రంలోని వేద పాఠశాలలో మంగళవారం స్పోర్ట్స్ డేను నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ జోసెఫ్ కిరణ్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు, వారి తల్లితండ్రులకు పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు, పిల్లలకు బ్యాడ్జీలు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎంఈవో శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ పద్మ హాజరవుతారని జోసెఫ్ పేర్కొన్నారు.

చదువులో సీనియర్లను ఆదర్శంగా తీసుకోవాలి

- జీపీఎస్సీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్
- ఎస్వీ డిగ్రీ కళాశాల ఫ్రెషర్స్ పార్టీ



ఫ్రెషర్స్ పార్టీలో మాట్లాడుతున్న జీపీఎస్సీ చైర్మన్ భాస్కర్

గజ్వేల్: చదువు విషయంలో సీనియర్ విద్యార్థులను ఆదర్శంగా తీసుకుని జూనియర్లు ఎదగాలని జీపీఎస్సీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ అన్నారు. గజ్వేల్ పట్టణంలోని సత్య వంకన్ హాల్‌లో ఎస్వీ డిగ్రీ కళాశాల నిర్వహించిన ఫ్రెషర్స్ పార్టీకి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. చదువు విషయంలో కళాశాలలోని సీనియర్ విద్యార్థులను జూనియర్లు ఆదర్శంగా తీసుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలన్నారు. సీనియర్లు కూడా జూనియర్లకు ఆదర్శంగా ఉంటూ మార్గదర్శనం చేయాలని కోరారు. చైర్మన్ భాస్కర్ వెంట జీపీఎస్సీ వైస్ చైర్‌పర్సన్ దుంబాల అరుణా భూపాల్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ నీల రమేశ్, కరస్పాండెంట్ రాజేందర్‌రెడ్డి, డి. రమేశ్, తిరుపతిరెడ్డి, అధ్యాపకులు హేమలత, స్వామి, రాజు, తహసీన్ తదితరులున్నారు.

మహిళలు ఆత్మస్థైర్యంతో ముందుకెళ్లాలి

- డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు

గజ్వేల్: మహిళలు ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్లాలని గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వేంపాటి వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉమెన్ ఈక్వాలిటీ డే సందర్భంగా 'స్వీయ రక్షణ' అనే అంశంపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. భవిష్యత్తులో మహిళలు స్వీయరక్షణపై సర్టిఫికెట్ కోర్సును నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ ప్రతినిధులు రుద్రమదేవి, రవి, లక్ష్మీలు పీటీమ్స్, వ్యక్తిగత రక్షణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి మహిళా సాధికారత అధికారి కరుణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి శ్రావణి, అధ్యాపకులు పద్మజ, శోభారాణి, వరలక్ష్మి, కరుణ, యమున, రఫియా, సుల్తానా, శారద తదితరులు హాజరయ్యారు.

భక్తి శ్రద్ధలతో వినాయక విగ్రహ నిమజ్జనోత్సవం

కొండపాక: మండలంలోని దుద్దెడ టోల్‌గేట్ ఉద్యోగులు నెలకొల్పిన వినాయకుడి విగ్రహానికి సోమవారం భక్తిశ్రద్ధలతో నిమజ్జనోత్సవం జరిగింది. టోల్‌గేట్ ఉద్యోగులు, సిబ్బంది కలిసి నృత్యాలు చేస్తూ దుద్దెడ నల్ల చెరువులో ఆ విగ్రహాన్ని నిమజ్జనం చేశారు. ఉత్సవంలో భక్తులకు పులిహోర పంపిణీ చేశారు. రాజీవ్ రహదారిపై నిత్యం ప్రయాణించే వారంతా క్షేమంగా ఇంటికి చేరుకోవాలని వినాయకుడిని ప్రార్థించినట్లు టోల్‌గేట్ మేనేజర్ క్రాంతికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు సంతోష్, శ్రీనివాస్, భాస్కర్, రమేశ్ పాల్గొన్నారు.


నిమజ్జనోత్సవాన్ని నిర్వహిస్తున్న ఉద్యోగులు

'ప్రజాభిప్రాయ సేకరణపై ప్రభుత్వ వైఖరి ఆక్షేపణీయం'

- గజ్వేల్ కాంగ్రెస్ నాయకులు

గజ్వేల్: ప్రజాభిప్రాయ సేకరణపై ప్రభుత్వ వైఖరి ఆక్షేపణీయమని గజ్వేల్ కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. గజ్వేల్‌లోని ఆర్అండ్‌బీ అతిథిగృహంలో సోమవారం యూత్ కాంగ్రెస్ రాష్ట్రప్రధాన కార్యదర్శి సర్దార్ ఖాన్, కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి రామరాజు పంతులు మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై కేంద్ర పర్యావరణ శాఖ నిర్వహిస్తున్న ప్రజాభిప్రాయ సేకరణను తెలంగాణ ప్రభుత్వం అపహాస్యం చేసిందన్నారు. ప్రజాభిప్రాయ సేకరణలో ప్రజలు, రైతులను కాకుండా టీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో నింపి, అసలైన బాధితులను అక్రమంగా అరెస్ట్ చేయడం దారుణమన్నారు. ప్రాజెక్టులకు సంబంధించిన ఎన్ఓసీ, డీపీఆర్‌లు లేకుండా పర్యావరణ అనుమతి లేకుండా భూసేకరణ చేయడం, పిదప పర్యావరణం గురించి ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించడం హేయమన్నారు. భూ బాధితులను భయభ్రాంతులకు గురిచేస్తూ వారి నోరు మూయించేందుకు అక్రమ అరెస్టులు చేయించడం సబబుకాదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నర్సింహాచారి, గాలెంక నర్సింలు, గుంటుక శ్రీనివాస్, అజ్జర్, సుదర్శన్, బాల్‌నర్సయ్య, శివకుమార్, దుర్గిరాజు ఉన్నారు.

పీఆర్టీయూ జిల్లా ఉపాధ్యక్షుడిగా దేవగనికి శ్రీనివాస్


శ్రీనివాస్‌ను సన్మానించిన మండల పీఆర్టీయూ సభ్యులు

వర్గల్: పీఆర్టీయూ జిల్లా ఉపాధ్యక్షుడిగా దేవగనికి శ్రీనివాస్ ఎన్నికపై సోమవారం వర్గల్ మండల పీఆర్టీయూ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. మండలంలోని జబ్బాపూర్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్‌ను జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నుకోవడంపై మండల అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి నర్సింహారెడ్డి, ఇతర సభ్యులు తదితరులు జిల్లా అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి, ప్రధాన కార్యదర్శి నరేందర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. శ్రీనివాస్‌ను మండల సభ్యులు ఘనంగా సన్మానించారు.

ఆ పల్లెలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ అభివృద్ధిలో ఆదర్శంగా నిలుస్తున్నాయి. వందశాతం ఇంకుడుగుంతలు, మరుగుదొడ్లు నిర్మించి స్వచ్ఛ గ్రామాలుగా నిలిచాయి. ఒకటి సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గంలోని సలాఖ్‌పూర్ కాగా, మరొకటి సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలోని ఉసిరికపల్లి.

ఆదర్శ పల్లెలు

అభివృద్ధిలో దూసుకుపోతున్న గ్రామాలు ● ప్రభుత్వ పథకాల సద్వినియోగంలో ముందు
వందశాతం ఇంకుడుగుంతలు, మరుగుదొడ్లు ● హరితహారంలో మొక్కల సంరక్షణ



సలాఖ్‌పూర్ రోడ్డు

స్వచ్ఛ సలాఖ్‌పూర్

మద్దూరు : ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం అందిస్తున్న పలు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ మద్దూరు మండలంలోని సలాఖ్‌పూర్ గ్రామం అన్నింటా ఆదర్శంగా నిలుస్తోంది. సిద్దిపేట జిల్లా పంచాయతీ అధికారి సురేష్‌బాబు సూచనలతో గ్రామస్థుల సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న సర్పంచ్ కామిడి రజిత ప్రదీప్‌రెడ్డి పలువురి ప్రశంసలు అందుకుంటున్నారు.మద్దూరు మండలంలోని సలాఖ్‌పూర్ గ్రామంలో 3,500 జనాభాతో 10 వార్డుల్లో 2500 ఓటర్లు ఉన్నారు. 300 ఇళ్లున్నాయి. 200 పైగా చిన్నసన్నకారు రైతులున్నారు.

అందరూ కలిసికట్టుగా

ప్రభుత్వం వంద శాతం ఇంటిపన్నులు వసూళ్లు చేసిన గ్రామపంచాయతీలకు ప్రోత్సాహక బహుమతి కింద గ్రామాభివృద్ధికి రూ.3 లక్షలు అందిస్తామని జారీ చేసిన ఆదేశాలను స్ఫూర్తిగా తీసుకున్న సర్పంచ్ ఇంటింటికీ అవగాహన కల్పించి గ్రామస్థులను చైతన్యం చేశారు. మండలంలోని అన్ని గ్రామాలకంటే ముందుగా వంద శాతం పన్నులు వసూళ్లు చేసి డీపీవో సురేష్‌బాబుతో ప్రశంసలు అందుకున్నారు. ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాన్ని అందిపుచ్చుకున్నారు. రోజురోజుకూ పడిపోతున్న భూగర్భజలాల సంరక్షణకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇంకుడుగుంతల బృహత్తర కార్యక్రమాన్ని పట్టుదలతో చేపట్టారు. వృథా నీటిని అరికట్టేందుకు ఇంటింటికీ ఇంకుడు గుంతలను నిర్మించారు. వందశాతం పూర్తి చేసి శభాష్ అనిపించుకున్నారు. దీంతో పాటు ఆరుబయట మలమూత్రాదులతో పరిసరాలు అపరిశుభ్రంగా మారకుండా ఉండేందుకు ప్రభుత్వం వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలకు ఇస్తున్న ప్రోత్సాహంతో సంపూర్ణ పారిశుధ్యాన్ని సాధించేందుకు నడుంబిగించారు. సొంతంగా సిమెంట్ ఇటుకలను తయారు చేసి పనుల్ని వేగవంతంగా పూర్తి చేసేందుకు గ్రామస్తులు కృషి చేశారు. 263 మరుగుదొడ్ల నిర్మాణాలను పూర్తిచేయించారు. గ్రామస్థుల సహకారంతో బహిరంగ మలమల మూత్ర విసర్జన చేస్తే 500 జరిమానాతో పాటు ప్రభుత్వ పథకాలు నిలుపుదల చేస్తామని హెచ్చరించి సంపూర్ణ పారిశుధ్య గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన హరితహారం కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామానికి వచ్చే రహదారికి ఇరువైపులా నాటిన 1,250 మొక్కలను సంరక్షించుకోవడంతో పాటు గ్రామంలో, ప్రభుత్వ పాఠశాల, కార్యాలయాల్లో 25 వేల మొక్కలను నాటి సంరక్షణకు చర్యలు తీసుకున్నారు.

చిన్నసన్నకారు రైతుల పశువుల సంరక్షణకు ప్రభుత్వం అందిస్తున్న పాకల(వసతి)నిర్మాణాలను రైతుల దరిచేర్చేందుకు దృష్టిసారించి 20 పశువుల షెడ్లు, 30 గొర్రమేకల షెడ్ల మంజూరుకు అధికారులకు ధరఖాస్తు చేయించి షెడ్ల నిర్మాణాలకు శ్రీకారం చుట్టి పనుల్ని వేగవంతంగా పూర్తిచేయిస్తున్నారు. గ్రామాభివృద్ధికి కోసం నిరంతరం శ్రమిస్తున్న సర్పంచ్‌ను సహకరిస్తున్న గ్రామస్థులను అధికారులు అభినందిస్తున్నారు.

గ్రామస్థుల సహకారంతోనే గ్రామాభివృద్ధి



బంగారు తెలంగాణ కోసం పాటు పడుతున్న ప్రభుత్వం ప్రజాసంక్షేమం కోసం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తున్నాం. అధికారుల ప్రోత్సాహంతో ముందుకెళుతున్నాం. ఇంటింటికీ ఇంకుడుగుంతల నిర్మాణం, వందశాతం పన్నుల వసూళ్ళ, సంపూర్ణ పారిశుధ్యంలో భాగంగా మరుగుదొడ్డి నిర్మాణాలు, భవిష్యత్తు తరాల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన హరితహారాన్ని, రైతుల పశువుల సంరక్షణకు అందిస్తున్న షెడ్ల నిర్మాణాలను గ్రామస్థుల, అధికారుల సహకారంతో సద్వినియోగం చేసుకుంటున్నాం. ప్రభుత్వం గ్రామాభివృద్ధికి అందిస్తున్న ప్రోత్సాహక బహుమతులను అందిపుచ్చుకుని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నిలవాలనే లక్ష్యంతో ముందుకెళుతున్నాం.

-కామిడి రజిత,
సలాఖ్‌పూర్ సర్పంచ్







సలాఖ్‌పూర్ ప్రధాన రోడ్డులో నాటిన చెట్లకు ఏర్పాటు చేసిన ట్రీగార్డులు, గ్రామంలో నిర్మించిన మరుగుదొడ్లు, గ్రామ పంచాయతీ కార్యాలయం

ఉత్తమ పల్లె ఉసిరికపల్లి

మనూరు: నూతనంగా ఏర్పడిన పంచాయతీ గ్రామస్థులంతా చేయిచేయి కలిపి కృషి చేయడంతో అభివృద్ధి పథంలో దూసుకెళ్తోంది. ఇతర పంచాయతీలకు ఆదర్శంగా నిలుస్తుంది. సంగారెడ్డి జిల్లా మనూరు మండలం ఉసిరికపల్లి గత పంచాయతీ ఎన్నికలో నూతనంగా ఏర్పడింది. గ్రామంలో 137 కుటుంబాలకు 1300 జనాభా ఉంది. గతంలో ఈ గ్రామం రాయిపల్లి పంచాయతీకి అనుబంధంగా ఉండేది. ఈ పల్లె మంజీర నదిలో ముంపునకు గురికావడంతో పునరావాసం కింద గ్రామాన్ని నూతనంగా నిర్మించారు. గతంలో ఈ గ్రామం అరకొర సౌకర్యాలతో ఉన్నప్పటికీ ప్రస్తుతం సర్పంచ్ ఎస్.వీరమణి నాగేశ్వర్‌రావు ప్రత్యేక శ్రద్ధ వహించి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నారు. అభివృద్ధే ధ్యేయంగా గ్రామస్థులను మమేకం చేశారు. ముందుగా గ్రామ సభలు నిర్వహించి ప్రతి ఇంటికీ వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకునేలా అవగాహన కల్పించారు. వందశాతం మరుగుదొడ్లను నిర్మించారు. అదే విధంగా ప్రతి ఇంటికీ ఇంకుడు గుంతలు సైతం నిర్మించారు. హరితహారంలో భాగంగా ప్రతి వీధిలో రోడ్డుకు ఇరువైపులా మొక్కలను నాటారు. వీటిని సంరక్షించుకోవడానికి పంచాయతీ నిధుల ద్వారా ప్రతి మొక్కకు ట్రీగార్డ్‌ను ఏర్పాటు చేశారు. వీధుల్లో ఎల్ఈడీ బల్పులు వెలగడంలో రాత్రి సమయంలో పట్టణ ప్రాంతంల అందంగా కనిపిస్తుంది. స్వచ్ఛ భారత్ ద్వారా ప్రభుత్వం చెత్తను తొలగించడానికి రిక్షాను అందజేశారు. పారిశుధ్య కార్మికుడిని నియమించి గ్రామంలో చెత్త తొలగిస్తున్నారు. తాగునీటి సమస్య పరిష్కారం కోసం ప్రతి వీధిలో మినీవాటర్ ట్యాంక్ నిర్మించారు.



వాటర్ ట్యాంక్



మనూరు మండలంలోని ఉసిరికపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో నాటిన మొక్కలకు ఏర్పాటు చేసిన ట్రీగార్డు





గ్రామంలోని చెత్తను తొలగిస్తున్న పారిశుధ్య కార్మికుడు, నిర్మించిన మరుగుదొడ్డి

అందరి సహకారంతో అభివృద్ధికి కృషి



గ్రామంలో అందరి సహకారంతో చేయి చేయి కలిపి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నాను. చిన్న పంచాయతీకి వస్తున్న కొద్దిపాటి నిధులతోనే సమస్యలను పరిష్కారం చేస్తున్నాం. ప్రభుత్వం స్పందించి ప్రత్యేక నిధులు కేటాయిస్తే గ్రామంలో సీసీ రోడ్లు నిర్మిస్తాం.

- ఎస్.వీరమణి నాగేశ్వర్‌రావు,
సర్పంచ్ ఉసిరకపల్లి

వందశాతం మరుగుదొడ్ల నిర్మాణం

గ్రామస్థుల సహకారంతో ప్రతి ఇంటికీ వ్యక్తిగత మరుగుదొడ్డి, ఇంకుడుగుంతను నిర్మించాం. గ్రామంలో నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించుకోవడానికి ట్రీగార్డ్స్‌ను ఏర్పాటు చేశాం. మొక్కలు ఏపుగా పెరుగుతున్నాయి. ఉసిరికపల్లి ఆదర్శంగా గ్రామంగా ఎంపిక దశలో ఉంది.

- రాజశేఖర్‌రెడ్డి,
పంచాయతీ కార్యదర్శి



మరువకుమా మాతృభాష

నేడు తెలుగు భాషా దినోత్సవం

● తేట తెలుగుకు ప్రాచీన హోదా

● తెలుగు భాషను కాపాడాలి : పలువురు రచయితలు



గిడుగు రామమూర్తి

హుస్నాబాద్ : ఆణిముత్యాల్లాంటి గుండ్రని అక్షరాలు కలిగిన విశిష్టమైన భాష తెలుగు. దేశ బాషలందు తెలుగు లెస్స అని శ్రీకృష్ణదేవరాయలు తెలుగు భాషను కీర్తించారు. ప్రాచీన కవితల నుంచి ఆధునిక పోకడల వరకు అలరారు తున్న భాష తెలుగు. తేనెల తేటల తీయని తెలుగు భాషగా, గొప్ప సాహిత్యానికి ఆయువు పట్టుగా తెలుగు ప్రముఖ స్థానాన్ని పొందింది. మాతృ భాషలో ఉండే మాధు ర్యాన్ని అవగాహన చేసుకొని పరదేశీయులు సైతం తెలుగు భాషను ఎంతగానో అభిమానించారు. తెలుగు అక్షరాలు, పదాల్లో ఉన్న మాధుర్యం మరే ఏ ఇతర భాషల్లో కనిపిం చదు. ఏ భాష వారైనా తెలుగును సులువుగా నేర్చు కునే విధంగా ఉంటుంది. భారతీయ భాషలన్నింటికీ చరిత్ర ఉంది. 2008 అక్టోబర్‌లో తెలుగుకు ప్రాచీన హోదా ఏర్పడింది. తెలుగు భాషలో గ్రాంధికానికి స్వస్తి చెప్పి వ్యవహారికానికి నాంది పలికిన ప్రసిద్ధ భాషాశాస్త్రవేత్త గిడుగు రామమూర్తి పంతులు జయంతి ఆగస్టు 29 సంద ర్భంగా తెలుగు భాష దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నాం. నేడు ఇంగ్లిష్ మోజులో పడి తెలుగు భాషా గౌరవాన్ని తగ్గి స్తున్నారు. మాతృభాషలో విద్యాబోధన నిర్వహించాలని కమిషన్లు సిఫారసు చేసినా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు. ప్రైవేటు ఇంగ్లిష్ మీడియం స్కూల్స్‌తో పోటిపడి ప్రభుత్వ పాఠశాలలు సైతం ఇంగ్లిష్ మాధ్యమంలో తరగ తులను బోధిస్తున్నాయి. ఇదే విధానం కొనసాగితే రానున్న కాలంలో మాతృభాషా కాస్త మృతభాషగా మారే ప్రమాద ముందని సాహితీవేత్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెలుగుతో పాటు తెలంగాణ మాండలికాలను, యాస భాష లను రక్షించుకోవాలని మాతృ భాష దినోత్సవం సందర్భంగా పలువురు రచయితలు అభిప్రాయం వ్యక్తంచేశారు.

అధికార భాషా సంఘం బాధ్యతను విస్మరించింది



తెలుగు భాష రక్షణలో అధికార భాష సంఘం బాధ్యతలను విస్మరించింది. మాతృ భాషలోనే విద్యాబోధన చేయాలని అనేక కమిషన్లు సిఫారసు చేసినా ప్రభుత్వాలు ప ట్టించుకోలేదు. ప్రైవేట్ ఇంగ్లిష్ మీడియం పాఠశాలతో పోటీ పడి ప్రభుత్వ బడుల్లోనూ ఇంగ్లిష్ మాధ్యమాలు తీసుకరావడం వల్ల ఇప్పటి తరానికి తెలుగు భాషను దూరం అవుతుంది. భాషా శాస్త్రవే త్తలు చెప్పిన ప్రకారం 40 శాతం మంది ఈ భాషకు దూరమైతే భవిష్యత్తులో తెలుగు భాష మృత భాష అవుతుంది. ప్రభుత్వ శాఖల్లో ఉత్తర్వులన్నీ తెలుగులోనే వచ్చే విధంగా సర్కారు కృషి చేయాలి.

- వి.మల్లేశం, తెలంగాణ సాహితి సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు

తెలుగు భాషను తప్పని సరిచేయాలి



తెలుగు భాష పరిస్థితి రోజురోజుకి దారుణంగా మారుతోంది. ఆంగ్ల భాష పట్ల మమకారం ఉన్నా అందులో ప్రావీణ్యం సంపాదించుకుని తెలుగుపై దృష్టి సారించాలి. మాతృభాషను మాత్రం మరువకూడదు. తమిళనాడు ప్రభుత్వం ఆ రాష్ట్ర భాషను ప్రాథమిక స్థాయి నుంచి తప్పని సరి చేసింది. వారికుండే మాత్ర భాష అభిమానం మన పాలకుల్లో కొంత ఉన్నా నేడు ఈ పరిస్థితి దాపురించేది కాదు. మన రాష్ట్రంలో కూడ ప్రాథమిక స్థాయి నుంచి తెలుగు భాష బోధనను ప్రభుత్వం తప్పని సరిచేయాలి.

- శ్రీదాస్యం లక్ష్మయ్య,
ఉదయ సాహితీ అధ్యక్షుడు, హుస్నాబాద్

ప్రపంచీకరణతో కనుమరుగు



భావ వ్యక్తీకరణకు భాష ఒక సాధనం. నేడు ప్రపంచీకరణతో స్థానిక భాషలన్నీ కాలగర్భంలో కలిసిపోతున్నాయి. తెలుగు సంస్కృతి, సంప్ర దాయాలు, కళలు, జీవన విధానాన్ని వ్యక్తీకరించుటకు మాతృభాష మహో న్నతమైన పాత్ర పోషిస్తుంది. మాతృభాషను రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది.

- పొన్నాల బాలయ్య,
తెలంగాణ రచయితల సంఘం
సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు

మాతృభాష పునాదులపై సంస్కృతి నిర్మాణం




మాతృభాష పునా దులపై సంస్కృతి, సంప్రదాయ, నైతిక విలువలు నిర్మించబ డుతాయి. జాతికి పట్టు గొమ్మ మాతృ భాష. పరభాష నేర్చుకోవడానికి మాతృభాషనే పునాది. తెలుగు భాషను కాపాడుకోవాలి. రానున్న తరాలకు రాచబాట వేయాలి.

- నాదమునుల రామారావు,
తెలుగు వెలుగు వ్యవస్థాపక అధ్యక్షుడు

విద్యార్థులకు వరం

విద్యాలక్ష్మి పథకం

ఉన్నతవిద్యకు కేంద్ర ప్రభుత్వం చేయూత ● రుణాలు అందించేందుకు ప్రత్యేక పోర్టల్



విద్యాలక్ష్మి వెబ్‌సైట్

అక్కన్నపేట: నిరుపేద ప్రతిభావంతులు ఉన్నత విద్య ఆకాంక్షను నెరవేర్చుకోవడానికి కేంద్ర ప్రభుత్వం సహాయం అందజేసుందుకు ప్రత్యేక పథకాన్ని తీసుకొచ్చింది. కేంద్ర మంత్రి ఆరుణ్‌జైట్లీ 2015-16 కేంద్ర వార్షిక బడ్జెట్‌లో విద్యా లక్ష్మి పథకం ప్రవేశపెట్టారు. గత ఏడాది ఆగస్టు 15న ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ పథకం కింద లబ్ధి పొందాలంటే ఉండాల్సిన అర్హతలు, విధి విధానాలు ఇలా ఉన్నాయి.



ఆన్‌లైన్‌లో దరఖాస్తులు

బ్యాంకు రుణాలను పొందాలనుకునే వారు హెచ్‌టీటీపి. డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.విద్యాలక్ష్మిడాట్‌కమ్.ఇన్ అనే ప్రత్యేక వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. ఈ వెబ్‌సైట్ మొదటి పేజీలో రిజిస్టర్ బాక్సును క్లిక్ చేయాలి. ఆ వెంటనే మరో బాక్సు వస్తుంది. అందులో అడిగిన పేరు, ఇతర వివరాలను నమోదు చేయాలి. దారి ఆధారంగా మరో బాక్సు తెరువాలి. అందులో ఫిపల్ సింగల్ ఫామ్ అని ఉంటుంది. దాన్ని క్లిక్ చేసి అడిగిన వివరాలను నమోదు చేయాలి. ఆ తరువాత మూడో బాక్సును తెరిచి అప్లైమల్టీపుల్ బాక్సును క్లిక్ చేయాలి. ఏ బ్యాంకు ద్వారా రుణం పొందాలనుకుంటున్నారో సంబంధిత బ్యాంకు దర ఖాస్తు పూర్తి చేసుకుని ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలి. తరు వాత దరఖాస్తు ఏ స్థితిలో ఉంది, రుణం ఎప్పుడు వస్తుంది, ఏ మేరకు ఇస్తారు అనే వివరాలను ఎప్పటికప్పుడు ఈ వెబ్‌సైట్‌లోనే పాస్‌వర్డు ఆధారంగా తెలుసుకునే వీలు ఉంటుంది. కెనరా, యూనియన్, ఆంధ్రా, ఐడీబీఐ, యూబీఐ, పంజాబ్ నేషనల్, బీవోబీ, హెచ్‌డీఎఫ్‌సీ తదిరత బ్యాంకు లున్నాయి.

ఆర్థిక మంత్రిత్వ శాఖ పర్యవేక్షణలో

విద్యారుణాలు అందించే ఈ ప్రత్యేక పోర్టల్ కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నడుస్తోంది. ఉన్నత విద్య మానవవనరుల అభివృద్ధి శాఖలు, భారతీయ బ్యాంకుల సంఘం (ఐబీఎ) సంయుక్త భాగస్వామ్యంతో పర్యవేక్షి స్తారు. రూ.4.5 లక్షల ఆధాయం ఉన్న కుటుంబ దేశీయ విద్యారుణం తీసుకుంటే ప్రభుత్వమే భరిస్తుంది. రూ.7.5 లక్షల వరకు పదిశాతం, ఆపైన దాటితే 10.75శాతం వడ్డీ విధిస్తారు. దేశీయ విద్యకు రూ.10 లక్షల వరకు ఇస్తారు. రూ.4లక్షల వరకు ఏవిధమైన సెక్యూరిటీ లేకుండా రుణం మంజూరు చేస్తారు. ఆ మొత్తం దాటితే రూ.7.50 లక్షల వ రకు మూడో వ్యక్తి నుంచి వ్యక్తిగత హమీ తీసుకుంటారు. అధి కూడా దాటితే ఆస్తులను హమీగా ఇవ్వాల్సి ఉంటుంది. విదేశీ విద్యకు రూ.15 లక్షల నుంచి 60 లక్షల వరకు అందజేస్తారు. ఎస్‌బీఐవో ఎంపిక చేసిన బ్రాంచ్‌లు, ఇతర విశ్వవిద్యాలయాల్లో సీట్లు వచ్చినా వారికి రూ. 1.5 కోట్ల వ రకు రుణం ఇచ్చే అవకాశం ఉంది.

ధ్రువీకరణ పత్రాలు ఉండాలి

విద్యార్థి చదివిన విద్యాసంస్థ నుంచి బదిలీ ధ్రువపత్రం, మార్కుల జాబితాలు ఇప్పటివరకు పొందిన ఉపకార వేతన వివరాల పత్రాలు, ఉన్నత విద్యార్యాంకు కార్డు, ప్రవే శ అనుమతి పత్రాలు ఉండాలి. అలాగే చేయాల్సిన కోర్సు, ఫీ జుల అంచనా వివరాలను సమర్పించాల్సి ఉంటుంది.



The new Chairman of Railway Board?

Current Affairs & GK



A. Ravi Prakash Reddy
Senior Faculty

1. **Who is the winner of World Food Prize for 2017?**
1) David Grossman
2) Alvin Carl Plantinga
3) Yves Meyer 4) Akinwumi Adesina
5) None of these

2. **Find the correct statement?**
1) Ram Nath Kovind is the 14th President of India, assumed office on 25 July 2017.
2) Venkaiah Naidu is the 13th Vice-President of India, assumed office on 11 August 2017.
3) Justice Dipak Mishra is the 45th Chief Justice of India, assumed office on 28 July 2017.
4) Achal Kumar Jyoti is the 21st Chief Election Commissioner of India, assumed office on 6 July 2017. 5) All of the above

3. **Shanghai Cooperation Organisation (SCO) summit 2017 was held in Astana, Kazakhstan. Who is the President of Kazakhstan?**
1) Nursultan Nazarbayev
2) Almazbek Atambayev
3) Emomali Rahmon
4) Shavkat Mirziyoyev 5) None of these

4. **International Day Against Drug Abuse and Illicit Trafficking is observed on…**
1) June 26 2) July 26 3) August 26
4) September 26 5) October 26

5. **Which state government has launched an exclusive 24×7 helpline '181' for women?**
1) Andhra Pradesh 2) Karnataka
3) Kerala 4) Tamil Nadu 5) Telangana

6. **Which state chief minister has been chosen for the National Agriculture Leadership Award-2017 by the Indian Council of Food and Agriculture (ICFA) under the chairmanship of well known agriculture scientist Prof.M.S. Swaminathan?**
1) Uttar Pradesh 2) Madhya Pradesh
3) Telangana 4) Maharashtra
5) Andhra Pradesh

7. **The ONGC board recently approved the acquisition (51.11% equity stake) of which of the following public sector companies?**
1) IOC 2) BPCL 3) HPCL 4) OIL 5) None

8. **Who is the author of the book "I am HIV positive, so what"?**
1) Ch.Pradip Kumar Singh
2) Jayanta Kalita 3) Arundhati Roy
4) Chetan Bhagat 5) Salman Rushdie

9. **At present the number of Regional Rural Banks (RRBs) in India?**
1) 36 2) 46 3) 56 4) 66 5) None of these

10. **The winners of Rajiv Gandhi Khel Ratna Award for 2017?**
1) Viswanathan Anand and Karnam Malleswari
2) Sachin Tendulkar and Mahendra Singh Dhoni
3) P.V.Sindhu and Dipa Karmakar
4) Jitu Rai and Sakshi Malik
5) Devendra Jhajharia and Sardara Singh

11. **The first regional office of New Development Bank (NDB) was opened in..**
1) Sao Paulo 2) Moscow 3) Mumbai
4) Shanghai 5) Johannesburg

12. **Who is the Pakistan's new High Commissioner to India?**
1) Shahid Khaqan Abbasi
2) Sohail Mahmood
3) Khawaja Muhammad Asif
4) Mamnoon Hussain
5) Khurram Dastgir Khan

13. **The Government of India's Disin vestment Target for 2017-18?**
1) Rs 42,500 crore 2) Rs 52,500 crore
3) Rs 62,500 crore 4) Rs 72,500 crore
5) None of these

14. **The Andhra Pradesh Grameena Vikas Bank(APGVB) is a regional rural bank sponsored by….**
1) State Bank of India 2) Andhra Bank
3) Syndicate Bank 4) Indian Bank
5) None of these

15. **Which of the following countries is NOT a member of G7 group?**
1) Germany 2) Britain 3) France
4) Italy 5) Sweden

16. **Who is the winner of Men's Singles in 2017 Rogers Cup?**
1) Alexander Zverev 2) Roger Federer
3) Pierre-Hugues Herbert
4) Nicolas Mahut 5) None of these

FOR ALL COMPETITIVE EXAMS

17. **Match the following?**

Summit	Hosting Place
A. G7 Summit 2017	(i) Taormina, Italy
B. G20 Summit 2017	(ii) Hamburg, Germany
C. SCO Summit 2017	(iii) Astana, Kazakhstan
D. APEC Summit 2017	(iv) Da Nang, Vietnam
E. BRICS Summit 2017	(v) Xiamen, China

	A	B	C	D	E
1)	(ii)	(iii)	(iv)	(v)	(i)
2)	(v)	(i)	(iii)	(ii)	(iv)
3)	(iv)	(ii)	(i)	(v)	(iii)
4)	(iii)	(iv)	(ii)	(i)	(v)
5)	(i)	(ii)	(iii)	(iv)	(v)

18. **Which city will host the Summer Olympics in 2028?**
1) Rio de Janeiro 2) Tokyo 3) Paris
4) Los Angeles 5) None of these

19. **Who is Hun Sen?**
1) The Prime Minister of Singapore
2) The Prime Minister of Australia
3) The Prime Minister of Bhutan
4) The Prime Minister of Cambodia
5) The Prime Minister of China

20. **The new Chairman of Railway Board?**
1) Suresh Prabhu 2) Ashwani Lohani
3) K.K.Venugopa 4) Achal Kumar Jyoti
5) Rajiv Kumar

21. **Which of the following is the Super Regulatory Body and the idea to create was first mooted by the Raghuram Rajan Committee on Financial Sector Reforms in 2008?**
1) Reserve Bank of India (RBI)
2) Securities and Exchange Board of India (SEBI)
3) Insurance Regulatory and Development Authority of India (IRDAI)
4) Pension Fund Regulatory and Development Authority (PFRDA)
5) Financial Stability and Development Council (FSDC)

22. **Who occupies top place in the Forbes' list of highest paid female athletes of 2017, with $27 million in earnings between June 2016 and June 2017?**
1) Serena Williams 2) Maria Sharapova
3) Venus Williams 4) Martina Hingis
5) Garbine Muguruza

23. **World's largest Gold consuming country?**
1) China 2) India 3) USA 4) Turkey
5) None of the above

24. **Who resigns as MD & CEO of Infosys?**
1) Vishal Sikka 2) U.B.Pravin Rao
3) Natarajan Chandrasekaran
4) Rajesh Gopinathan 5) None of these

25. **Which of the following statements is correct regarding 2017 Global Retirement Index?**
1) This Index is published by French asset management company Natixis Global.
2) Norway topped the list followed by Switzerland and Iceland.
3) India was ranked last at 43rd position.
4) The index ranks 43 countries on the basis of four factors viz. the material means to live comfortably in retirement (Material Well-being); access to quality health services (Health); access to quality financial services to help preserve savings value and maximize income (Finances) and a clean and safe environment (Quality of Life).
5) All of the above

26. **Who is the President of Argentina?**
1) Mauricio Macri 2) Michel Temer
3) Raul Castro 4) Michelle Bachelet
5) Enrique Pena Nieto

27. **Which of the following statements is correct about Vice-President of India?**
1) The Vice-President of India (article 63) is the second-highest constitutional office in India after the President of India.
2) The Vice-President of India is also ex officio Chairperson of the Rajya Sabha.
3) The Vice-President is elected indirectly by members of an electoral college consisting of the members of both Houses of Parliament.
4) The Vice-President holds office for five years. 5) All of the above.

28. **As per Census 2011 Final data, India's Literacy Rate?**
1) 72.98% 2) 80.9% 3) 64.6% 4) 94%
5) 61.8%

29. **The day which is celebrated as the Good Governance Day in India is...**
1) 28 February 2) 21 April 3) 29 June
4) 31 October 5) 25 December

30. **Who is the new non-executive Chairman of Infosys?**
1) N.R.Narayana Murthy
2) Nandan Nilekani 3) S. Gopalakrishnan
4) S. D. Shibulal 5) Vishal Sikka

31. **Which of the following novel won the 2017 Man Booker International Prize?**
1) A Horse Walks into a Bar
2) The Vegetarian
3) A Brief History of Seven Killings
4) The Sellout 5) None of the above

32. **The Union government has recently hiked OBC creamy layer ceiling limit to how much for central government jobs?**
1) Rs 6 lakh 2) Rs 8 lakh 3) Rs 10 lakh
4) Rs 12 lakh 5) None of the above

33. **Who is the author of book "I Do What I Do: On Reform, Rhetoric & Resolve"?**
1) Urjit Patel 2) Raghuram Rajan
3) D.Subbarao 4) Y.V.Reddy
5) Bimal Jalan

34. **As per 2017 UNWTO report on least-visited countries, which is the least visited country in 2016?**
1) Tuvalu 2) Kiribati
3) Sao Tome and Principe
4) Montserrat 5) Comoros

35. **As per 2017 UNWTO report on most-visited countries, which is the most visited country in 2016?**
1) France 2) USA 3) Spain
4) China 5) Italy

36. **Who is the new Chairman and Managing Director of Air India?**
1) Rajiv Kumar 2) Rajiv Bansal
3) Shashi Shanker 4) Ashwani Lohani
5) None of the above

37. **The 8th World Renewable Energy Technology Congress summit was held in..**
1) New Delhi 2) Mumbai 3) Kolkata
4) Chennai 5) Bengaluru

38. **Rural Infrastructure Development Fund (RIDF) was set up by the Government in 1995-96 for financing ongoing rural Infrastructure projects. RIDF is maintained by..**
1) RBI 2) SBI 3) NABARD
4) NHB 5) None of these

39. **The current member countries of Asia Pacific Economic Cooperation (APEC)?**
1) 17 2) 19 3) 21 4) 23 5) None of these

40. **Which of the following countries has topped the sustainable development goals (SDGs) index 2017?**
1) Sweden 2) Denmark 3) Finland
4) Norway 5) None of the above

Answers

			19) 4	27) 5	35) 1
			20) 2	28) 1	36) 2
1) 4	7) 3	13) 4	21) 5	29) 5	37) 1
2) 5	8) 2	14) 1	22) 1	30) 2	38) 3
3) 1	9) 3	15) 5	23) 1	31) 1	39) 3
4) 1	10) 5	16) 1	24) 1	32) 2	40) 1
5) 5	11) 5	17) 5	25) 5	33) 2	
6) 3	12) 2	18) 4	26) 1	34) 1	

స్కాలర్‌షిప్స్

పోస్ట్ మెట్రిక్ స్కీమ్

మైనారిటీ వర్గాలకు చెందిన విద్యార్థులు పిహెచ్‌డి వరకు అన్ని రకాల ఉన్నత విద్య అభ్యసించడానికి వీలు కల్పిస్తూ వారి ప్రతిభ ఆధారంగా ప్రోత్సహించేందుకు ఉద్దేశించిన **పోస్ట్ - మెట్రిక్ స్కాలర్‌షిప్ స్కీమ్**కు ప్రకటన వెలువడింది. ఈ స్కీమ్‌లో బాలికలకు 30 శాతం రిజర్వేషన్ వర్తిస్తుంది.

అర్హత: గుర్తింపు పొందిన పాఠశాలల్లో పదోతరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. అయితే ఇప్పటివరకు అన్ని తరగతుల్లో కనీసం 50 శాతం మార్కులు సాధించి ఉండాలి. కుటుంబ వార్షికాదాయం రూ.2 లక్షల లోపు ఉండాలి.

రివార్డు: విద్యార్థులు అభ్యసించే కోర్సును అనుసరించి అడ్మిషన్ ఫీజు, ట్యూషన్ ఫీజు, మెయింటెనెన్స్ ఫీజు చెల్లిస్తారు.

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.b4s.in/edge/PMS21

మెరిట్ కం మీన్స్

మినిస్ట్రీ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, భారత ప్రభుత్వం ఉమ్మడిగా నిర్వహిస్తున్న **మెరిట్ కం మీన్స్ స్కాలర్‌షిప్**నకు ప్రకటన వెలువడింది. అసమాన ప్రతిభ గల మైనారిటీ వర్గాల విద్యార్థులకు ఆర్థికంగా తోడ్పాటు నందించేందుకుగాను ఈ స్కాలర్‌షిప్‌ను ఉద్దేశించారు.

అర్హత: గుర్తింపు పొందిన కళాశాలల్లో టెక్నికల్ & ప్రొఫెషనల్ కోర్సులు చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. ఇంటర్/ పన్నెండో తరగతి స్థాయిలో కనీసం 50 శాతం మార్కులు సాధించి ఉండాలి. కుటుంబ వార్షికాదాయం రూ.2.5 లక్షలకు మించరాదు

రివార్డు: హాస్టల్ విద్యార్థులకు మెయింటెనెన్స్ అలవెన్స్ కింద ఏడాదికి రూ.10,000, డే స్కాలర్స్‌కు రూ.5000 ఇస్తారు. కోర్సు ఫీజు కింద రూ.20,000/ కళాశాల ఫీజు రెంటిలో ఏది తక్కువగా ఉంటే ఆ మొత్తాన్ని చెల్లిస్తారు.

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.b4s.in/edge/MCM9

ఒక పదార్థ అయస్కాంతీకరణ అవధిని ఏమంటారు?

అయస్కాంతత్వం

1. కిందివాటిలో ఫెర్రో అయస్కాంత పదార్థాలు కానివి ఏవి ?
   ఎ) లోహాలు　బి) ఘన
   సి) వాయు　డి) మిశ్రమ లోహాలు
2. అయస్కాంతం చుట్టూ అయస్కాంతత్వం-----
   ఎ) ఏక మితీయం　బి) త్రిమితీయం
   సి) ద్విమితీయం　డి) పైవేవీకావు
3. ఒక సమదైశిక యానకంలో B, μ_0, H, M ల మధ్య ఉన్న సంబంధం?
   ఎ) $H = \mu_0[B + M]$　బి) $M = \mu_0[B + H]$
   సి) $B = \mu_0[H + M]$　డి) $B - M = \mu_0 H$
4. అయస్కాంత అభివాహాన్ని ఏ ప్రమాణంలో కొలుస్తారు?
   ఎ) ఆంపియర్/ మీటర్　బి) ఆంపియర్ - మీటర్
   సి) వెబర్　డి) న్యూటన్ - ఆంపియర్ /మీటర్
5. సర్వ సమానాలైన మూడు దండయస్కాంతాలను ఒక త్రిభుజంగా అమర్చారు. ఒక్కోదానికి M అయస్కాంత భ్రామకం ఉంది. ఒక అయస్కాంత ఉత్తర ధృవాన్ని తరవాతి దాని దక్షిణ ధృవంతో కలిసేటట్లుగా అమరిస్తే ఫలిత అయస్కాంత భ్రామకం?
   ఎ) 0　బి) $\sqrt{3}$ M　సి) 3 M　డి) $\sqrt{2}$ M
6. 400 యూనిట్లు అయస్కాంత భ్రామకం ఉన్న ఒక దండయస్కాంతాన్ని రెండు ముక్కలుగా విభజించారు. అయితే ఇపుడు ఒక్కో ముక్క అయస్కాంత భ్రామకం ఎంత?
   ఎ) 100　బి) 200　సి) 300　డి) 400
7. ఒక దండయస్కాంతంలో తటస్థ బిందువులు, దాని మధ్య లంబరేఖ మీద లభించాలంటే దాని ఉత్తర ధృవాన్ని ఉంచాల్సిన భూమి ధృవం?
   ఎ) ఉత్తరం　బి) దక్షిణం　సి) తూర్పు　డి) పడమర
8. రెండు అయస్కాంత బలరేఖలు--------
   ఎ) ఒక చోట కలుసుకోవాలి
   బి) ఒకదానినొకటి ఖండించుకోవు
   సి) ఎప్పుడూ సమాంతరంగా ఉండాలి
   డి) లంబంగా ఉండాలి
9. అయస్కాంత ససెప్టిబిలిటి ఉష్ణోగ్రత మీదగానీ, అనువర్తిత అయస్కాంత క్షేత్రం మీదగానీ ఆధారపడని పదార్థం?
   ఎ) పారా అయస్కాంత　బి) ఫెర్రో అయస్కాంత
   సి) డయా అయస్కాంత　డి) అనయస్కాంత
10. M అయస్కాంత భ్రామకం ఉన్న ఒక దండయస్కాంతాన్ని అర్ధ వృత్తాకారంగా వంచినపుడు దాని అయస్కాంత భ్రామకం------
    ఎ) M/π　బి) $M/2\pi$　సి) $4M/\pi$　డి) $2M/\pi$
11. అయస్కాంతత్వానికి అసలైన పరీక్ష?
    ఎ) వికర్షణ　బి) ప్రేరణ
    సి) ఆకర్షణ　డి) ఏకస్పర్శ
12. ఒక సాధారణ ఇనుప ముక్కలో-----
    ఎ) అయస్కాంత ద్వి ధృవాలు ఒక నియమిత దిశలో అమరి ఉంటాయి
    బి) అయస్కాంత ద్వి ధృవాలు క్రమరహితంగా అమరి ఉంటాయి
    సి) అయస్కాంత ద్వి ధృవాలు ఉండవు
    డి) పైవేవీకావు
13. అయస్కాంతీకరణ తీవ్రతకు అయస్కాంతీకరణ క్షేత్ర తీవ్రతకు గల నిష్పత్తి?
    ఎ) ప్రవేశ్యశీలత　బి) అయస్కాంత తీవ్రత
    సి) ససెప్టిబిలిటి　డి) అయస్కాంత ప్రేరణ
14. దండయస్కాంతం మధ్య లంబరేఖ మీద అయస్కాంత ప్రేరణ-----
    ఎ) $B = (\mu_0/4\pi)(2M/d^3)$
    బి) $B = (\mu_0/2\pi)(M/d^3)$
    సి) $B = (\mu_0/2\pi)(2M/d^3)$
    డి) $B = (\mu_0/4\pi)(M/d^3)$
15. లోడ్ స్టోన్స్ అంటే?
    ఎ) ఇనుప ఖనిజాలు　బి) వజ్రాలు
    సి) ఆకర్షణ గల పదార్థాలు　డి) బొగ్గు
16. విద్యుదయస్కాంతం తయారు చేయడానికి ఉపయోగించే పదార్థం?
    ఎ) మెత్తని ఇనుము　బి) గట్టి ఇనుము
    సి) నికెల్　డి) ఫాస్ఫర్ బ్రాంజ్
17. కింది వాటిలో భిన్నంగా ఉన్న పదార్థం?
    ఎ) నికెల్　బి) కోబాల్ట్
    సి) క్రోమియం　డి) ఉక్కు
18. ఆకర్షించే స్వభావం గల ఇనుప ఖనిజం?
    ఎ) మాగ్నటైట్　బి) మాగ్నసైట్
    సి) హెమటైట్　డి) డోలమైట్
19. శూన్యంలో అయస్కాంత ప్రవేశ్య శీలత(μ_0) = ----- హెన్రీ/ మీటర్
    ఎ) $4\pi \times 10^{-7}$　బి) $4\pi \times 10^{7}$
    సి) $2\pi \times 10^{-7}$　డి) 10^{-7}
20. ఒక పదార్థ అయస్కాంతీకరణ అవధిని ఏమంటారు?
    ఎ) ప్రవేశ్య శీలత　బి) అయస్కాంత సంతృప్తత
    సి) రిటెంటివిటి　డి) అయస్కాంతత్వం
21. I, V, H ల మధ్య సంబంధం?
    ఎ) $H = I + V$　బి) $H^2 = I^2 + V^2$
    సి) $I^2 = H^2 + V^2$　డి) $V^2 = I^2 + H^2$



శీలం దేవేందర్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

పోటీ పరీక్షల ప్రత్యేకం - ఫిజిక్స్

22. ఏదైనా ఒక వైశాల్యంలో ఉన్న అయస్కాంత బలరేఖల సంఖ్య------
    ఎ) అయస్కాంత ప్రేరణ
    బి) అయస్కాంత అభివాహం
    సి) అయస్కాంత క్షేత్ర తీవ్రత
    డి) అయస్కాంత అభివాహ సాంద్రత
23. ఒక అయస్కాంత ధృవం, మరో అయస్కాంత ధృవాన్ని ఆకర్షించే లేదా వికర్షించే స్వభావాన్ని ఏమంటారు?
    ఎ) ధృవసత్వం　బి) అయస్కాంతత్వం
    సి) అయస్కాంతీకరణం　డి) ప్రవేశ్యశీలత
24. ఒక ధృవం నుంచి ఒక మీటర్ దూరంలో ఉన్న మరో సర్వ సమాన ధృవం 10^{-7} న్యూటన్ల బలంతో వికర్షిస్తే ఆ ధృవం ధృవసత్వం?
    ఎ) 10^{-7} ఆంపియర్ - మీటర్
    బి) 10^{7} ఆంపియర్ - మీటర్
    సి) 1 ఆంపియర్ - మీటర్
    డి) $1/10^4$ ఆంపియర్ - మీటర్
25. శూన్యంలో విలోమ వర్గ నియమం------
    ఎ) $F = (\mu/4\pi)(m_1 m_2/r^2)$
    బి) $F = (\mu_0/4\pi)(m_1 m_2/r^2)$
    సి) $(4\pi/\mu)(m_1 m_2/r^2)$
    డి) $F = m_1 m_2/r^2$
26. ఒక ప్రదేశంలోని భూ అయస్కాంత క్షేత్రాన్ని నిర్ణయించే రాశులు
    ఎ) భూ అయస్కాంత అయస్కాంత రాశులు
    బి) భూ అయస్కాంత మూల రాశులు
    సి) భూ అయస్కాంత దిశా రాశులు
    డి) భూ అయస్కాంత ఉప రాశులు
27. భూమి లోపల ఊహించిన దండయస్కాంత ఉత్తర ధృవం ఏ భౌగోళిక దిశ వైపు ఉంటుంది?
    ఎ) ఉత్తరం　బి) దక్షిణం　సి) తూర్పు　డి) పడమర
28. అయస్కాంతంలో అయస్కాంతత్వం ఎక్కువగా ఉండే ప్రదేశం?
    ఎ) ధృవాల వద్ద　బి) మధ్యలో
    సి) కేంద్రం వద్ద　డి) పైవన్నీ
29. అయస్కాంత భ్రామకం ఎస్ఐ ప్రమాణం
    ఎ) ఆంపియర్ - మీటర్　బి) ఆంపియర్ / మీటర్
    సి) ఆంపియర్ / మీటర్ ^{2}
    డి) ఆంపియర్ - మీటర్ ^{2}
30. ఆంధ్రప్రదేశ్‌లో B_0 విలువ?
    ఎ) 0.25×10^{-4} టెస్లా　బి) 0.39×10^{-4} టెస్లా
    సి) 0.29×10^{-4} టెస్లా　డి) 0.35×10^{-4} టెస్లా
31. కింది వానిలో యానకం ఆధారపడనిది?
    ఎ) అయస్కాంత ప్రేరణ
    బి) అయస్కాంత క్షేత్ర తీవ్రత
    సి) విలోమ వర్గ నియమం　డి) పైవేవీకావు
32. ధృవసత్వం m, పొడవు 2l గల దండయస్కాంత భ్రామకం M ?
    ఎ) m/2l　బి) m x 2l
    సి) 2l/m　డి) 2m/l
33. భౌగోళిక ఉత్తర ధృవాన్ని చూస్తున్న ఒక దండయస్కాంత దక్షిణ ధృవం వల్ల ఏర్పడే తటస్థ బిందువుల సంఖ్య?
    ఎ) 1　బి) 3　సి) 2　డి) 4
34. తటస్థ బిందువులు దండయస్కాంత మధ్య బిందువు 'o' నుంచి అక్షీయ రేఖపై 'd' దూరంలో ఉన్నపుడు అయస్కాంత భ్రామకం-----
    ఎ) $M = 390\ d^3$ ఆంపియర్ - మీటర్^{2}
    బి) $M = 250\ d^3$ ఆంపియర్ - మీటర్^{2}
    సి) $M = 210\ d^3$ ఆంపియర్ - మీటర్^{2}
    డి) $M = 195\ d^3$ ఆంపియర్ - మీటర్^{2}
35. స్వేచ్ఛగా వేలాడదీసిన దండయస్కాంతం సూచించే దిక్కులు?
    ఎ) తూర్పు- పడమర　బి) ఉత్తరం - దక్షిణం
    సి) ఉత్తరం - తూర్పు　డి) దక్షిణం - పడమర
36. 1 టెస్లా = -------గాస్
    ఎ) 10^{7}　బి) 10^{-7}　సి) 10^{4}　డి) 10^{-4}
37. అయస్కాంత వికర్షణకు లోనయ్యే పదార్థాలు?
    ఎ) కాపర్　బి) బిస్మత్　సి) ఇనుము　డి) ఎ, బి
38. అయస్కాంత ధృవాల ధృవసత్వాలు ఎలా ఉంటాయి?
    ఎ) అసమానంగా
    బి) కొన్ని సమానంగా, మరికొన్ని అసమానంగా
    సి) సమానంగా　డి) ఏదీకాదు
39. సాపేక్ష ప్రవేశ్య శీలత ప్రమాణాలు?
    ఎ) హెన్రీ/ మీటర్　బి) హెన్రీ మీటర్
    సి) ఉండవు　డి) ఏదీకాదు
40. ఇనుప కడ్డీని అయస్కాంతంగా మారిస్తే దాని పొడవు?
    ఎ) కొద్దిగా పెరుగుతుంది　బి) పెరిగి తగ్గుతుంది
    సి) కొద్దిగా తగ్గుతుంది　డి) మారదు
41. భూమి భౌగోళిక అక్షానికి, అయస్కాంత అక్షానికి మధ్య గల కోణం?
    ఎ) అవపాతం　బి) దిక్పాతం
    సి) అనుపాతం　డి) క్షేత్ర తీవ్రత
42. భూ అయస్కాంత క్షేత్రం భూమి ఉపరితలం నుంచి ఎంత ఎత్తు వరకు విస్తరించి ఉంటుంది?
    ఎ) 2,58,000 కి.మీ.　బి) 2,85,000 కి.మీ.
    సి) 5,28,000 కి.మీ.　డి) 8,20,000 కి.మీ.
43. ఒకే అవపాతం గల ప్రాంతాలను కలుపుతూ గీసిన రేఖలను ఏమంటారు?
    ఎ) ఐసోబార్లు　బి) ఐసోక్లినిక్
    సి) ఐసోగోనిక్　డి) ఐసోటోన్
44. పరమ శూన్య ఉష్ణోగ్రతను కొలిచేందుకు ఉపయోగించే అయస్కాంత ఉష్ణోగ్రత మాపకంలో దేనిని వాడతారు?
    ఎ) నియాన్　బి) పాదరసం
    సి) ద్రవస్థితిలోని హీలియం　డి) ఆల్కహాల్
45. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ జియో మేగ్నటిజం సంస్థ గల ప్రదేశం?
    ఎ) బెంగళూరు　బి) ముంబై
    సి) ఢిల్లీ　డి) చెన్నై
46. ఫెర్రైట్స్ అంటే?
    ఎ) పారా అయస్కాంత పదార్థాలు
    బి) ఫెర్రో అయస్కాంత పదార్థాలు
    సి) డయా అయస్కాంత పదార్థాలు　డి) ఎ, సి

సమాధానాలు

1) సి	9) సి	17) సి	25) బి	34) డి	43) బి
2) బి	10) డి	18) ఎ	26) బి	35) బి	44) సి
3) సి	11) ఎ	19) ఎ	27) బి	36) సి	45) బి
4) సి	12) బి	20) బి	28) ఎ	37) డి	46) బి
5) ఎ	13) సి	21) సి	29) సి	38) సి	
6) బి	14) డి	22) బి	30) బి	39) ఎ	
7) ఎ	15) సి	23) ఎ	31) బి	40) ఎ	
8) బి	16) ఎ	24) సి	32) బి	41) బి	
			33) సి	42) సి	

ఉద్యోగాలు

ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్

ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ - **అసిస్టెంట్స్, అసిస్టెంట్ మేనేజర్స్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు:** 264

అసిస్టెంట్ మేనేజర్

ఖాళీలు: 100　**ట్రైనింగ్ వ్యవధి:** ఏడాది
అర్హత: 60 శాతం మార్కులతో ఎంబిఏ ఉత్తీర్ణత + కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి
వేతనం: నెలకు రూ.49,805

అసిస్టెంట్

ఖాళీలు: 164(తెలంగాణకు 5, ఆంధ్రప్రదేశ్‌కు 11 పోస్టులను కేటాయించారు)
ట్రైనింగ్ వ్యవధి: ఆరు నెలలు
అర్హత: 60 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణత + కంప్యూటర్ స్కిల్ ఉండాలి.
వయసు: జూలై 1 నాటికి 21 నుంచి 28 ఏళ్ల మధ్య ఉండాలి.
వేతనం: నెలకు రూ. 21,236
ఎంపిక: ఆన్‌లైన్ ఎగ్జామినేషన్, ఇంటర్వ్యూ, మెడికల్ ఎగ్జామినేషన్ ద్వారా
ఆన్‌లైన్ ఎగ్జామ్‌కు కాల్ లెటర్ డౌన్‌లోడింగ్: సెప్టెంబరు 26 నుంచి
ఆన్‌లైన్ ఎగ్జామ్: అసిస్టెంట్ మేనేజర్‌కు అక్టోబరు 10న, అసిస్టెంట్‌కు అక్టోబరు 12న
తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు: హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం
దరఖాస్తు ఫీజు: రూ.500
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 7
వెబ్‌సైట్: www.lichousing.com

ఇండియన్ కోస్ట్ గార్డ్

ఇండియన్ కోస్ట్ గార్డ్ - **నావిక్ (జనరల్ డ్యూటీ) 10 + 2** ఎంట్రీ పోస్టులకు దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: కనీసం 50 శాతం మార్కులతో ఇంటర్ (మేథ్స్, ఫిజిక్స్) లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులైన పురుషులు దరఖాస్తుకు అర్హులు.
వయసు: 18 నుంచి 22 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, ఫిజికల్ ఫిట్‌నెస్ టెస్ట్, మెడికల్ ఎగ్జామినేషన్ ద్వారా
పరీక్ష కేంద్రాలు: తెలుగు రాష్ట్రాల అభ్యర్థులకు సికింద్రాబాద్, విశాఖపట్నం కేంద్రాలను కేటాయించారు.
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 4
వెబ్‌సైట్: www.joinindiancoastguard.gov.in

సిఎస్ఐఆర్ - సిఇఇఆర్ఐ


సిఎస్ఐఆర్ - సెంట్రల్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (సిఇఇఆర్ఐ) - కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 20

సైంటిస్ట్　**ఖాళీలు:** 16
వయసు: దరఖాస్తు నాటికి 32 ఏళ్లు మించరాదు
వేతనం: రూ.77178

సీనియర్ సైంటిస్ట్　**ఖాళీలు:** 2
వయసు: దరఖాస్తు నాటికి 37 ఏళ్లు మించరాదు
వేతనం: రూ.89832

ప్రిన్సిపల్ సైంటిస్ట్　**ఖాళీలు:** 2
వయసు: దరఖాస్తు నాటికి 45 ఏళ్లు మించరాదు
వేతనం: రూ.135090
అర్హత: సంబంధిత విభాగంలో ఎంఇ/ ఎంటెక్/ పిహెచ్‌డి పూర్తిచేసి ఉండాలి
ఎంపిక: అనుభవం, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.100
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్‌లో ఇచ్చిన దరఖాస్తు ఫారం నమూనాను డౌన్‌లోడ్ చేసుకొని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి
దరఖాస్తు స్వీకరణకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11
చిరునామా: Controller of Administration, CSIR - Central Electronics Engineering Research Institute, Pilani - 333031
వెబ్‌సైట్: www.ceeri.res.in

దారి కనుక్కోండి



జంబ్లింగ్ వర్డ్స్

1. LBIL ▶ ....
2. DEIS ▶ ....
3. WLLA ▶ ....
4. DERI ▶ ....

జంతర్ మంతర్

1. బంనుఅధం ▶ ....
2. తరంనిరం ▶ ....
3. లపాపాడి ▶ ....
4. చపందార ▶ ....

మీకు తెలుసా?



ఇంగ్లాండ్‌కు 600 ఏళ్లపాటు 'ఫ్రెంచ్' అధికార భాషగా కొనసాగింది.

టంగ్ ట్విస్టర్స్

1. A big black bug bit a big black bear and made the big black bear bleed blood.
2. Larry Hurley, a burly squirrel hurler, hurled a furry squirrel through a curly grill.
3. The king would sing, about a ring that would go ding.
4. National Sheepshire Sheep Association

ఔనా!



కవలలకు కూడా వేలిముద్రలు ఒకేలా ఉండవు.

సూక్తి

ఏ పనిలోనైనా అత్యుత్తమ ప్రదర్శన చూపించు. అప్పుడు ఒక విజయం మరో విజయానికి పునాదిగా నిలుస్తుంది.

ఆకాశమే హద్దుగా..





నిండైన ఆత్మవిశ్వాసంతో.. ఏదైనా చేయగలను.. ఎప్పటికైనా సాధించగలను అని అడుగు ముందుకు వేస్తే... విధి వెక్కిరించినా.. సంకల్పంతో అనుకున్నది సాధిస్తే.. ఈ ప్రపంచమే నీకు సలామ్ చేస్తుంది. సమాజం కీర్తిస్తుంది. ప్రతి ఒక్కరూ నిన్ను చూసి స్ఫూర్తి పొందుతారు. పుట్టుకతోనే రెండు చేతులు లేకపోయినా ఏనాడూ అధైర్యపడలేదా చిన్నారి. వెనక్కి తిరిగి చూసుకోలేదు. ఐదేళ్లకే సైకిల్ నేర్చుకుని ఔరా అనిపించుకుంది రూత్ ఎల్లిన్ ప్రాంకే.

ఆమె పేరు రూత్ ఎల్లిన్ ప్రాంకే. పుట్టుకతోనే చేతులు లేవు. కానీ ఆ చిన్నారిలో పట్టుదల మాత్రం కొండంత ఉంది. ఏదైనా చేయగలను అనే ఆత్మవిశ్వాసం ఆమె సొంతం. అందరిలానే తాను అన్ని పనులు చేసుకోగలదు. బ్రష్ చేసుకుంటుంది, బొమ్మలకు రంగులేస్తుంది, హోంవర్క్ అయితే సరేసరి! అన్నం కూడా తింటుంది. ఇటీవలే తాను సైకిల్ రైడ్ చేయడం కూడా నేర్చుకుంది. వైద్యులు ప్రత్యేకంగా రూపొందించిన 'బ్రేసెస్' ఆధారంగా రూత్ సైకిల్ హ్యాండిల్ చేస్తుంది. అమెరికాలోని మిన్నసోటాలో రూత్ కుటుంబం ఉంటుంది.

రూత్ సంకల్పానికి ఆమే కారణం

జెస్సికా కాక్స్‌కు కూడా పుట్టుకతోనే రెండు చేతులు లేవు. జీవితంలో ఎన్నో అవరోధాలు దాటి తనకంటూ ఓ స్థానం సంపాదించుకున్న ధీర వనిత ఆమె. ప్రపంచంలోనే తొలి 'ఆర్మ్‌లెస్ ఎయిరోప్లేన్ పైలట్'గా చరిత్ర సృష్టించింది. గ్రాడ్యుయేట్ డిగ్రీతో పాటు, తైక్వాండోలో బ్లాక్ బెల్ట్ సాధించింది. మోటివేషన్ స్పీకర్‌గా ఎంతోమందిలో స్ఫూర్తినింపుతోంది. 'దివ్యాంగుల'కు మెంటర్‌గా వ్యవహరిస్తోంది. పియానో అద్భుతంగా ప్లే చేస్తుంది. జెస్సికా జీవితకథ 'రైట్ ఫుటెడ్' పేరుతో డాక్యుమెంటరీగా వచ్చింది. రూత్ తల్లి కర్లీన్ 'జెస్సికా' గురించి చెప్పడంతో రూత్ ఆలోచనల్లో ఎంతో మార్పు వచ్చింది. ఆ చిన్నారి ఆ రోజు నుంచి జెస్సికాను కలవాలని ఉవ్విళ్లూరింది.

కల ఫలించింది.



కర్లీన్ తన కూతురు కోరిక తీర్చడానికి జెస్సికా గురించి గూగుల్‌లో ఎంతో శోధించింది. జెస్సికా ఫేస్‌బుక్ అకౌంట్ తెలుసుకుని తనతో మాట కలిపింది. తన కూతురు పరిస్థితి గురించి జెస్సికాకు వివరించింది. ఆ చిన్నారి కోరికనూ తెలియజేసింది. రూత్‌ను కలవడానికి జెస్సికా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అంతే కూతురిని తీసుకుని కర్లీన్ అరిజోనాకు బయలుదేరింది. రూత్ కల ఫలించే సమయం రానే వచ్చింది. రూత్‌కు వంద అడుగుల దూరంలో జెస్సికా నిలుచుంది. ఒకరినొకరు చూసుకున్న ఆ ఇద్దరూ కొన్ని సెకన్ల పాటు నిశ్శబ్దంగా ఉండిపోయారు. రూత్, జెస్సికా దగ్గరికి ఆప్యాయంగా పరుగెత్తింది. చేతులు లేకపోతేనేం.. ప్రేమతో ఇద్దరూ ఆలింగనం చేసుకున్నారు. ఈ ఫొటో నెట్‌లో ప్రస్తుతం వైరల్‌గా మారింది.

'రూత్‌ను చూడగానే నా చిన్నతనం గుర్తుకు వచ్చింది. నన్ను నేను మరోసారి తనలో చూసుకున్నాను. ఎంతో దూరం ప్రయాణించి నన్ను కలవడానికి వచ్చారు. ఆ ప్రేమను మాటల్లో చెప్పలేను. రూత్‌ను నాతో ఎంతో ఆప్యాయంగా మాట్లాడింది. "నువ్వు నడిపే ఎయిర్‌ప్లేన్ ఏదీ" అని అడిగింది. వెంటనే తనను అక్కడికి తీసుకువెళ్లాను. అది చూసి రూత్ ఎంతో ఆనందించింది.'

- జెస్సికా కాక్స్



నవ్వుల్ నవ్వుల్

శ్రీధర్ : అలా వర్షంలో తడిసి వచ్చేకంటే ఓ గొడుగు కొనుక్కొని రావచ్చు కదా!

మిస్టర్ మేధావి : కొన్నాను. కొత్తది కదా.. తీస్తే తడిసిపోతుందని... వాడలేదు.

శ్రీధర్ : !!!!!!!!

చెప్పగలరా?

చీరలో ఉన్నా కానీ
మూరలో లేను
కరువులో ఉన్నా కానీ
ఎరువులో లేను
తాటిలో ఉన్నా కానీ
తారులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో
చెప్పగలరా?

జవాబులు

చెప్పగలరా? : చీకటి

జంతర్‌మంతర్:

1. అనుబంధం 2. నిరంతరం

3. పాలపొడి 4. పంచదార

జంబ్లింగ్ వర్డ్స్:

1. BILL 2. SIDE

3. WALL 4. RIDE

చుక్కలు కలపండి



సెప్టెంబర్ 1న బ్రహ్మాండమైన విడుదల





లక్ష్మణ్ ఎ/సి - వరంగల్	జయశ్రీ - నర్సంపేట్	వెంకటేశ్వర - జోగిపేట్
నర్తకి ఎ/సి - ఖమ్మం	సుజన ఎ/సి - చిట్యాల	సాయిరాం - రామయంపేట్
కళాంజలి - ఇల్లందు	శ్రీనివాస - పెద్దపల్లి	శ్రీనివాస - హుజూర్‌నగర్
మమత - కరీంనగర్	అంజిరెడ్డి - చౌటుప్పల్	వెంకట్రామ - నేరేడుచర్ల
బాలాజీ - మహబూబ్‌నగర్	లక్ష్మి ఎ/సి - మెట్‌పల్లి	శ్రీనివాస - కడ్తాల్
వెంకటేశ్వర - కోదాడ	లక్ష్మి ఎ/సి - కోరుట్ల	కమల ఎ/సి - భైంసా
SVC దేవి - జనగాం	అచ్చిరెడ్డి - హాలియా	బాలాజీ ఎ/సి - చేర్యాల

విజయవంతమైన 6వ వారం



సుదర్శన్ 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,5.45,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System


PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 5.00PM	- కోంపల్లి 4.00PM	- కాప్రా 1.10
PVR - మాదాపూర్ 5.10PM	ఎ/సి - ఉప్పల్ 1.40	- ఎల్‌బినగర్ 1.30
PVR - పంజాగుట్ట 10.40PM	ఇసిఐఎల్ - 9.15PM	- మియాపూర్ 2.45PM
PVR - కూకట్‌పల్లి 12.45,10.30	INOX - బంజారహిల్స్ 1.50PM	శ్రీదేవి - హన్మకొండ
Cinépolis - కూకట్‌పల్లి 2.00PM	- కూకట్‌పల్లి 1.10PM	గీతా - నిజామాబాద్
Cinépolis - మల్కాజ్‌గిరి 2.05PM	- అత్తాపూర్ 10.30	ఎస్2 సినిమాస్ - వరంగల్
Cinépolis - అత్తాపూర్ 4.00PM		

లక్ష్మీకళా సినీప్రైడ్ మల్టీప్లెక్స్ ఎ/సి - మూసాపేట్ 2.30
మెగా 70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
జ్యోతి 70 ఎంఎం ఎ/సి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
విశ్వనాథ్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
శ్రీసాయిరాం 70 ఎంఎం ఎ/సి - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
శశ్రీఃఖరసాఉ 70 ఎంఎం ఎ/సి - కీసర 11.00,2.00,6.00,9.00

ప్రతిమ 70 ఎ/సి - కరీంనగర్ | **రామకృష్ణ** - షాద్‌నగర్

వరంగల్	కరీంనగర్		
రామ్ ఎ/సి - వరంగల్	తిరందాజ్ - కరీంనగర్	శ్రీనివాస ఎ/సి - వనపర్తి	మల్లీశ్వరి ఎ/సి - తిరుమలగిరి
అమృత - హన్మకొండ	న్యూఅశోక - గోదావరిఖని	బాబా - నారాయణ్‌పేట్	**ఆదిలాబాద్**
భారతీయ - వర్ధన్నపేట్	రాజశ్రీ ఎ/సి - రాయకల్	పరమేశ్వరి - కొత్తకోట	మహేశ్వరి - ఆదిలాబాద్
ఖమ్మం	**నిజామాబాద్**	**నల్గొండ**	శ్రీనివాస - మంచిర్యాల
వినోద ఎ/సి - ఖమ్మం	విజయ ఎ/సి - నిజామాబాద్	తిరుమల ఎ/సి- నల్గొండ	నారాయణ ఎ/సి - నిర్మల్
దుర్గా ఎ/సి - కొత్తగూడెం	ప్రియా ఎ/సి - కామారెడ్డి	శ్రీనివాస - మిర్యాలగూడ	**మెదక్**
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం	**మహబూబ్‌నగర్**	VRDRతిరుమల - సూర్యాపేట్	సీతారామ ఎ/సి- సిద్దిపేట
లక్ష్మీశ్రీనివాస ఎ/సి - మధిర	తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్	వసుంధర - భువనగిరి	**రంగారెడ్డి**
వెంకటలక్ష్మీ ఎ/సి - చర్ల		రంగ ఎ/సి - కోదాడ	లక్ష్మీ ఎ/సి - తాండూర్

RAGHUVARAN IS BACK
నేడే చూడండి




సప్తగిరి 70 ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

రాఘవేంద్ర 35 - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
కుమార్ - కాచిగూడ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.15,2.15,6.15,9.00
సంతోష్ - అబిడ్స్ 11.30,2.30,6.15,9.15
అంబ - మెహిదీపట్నం 11.30,2.30,6.30,9.30
విజేత - బోరబండ 11.00,2.00,6.00,9.00
మహాలక్ష్మీ - కొత్తపేట్ 11.00,2.00,6.00,9.00
శారద 70 ఎంఎం ఎ/సి - కాప్రా 6.00,9.00
SV సినీస్క్వేర్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
సెన్సేషన్ సన్‌షైన్ ఎ/సి - ఖైరతాబాద్ 6.00PM
సెన్సేషన్ ఇన్‌స్తోమ్నియ ఎ/సి - ఖైరతాబాద్ 2.15 PM
నర్తకి 70 ఎ/సి - అల్వాల్ 11.15,2.15,6.15,9.15
ఆరాధన 70 ఎంఎం ఎ/సి - తార్నాక 6.00,9.00

మూసాపేట్ 11.15,2.30,6.15,9.30	ఎ/సి - శామీర్‌పేట్ 11.00,7.20
ఉప్పల్ 10.30,7.30,10.30	ఎ/సి - కూకట్‌పల్లి 12.00,5.00
కూకట్‌పల్లి 10.00,7.40PM	- మల్కాజ్‌గిరి 11.00,5.05PM
ఎ/సి - అత్తాపూర్ 10.30,7.40	అత్తాపూర్ 11.00,5.05PM
రాధిక ఎ/సి - కాప్రా 7.35PM	ఎ/సి - సికింద్రాబాద్ 2.00PM
ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 6.00PM	కొంపల్లి 10.30,7.30,10.40
ఎ/సి - చింతల్ 2.30 PM	ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.30,7.35 PM
PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్ 12.30,8.15	కాటేదాన్11.00,2.00,6.00,9.00
PVR ఎ/సి - మాదాపూర్ 11.00,7.45	ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 2.15 PM
PVR ఎ/సి - బంజారాహిల్స్ 1.00,11.00	ఎ/సి - మియాపూర్ 2.30,6.00
PVR ఎ/సి - పంజాగుట్ట 12.00,7.45PM	ఎ/సి - ఎల్.బి.నగర్ 1.30,10.30
PVR కూకట్‌పల్లి 10.45,3.50,10.40	హన్మకొండ 10.25,7.40PM
INOX బంజారాహిల్స్ 11.00,7.40PM	నిజామాబాద్ 1030,7.35,10.40
INOX ఎ/సి - కాచిగూడ 11.20,7.15PM	ప్రతీమ ఎ/సి - కరీంనగర్
ఎ/సి - అమీర్‌పేట్11.00,7.30	ఎస్2 సినిమాస్ - వరంగల్

తిరుమల - కరీంనగర్	సాగర్ డీలక్స్ - మెదక్	సాయిరాం - పోచంపల్లి
ప్రతిమ - కరీంనగర్	సంతోష్ - రామాయంపేట	వెంకటలక్ష్మీ ఎ/సి - చర్ల
దుర్గ ఎ/సి - జగిత్యాల	అశోక ఎ/సి - కల్వకుర్తి	వెంకటేశ్వర - తిరుమలగిరి
శ్రీనివాస - గోదావరిఖని	అలంకార్ - సూర్యాపేట్	వెంకటేశ్వర - మర్రిపెడ
ఆదిత్య ఎ/సి - ఖమ్మం	వెంకట్రామ - వరంగల్	SSVగణేష్ - షాద్‌నగర్
పరమేశ్వరి - కొత్తగూడెం	సాంబవి ఎ/సి - కాజీపేట్	GLOBAL CINEMAS
వేణుగోపాల్ - పాల్వంచ	సంతోష్ - రామాయంపేట్	

సెప్టెంబర్ 1న
బ్రహ్మాండమైన విడుదల



PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్	మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్	లక్ష్మీకళ - మూసాపేట్
PVR సెంట్రల్ మాల్ ఎ/సి - పంజాగుట్ట	జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
PVR ఫోరం మాల్ ఎ/సి - కూకట్‌పల్లి	ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
Cinépolis మంజీరా మాల్ ఎ/సి - కూకట్‌పల్లి	రాధిక ఎ/సి - కాప్రా
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్	సినీటౌన్ - మియాపూర్
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
INOX ఎం.పి మాల్ ఎ/సి - కాచిగూడ	షా షహెన్‌షా - చింతల్
బిగ్‌సినిమాస్ ఎ/సి - అమీర్‌పేట్	శ్రీదేవిమాల్ - హన్మకొండ
లియోనియో ఎ/సి - శామీర్‌పేట్	ఉషాప్రసాద్ - నిజామాబాద్
TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్	స్వప్నమాల్ ఎ/సి - బీదర్
Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి	

మరియు మీ అభిమాన థియేటర్లలో **INDRA FILMS RELEASE**

కన్నడ కంఠీరవ డా॥ రాజ్‌కుమార్ మేనల్లుడు నటించిన భారీ చిత్రం

సెప్టెంబర్ 1న బ్రహ్మాండమైన విడుదల



అంజలి 70 ఎంఎం ఎ/సి - సికింద్రాబాద్

PRASADS - ఎన్.టి.ఆర్ గార్డెన్	CCPL - మల్కాజ్‌గిరి	రాధిక ఎ/సి - కాప్రా
PVR ఎ/సి - మాదాపూర్	ఎ/సి - అత్తాపూర్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
PVR ఎ/సి - బంజారాహిల్స్	- సికింద్రాబాద్	సినీటౌన్ - మియాపూర్
PVR ఎ/సి - పంజాగుట్ట	ఎ/సి - కొంపల్లి	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR ఎ/సి - కూకట్‌పల్లి	మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్	షా షహెన్‌షా - చింతల్
INOX - బంజారాహిల్స్	ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్	శ్రీదేవిమాల్ - హన్మకొండ
INOX ఎ/సి - కాచిగూడ	సినీస్క్వేర్ఎ/సి - ఉప్పల్	ఉషాప్రసాద్ - నిజామాబాద్
ఎ/సి - అమీర్‌పేట్	లక్ష్మీకళ - మూసాపేట్	ప్రతీమ - కరీంనగర్
ఎ/సి - శామీర్‌పేట్	జిపిఆర్ - కూకట్‌పల్లి	ఎస్2 ఎ/సి - వరంగల్
Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి	ఎంక్యూబ్ - అత్తాపూర్	
కిన్నెరసాని ఎ/సి - ఖమ్మం	మహేశ్వరి - నారాయణ్‌పేట్	వెంకటేశ్వర ఎ/సి - మర్రిపెడ
మహేశ్వరి - మహబూబ్‌నగర్	మయూరి - మంచిర్యాల	మరియు మీ అభిమాన థియేటర్లలో

శ్రీ రాజేశ్వరి ఫిలిమ్స్ - 9030161717, 9912233279

మొక్కకో మట్టి గణపతి

• 108 మట్టి వినాయకులను ప్రతిష్ఠించి నిమజ్జనం చేసిన విద్యార్థులు



చెంచల్ చెర్వుపల్లిలో మట్టి వినాయకులను పూజిస్తున్న విద్యార్థులు

కోహెడ: పర్యావరణ పరిరక్షణకు కోహెడ మండలం చెంచల్ చెర్వుపల్లి విద్యార్థులు సోమవారం నడుంబిగించారు. తిరంగ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 108 మట్టి వినాయకులను విద్యార్థులు కొబ్బరి మొక్కల వద్ద నిమజ్జనం చేశారు. ఆవుపేడ, చెరువు మట్టితో విద్యార్థులు వినాయక విగ్రహాలు తయారు చేసి ఆదర్శంగా నిలిచారు. ఒక్కో విగ్రహానికి ఒక్కో చెట్టు పేరు పెట్టుకుని మూడు రోజుల పాటు తరగతి గదిలో పూజలు చేశారు. తిరంగ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గతంలో గ్రామంలో 300 కొబ్బరి మొక్కలు నాటారు. వాటి వద్ద ఈ మట్టి వినాయకులను నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకుడు జీవన్ రెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.



కొబ్బరి చెట్టు వద్ద నిమజ్జనం చేస్తున్న విద్యార్థులు

పోటీలతో నాయకత్వ లక్షణాలు పెంపు

• జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్సీ సుధాకర్‌రెడ్డి

మర్కుక్: క్రీడా పోటీలు నాయకత్వ లక్షణాలు పెంపొందిస్తాయని ఎమ్మెల్సీ పాతూరి సుధాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన మర్కుక్ మండల కేంద్రంలో జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ క్రీడల వల్ల శరీర దారుఢ్యం పెరుగుతుందన్నారు. క్రీడాకారులు గెలుపు, ఓటమిని స్వీకరించినప్పుడే ఉన్నత శిఖరాలను అదిరోహించగలరని ఆయన అన్నారు. పోటీల్లో భాగంగా ఆవేశానికి లోనుకాకుండా క్రీడా స్ఫూర్తిని చాటుకోవాలని ఆయన విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ పోటీల్లో 22 మండలాల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆర్డీసీ చైర్మన్ తూంకుంట నర్సారెడ్డి, గడ ఓఎస్డీ హన్మంతరావు, జిల్లా విద్యాధికారి కృష్ణారెడ్డి, జడ్పీటీసీలు సత్తయ్య, రామచంద్రం, మండల విద్యాధికారి వెంకటేశ్వర్‌గౌడ్, పీఈటీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరి సుజాత, పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు అమర్‌నాథ్, పీఈటీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





వాలీబాల్ ఆడుతున్న క్రీడాకారులు, డీఈవో కృష్ణారెడ్డిని సన్మానిస్తున్న ఎమ్మెల్సీ, ఆర్డీసీ చైర్మన్

వర్షంతో టోర్నీకి అంతరాయం

వాలీబాల్ టోర్నమెంట్‌కు వర్షం అంతరాయంగా మారింది. వర్షం వల్ల మైదానం చిత్తడిగా మారింది. దీంతో జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరి సుజాత పోటీలను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. 30, 31 తేదీల్లో జగదేవ్‌పూర్ మండలంలో నిర్వహించనున్న జిల్లా స్థాయి ఖోఖో పోటీలను కూడా వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. పోటీలను నిర్వహించేందుకు సరైన బడ్జెట్ లేనందున జీవో నెంబర్ 94 ప్రకారం ఉన్నత పాఠశాలల విద్యార్థుల నుంచి రూ. 20 చొప్పున వసూలు చేసి రూ. 6 జిల్లా ఎస్‌జీఎఫ్‌కు పంపిచాలని ఆమె కోరారు. మిగతా రూ. 14తో ఆయా పాఠశాలల్లో పోటీల నిర్వహణకు వినయోగించుకోవాలని సుజాత తెలిపారు.



వాలీబాల్ పోటీల్లో ప్రతిభను చాటిన విద్యార్థులు

జిల్లా విద్యాధికారికి ఘన సన్మానం

ఈ నెలఖారున పదవీవిరమణ పొందనున్న జిల్లా విద్యాధికారి కృష్ణారెడ్డిని మండల కేంద్రంలో సోమవారం ప్రజా ప్రతినిధులు, అధికారులు ఘనంగా సన్మానించారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ సుధాకర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

మర్కుక్ విద్యార్థుల ప్రతిభ

ఈ పోటీల్లో మర్కుక్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. పోటీల్లో 26 మందిని ఎంపిక చేయగా అందులో 12 మందిని ఉమ్మడి జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేయవలసి ఉంది కానీ వర్షం కారణంగా ఎంపికను నిలిపివేశారు. ప్రస్తుతం ఎంపికైన వారిలో ముగ్గురు మర్కుక్ విద్యార్థులు సోనుబాయి, నవనిత, మాలిని విశేషం.

108 అంబులెన్స్‌లో ప్రసవం



108లో జన్మించిన పాప

తొగుట: గర్భిణీని ప్రసవానికి 108 అంబులెన్స్‌లో ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్తుండగా మార్గంమధ్యలో పండంటి పాపకు జన్మనిచ్చింది. తొగుట మండలం వెంకట్రావ్‌పేటకు చెందిన చాట్లపల్లి సుశీలకు సోమవారం పురిటి నొప్పులు రావడంతో 108కు సమాచారమందించారు. వారు వెంటనే అక్కడికి చేరుకుని ఆమెను ఆస్పత్రికి తరలిస్తుండంగా నొప్పులు ఎక్కువయ్యాయి. దీంతో అంబులెన్స్ సిబ్బంది ఆమెకు ప్రాథమిక చికిత్స అందించగా పండంటి పాపకు జన్మనిచ్చింది. వెంటనే తల్లి, బిడ్డను గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారు. కాగా సుశీలకు ఇంతకుముందు ఇద్దరు కొడుకులు మూడో సంతానంగా ఆడపిల్ల జన్మించడంతో ఆమె కుటుంబీకులు సంతోషం వ్యక్తం చేశారు. 108 సిబ్బందిని గ్రామస్థులు అభినందించారు.

'జిల్లా' పోటీలకు కేరళ స్కూల్ విద్యార్థుల ఎంపిక

హుస్నాబాద్: జిల్లా స్థాయి క్రీడా పోటీలకు హుస్నాబాద్ పట్టణంలోని కేరళ స్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారు. కబడ్డీలో శ్రీకాంత్, అరవింద్, ఖోఖో విభాగంలో సంతోష్, రమేష్, పవన్, డిస్కుత్రో విభాగంలో శ్రీకాంత్, వాలీబాల్ విభాగంలో అజయ్ ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ బుర్ర రాజేందర్, కరస్పాండెంట్ శైలేందర్ తెలిపారు. ఎంపికైన విద్యార్థులను వారు అభినందించారు.

మల్లన్న ఆలయంలో హుండీ లెక్కింపు

• రూ.24,12,472 నగదు, 90.9 గ్రాముల బంగారం, 4.850కిలోల వెండిమిశ్రమం

చేర్యాల: ప్రముఖ శైవక్షేత్రం కొమురవెల్లి మల్లికార్జునస్వామి ఆలయంలో ఈవో రామకృష్ణారావు ఆధ్వర్యంలో సోమవారం హుండీలను లెక్కించారు. రూ.24,12,472నగదు, 90.900గ్రాముల బంగారం, 4.850కిలోల వెండి మిశ్రమం, 9క్వింటాళ్ల ఒడిబియ్యం, 39విదేశీ కరెన్సీ నోట్లతో పాటు రూ.33,500మేర పాతకరెన్సీ నోట్లు లభ్యమైనట్లు ఆయన తెలిపారు. కరీంనగర్ జిల్లా సత్యసాయి సేవాసమితికి చెందిన సభ్యులు ఆలయ ముఖమండపంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు లెక్కించారు. ఈ ఆదాయం 53రోజుల్లో సమకూరింది. ఆషాఢమాసంలో భక్తులరాక కాస్తతగ్గినా శ్రావణమాసంలో భక్తులు భారీగా తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు. లెక్కింపు కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్లు రావుల సుదర్శనం, నీల చంద్రశేఖర్, ఉద్యోగులు పోచయ్య, మ్యాకల పోచయ్య, నర్సింహులు, జగదీశ్వర్, అంజయ్య పాల్గొన్నారు.



హుండీలో లభించిన వెండి, బంగారం



లెక్కిస్తున్న సత్యసాయి సేవా సమితి సభ్యులు